రోపల్లి వేంకటరమణరావుగారి సాంఘిక నాటకములు

పెట్టమారి మగడు

భార్యా భర్తల దాంపత్య వైరుధ్యాలను బహిరంగపరచి, తప్పులను చీవాట్లచే దప్పించి సన్మార్గమునకు దెచ్చి, విద్యావంతుడయ్యు సంపాదనా శూన్యుడై, జననీజనకులచే నగచాట్లు నొంది జీవించు మానవు నిందు సృష్టించి దైనందినజీవితమందు సంసారములందలి సాంఘిక దుర్బలత్వ మును తీర్చి కూర్చబడినది. వెల రు 1—8—0

బలే పెళ్ళి శిర్ప

ముసలి పెళ్ళికొడుకుల ముచ్చట్లు, పడుచుభార్యల అగచాట్లు, వృద్ధుని చెట్టబట్టియు [illegible]పూర్వదోషమైన లేక తన పవిత్రజీవయాత్రను గడపిన మగనాలి ఘట్టాలు, అంటరానివాళ్ళ ఆపదలు, మనుపర్తికై దావాచేసిన పడుచుభార్య విప్లవధోరణి యిందు కానవగును. వెల రు 1—8—0

భాగ్యరేఖ

[illegible] ధానమందు

జరిగిన [illegible] వారితోషిక[illegible] [illegible]కజీవనము

గడపి సంస్థలకు పెద్దయై వాటి పెట్టుబ[illegible] [illegible]చరించి

నిందలపాలైన కృష్ణశాస్త్రి [illegible]

నడిపి చిగురుకు దివాలాతీసిన యజమాని [illegible]

సమర్తా[illegible]

చెప్పి అల్లుళ్ళతో [illegible] [illegible]ంద్ర

మాటలు విని చెడిపో[illegible] [illegible] తప్పి నీతినిలయ

మని [illegible]బుకొనె నాట[illegible]మణి. [illegible] 1—8—0

[illegible] [illegible]ఇండ్లలో చనవుగా సంచరించే దాసీల [illegible] యాయ

వార బ్రాహ్మణుని దుర్నడతలు, బాలవితంతువులకు పునర్వివాహము

గావించనందున కలిగే అగచాట్లు కళ్ళకు గట్టినట్లు యీ నాటకమందు

చిత్రింపబడినది. వెల రు 1—8—0

మహాకవి కాళిదాస

[ఏడంకముల నాటకము]

గ్రంథకర్త:
శ్రీ ఆవటపల్లె హనుమంతరావుగారు

తృతీయ ముద్రణము

పబ్లిషర్సు:
కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో
రాజమండ్రి.
1951

[వెల 2—0—0

రాజమహేంద్రవరమునందు
శ్రీ కొండపల్లి ముద్రాశాలయందు
ముద్రింపబడియె.

ఇందు వచ్చు పాత్రలు

విజయవర్మ— తేజోవతీనగరాధీశుఁడు
కుముదప్రియుడు— ,, మంత్రి
కళాధరుఁడు—మంత్రికుమారుడు
కాళుడు—శాపగ్రస్తుఁడై గొల్లగానున్న కాళిదాసుఁడు
భోజరాజు—ధారానగరాధీశుఁడు
బుద్ధిసాగరుఁడు— ,, మంత్రి

ఏకసంధాగ్రాహి	భోజుని ఆస్థానమున వచ్చు కవులు
భవభూతి	
బాణుఁడు	
మయూరుఁడు	
కవిరాక్షసుఁడు	

కృష్ణశర్మ మొదలగు కొందఱు బ్రాహ్మణులు, గొల్లలు, పల్లెవారు, సేవకులు వత్తురు.

కాళి—పార్వతి
విద్యాధరి లేక మధురవాణి—విజయవర్మ కుమార్తె
విలాసవతి—వేశ్య
విలాసిని అండ్ చతురభాషిణి—విద్యాధరి చెలికత్తెలు

నాంది

శా. శ్రీలున్ విద్యయు సొంపుపెంపెసఁగ ధా ♦ త్రిన్ గాళియున్
వాణియున్

లీలామానుషరూపముల్ దనరఁ గా ♦ శ్రీదాస భోజాఖ్యలన్
వాలాయంబుగ నెల్లరన్ సుకవితా ♦ వాల్లభ్యమేపారఁగా
నోలాడించిరి హర్షవారినిధి నా ♦ యుల్లాసమింపొందుతన్.

(పుష్పాంజలింజల్లి)

పారిపార్శ్వకా! ఒకసారి యిటురమ్ము.

పారి—ఆర్యా! నన్నుఁబిలిచిన కార్యమేమి?

సూత్ర—అభినయధురీణులును సకల కళాకోవిదులును రసిక శిఖావతంసులును విమర్శ కాగ్రేసరులునగు సభాసదులెల్ల రప్పుడే నాట్యభవన మలంకరించి యుండిరి. వీరినొక నూతన రూపకాభినయ ప్రదర్శనములచేఁ దృప్తిపఱపనెంచిన మన కుశీలవులు సిద్ధముగా నున్నారేమో చూచెదవా?

పారి—మంచిది. చూచుటయే కాదు. త్వరగా సిద్ధము గావల సినదని వారలను హెచ్చరించి వచ్చెదను. కాని ఇట్టి రసికులఁ దామేనాటకంబుచే నానందపఱుపఁ దలంచితిరో సెలవిచ్చెదరా?

సూత్ర—అట్లు ప్రశ్నించెదవేల! రసికవరులు మహారసిక శిఖా వతంసుని చరిత్రమునే యపేక్షింతురుగదా? అందు జగ ద్విఖ్యాతవిపశ్చిద్వరేణ్యుఁడును భోజసభాభూషణాయమాను డును బరేంగితజ్ఞాన మహామహిమోన్నతుఁడునగు శ్రీ కాళి దాస కవీంద్రుని చరిత్రము నాటకంబుగా నభినయింప నుంటిమి.

పారి—లోకవిఖ్యాతిగడించిన నాటకకర్తయొక్క చరిత్ర నాటక
మాడుట ప్రశంసార్హమే కాని కావ్యము రసవంతముగా
నుండవలయును గదా! ఎట్లున్నను నట్టి మహనీయుని చరి
త్రము వర్ణింపఁబూనినంతనే యాకవి ధన్యాత్ముఁడై యుండ
నోపు. అతని నామమెద్దియో తెలియఁజేసెదరా?

సూత్ర—శృంగారహాస్యకరుణాదిరసముల కాలవాలమై

ఉ. పావనమై సుధామధుర ♦ భవ్యమునై కవిలోక నిత్యసం
భావిత కాళిదాసకవి ♦ వర్ణిత దివ్యమహాచరిత్ర మా
యావటపల్లె వంశ కుసుమ ♦ బాపుఁడునా హనుమంతరాయుఁడిం
పావహిలంగ వ్రాసె రసి ♦ కాగ్రణులెల్లరు సంతసింపఁగన్.

(దిక్కులు పరికించి) ఓహో! మన శ్రీనాథుఁడప్పుడే
కుముదప్రియుని వేషము ధరించి రంగస్థలముపైకి వచ్చు
చున్నాఁడు. కావున మన మీ స్థలము నువిడచి లోనికిఁ
బోయి తదుపరి యత్నమున నుందము రమ్ము.

(ఇద్దరు నిష్క్రమింతురు)

మహాకవి కాళిదాస

ప్రథమాంకము

1 వ రంగము

[తేజోవతీనగర రాజగు విజయవర్మ, మంత్రియగు కుముద ప్రియుఁడు ప్రవేశించు చున్నారు.]

కుముదప్రియు—ప్రపంచమునఁ బురుషునకుఁగల చింతలలో నెల్లఁ బరిణయయోగ్య వయస్కురాలగు కుమార్తె కనుకూల దాంపత్యము కుదుర్చుటయను చింతయే గొప్పది. ఈ మావిజయవర్మ మహారాజ పుత్రికయగు విద్యాధరికిఁ దగిన వరునిఁ గుదుర్పవలెనని ప్రయత్నించు చున్నారము. ఈపె విద్యాధరి యను నామమున కెంతయో వన్నెదెచ్చు విద్యావతి. ఇట్టియామెకుఁ దగిన వరుఁడు దొరకుట కడు దుర్లభము. అహా! ఈవిషయమై రాజున కెంత మనస్తాపము గలదో కదా!

సీ. తనకూర్మి తనయకు ♦ ధవుఁడు నిర్ధనుఁడైన
జనకుమానసమెట్లు ♦ శాంతిపడును?
తనముద్దు తనయకు ♦ ధవుఁడు దుష్టుండైనఁ
దండ్రిచిత్తంబెంత ♦ తల్లడిల్లు?
తనప్రియ తనుజకు ♦ ధవుఁడు మూర్ఖుండైనఁ
దండ్రి దుఃఖమునకు ♦ దరిదొరకునె?
తనపేర్మి తనయకు ♦ ధవుఁడు రూపసిగామిఁ
గన్నతండ్రికి వెత ♦ గలుగకున్నె?

గీ. కటకటా! యాఁడుబిడ్డలఁ ♦ గన్నవారి
తనయ కనుకూలపతి దొర ♦ కినను సరియె
లేకయున్నను దన్మనః ♦ క్లేశమునకు
మేరగలదొక్కొ యరయ భూ ♦ మీతలమున.

రాజు దేశదేశముల కేగి యందలి రాజకుమారులఁ బరీక్షించి వారి చిత్రపటములఁ గొనిరమ్మని నాకాజ్ఞయిడెను. బాల్యము నుండియు విద్యాధరిజతలో నొక గురువునొద్దనే విద్యా వ్యాసంగ మొనర్చి రూపలక్షణ వయోధర్మముల యందాపె కనురూపుడై యున్న నాకుమారునిఁ గూర్చి తలఁపనే తలఁపఁడు. పోనీ నేనైనఁ గదలింతమన్న ననుచితమని యూరకుందును. (తలపంకించి) రాజాజ్ఞ నెఱవేర్చుటయే కర్తవ్యము. (వరాన్వేషణార్థమై పోయి నేఁడే కదా వచ్చితిని. కావునఁ గాలయాపన మొనర్పక వేగమే రాజును గలిసి కొని యవకాశ మొదవినపుడు తప్పక నావాంఛిత మెఱింగించి చూచెద.) (అని నిష్క్రమించును)

---

౨ వ రంగము

[విజయవర్మ రాజు ప్రవేశించుచున్నాఁడు.]

మంత్రి యనేక దేశములు తిరిగితిరిగి రాజకుమారుల చిత్ర పటములఁ బంపెను. వీనినిజూపించి యిందెవరిని వరించునో తెలిసికో వలెను. (ప్రక్కఁజూచి) తనయా విద్యాధరీ!

విద్యాధరి—[ప్రవేశించి] నాన్నగారూ! నమస్కారము.

విజయవర్మ—అమ్మా! కల్యాణమస్తు! తల్లీ, నేనొక విషయమై నీయభిప్రాయ మెఱుంగవచ్చితిని. దానికి నీవు తగిన సమా

ధానము చెప్పవలెను. ఇదిగో యిటుచూడుము (అని చిత్ర పటములను జూపించుచు)

సీ. మహితబలాఢ్యుఁడౌ ♦ మాళవేంద్రుఁడితండు
నంగజతుల్యుఁడీ ♦ వంగవిభుఁడు
గుణసాంద్రుఁడైనట్టి ♦ కొంకణేశుఁడితండు
సిరిగలవాఁడు కా ♦ శ్మీరరాజు
అపరపంచశరుండ ♦ యంగభూపుఁడితండు
సాహసనగము కో ♦ సల నరపతి
ధర్మస్వరూపుఁడీ ♦ ద్వారకాధీశుఁడు
కరుణామయుండు మా ♦ గధ నృపుండు

గీ. వీరిలోపల నెవ్వారిఁ ♦ గోరినీవు
పరిణయంబాడ నుత్సాహ ♦ పడుదువో కో
చిత్తమందున సరిగ యో ♦ జించిపిదప
నాకెఱింగింపు విద్యాధ ♦ రీ కుమారి.

(విద్యాధరి పఠములనెల్లఁజూచి దూరముగాఁబోయి నిలచును)

విజయవర్మ—ఇంతమంది రాజకుమారులలో నొకనిఁగూడ నీవె యొప్పలేదే? ఒకవేళ సిగ్గుచేతఁజెప్ప శంకించి యూరకున్నదా? తల్లిదండ్రుల యిష్టప్రకారము వరునిదెచ్చి కుమార్తెకిష్టమైనను గాకున్నను ముడివెట్టుట యీకాలమున సుఖాస్పదమైనది. ఆపె యభిప్రాయము దెలిసికొనవలయునన్న మౌనముధరించి యూరకున్నది (చూచి) తనయా!

గీ. ఖ్యాతిఁజెందిన రాజ ప్ర ♦ సూతనవగుటఁ
బరమ విద్యావివేక సం ♦ పదగలుగుట
భర్తనువరించుటదె నీకు ♦ వదలినాఁడ
నానఁజెండక తెల్పవా ♦ యాననీకు.

విద్యాధరి—తండ్రీ! మకరందమును బొందని నిర్గంధకుసుమము లాస్వాదమొసంగునా?

విజయవర్మ—వీరంగములును రాజాధిరాజులు సుమా!

విద్యాధరి—శాస్త్రసంపదలు లేని వాండ్రెట్టి రాజులైన నేమి! విద్యావతులగు స్త్రీలు సకలకళాకోవిదులనే వరింతురుగదా తండ్రీ! యింతవఱకు నీవు పేర్కొనినవారిలో శాస్త్రపాండిత్యమందు నన్ను జయింపజాలువాండ్రొక్కండును లేండే.

విజయవర్మ—కుమారీ! నీవలెనే రాజకీయ విద్యలయందారితేరిన వారెచటనుందురు. అనంతరము గాళికాదేవి యనుగ్రహమున నీవలె సకలశాస్త్రపారంగతుండును గావచ్చును. "కన్యావరయతే రూపం" అని పెద్దలు చెప్పుదురు కావున నీయభిమతమెఱుంగుటకై వారి చిత్రపటములం దెప్పించితిని.

విద్యాధరి—పరిమళము లేకున్నను పుష్పమును తలముడుచుకొనిన మనోజ్ఞమగునా?

విజయవర్మ—అయిన సౌందర్యము నైశ్వర్యము ముఖ్యములుగావా?

విద్యాధరి—ఆయైశ్వర్యసౌందర్యములు బుద్ధివిషయములో నుండవలెను. దేహమునకంత ముఖ్యములుకావని నాతలంపు.

విజయవర్మ—పుత్రీ! నీవు మిగుల వివేకవతివి. నాతలంపును నీవు మహావిద్వాంసునే పరిణయమాడవలెనని యేసుమా. కావున మంత్రితోడ నాలోచించి వేఱుప్రయత్న మొనర్చెదను. నీవు వెళ్లుము.

---

౩ రంగము

[మంత్రికుమారుండైన కళాధరుండు ప్రవేశించుచున్నాండు]

కళాధరుండు—కం. స్మరశరుని యింతియనంగా
విరిదమ్ముల కనులు వెలయు విద్యాధరినిన్

పరిణయమాడఁగఁ జాలెడు
నరుఁడే ధన్యుఁడు భోగనాకమునేలున్.

ఆహా! యీ రాజపుత్రి రూపరేఖావిలాసముల నెంతని వర్ణింతును? బాల్యమునుండియు నాప్రక్కను విద్యాభ్యాస మొనర్చిన యీవిద్యాధరి నేఁడు క్రొత్తగాఁ గాన్పించుచున్నది. సౌందర్య లీల లన్నియు నిక్కడ వెల్లివిరియుచున్నవై మామనమున కాహ్లాద యమునిచ్చు నామె రూపము సుస్థిరముగా నాటుకొని యున్నది. విద్యాభ్యాసానంతర మాచెలితోడి సంభాషణమే దుర్లభమని తలంచి నిరాశచేఁ దపించుచుంటిని గాని దైవయోగమున నామె మా తండ్రిచేఁ బంపఁబడిన రాకొమారుల చిత్రపటముల నెల్లఁ ద్రుణీకరించి శాస్త్రవాదమునందుఁ దన నోడించి వరియింపవలసినదిగాఁ దన జనకునిచే మాజనకున కెఱింగించినది. ఆమె మహావిద్వాంసురాలగుటచే శాస్త్రవాదమునకు వచ్చిన మహావిద్వాంసు లోడిపోయి యవమానముతో మరలిపోయిరి. ఇట్టిస్థితిలో నేను బ్రసంగించి నను గెలుపోటుల నిర్ణయించుటకు సాధ్యము కాకున్నది. ఓడిపోయి యవమానమును నాశాభంగమును జెంది చింతించుట కంటె నుపాయముచే నామెకు నాపై ననురాగము పుట్టునట్లు చేసినఁ జాల బాగుండును. మరియు నా బాల్యపరిచితమగు నావిద్యాశక్తియు నామెకుఁ దెలిసియే యుండుటచేత వాద మనావశ్యకమని చెప్పి యుపాయముచే శాస్త్రవాదమను తలంపే మఱపించి నన్ను వరియించునట్లు చేసికొని నామనోరథమును నెఱవేర్చుకొనెద గాక. అదిగో విద్యాధరి చెలికత్తెలతో నందుగూర్చుండి యున్నది.

చ. గురువుల ప్రోల నీకుసుమ ♦ కోమలితోడను సర్వశాస్త్రముల్
గఱచెడివేళ మన్మథ వి ♦ కారగుణంబులు గల్గ వెన్నఁడీ
తరుణి నవీనయౌవనము ♦ దాల్చి సుమాస్త్రుని బాణమోయనన్
బఱపు సితాంబకంబులను ♦ భావము పీడనమందఁ జొచ్చెడిన్॥

కం. రతికెనయగు రూపము, భా
రతికెనయగు విద్యగల్గు ♦ రామామణి దా
నతిగాఁగ నేరికబ్బునొ
యతనికి భూతలమె స్వర్గ ♦ మగుటబ్బురమే ?॥

ఈపెను జూచినమీఁద నెట్టివారి మనంబున నయితము చలించుచుండును. ఐశ్వర్యము సౌందర్యము పాండిత్యము మూఁడును మూర్తీభవించిన యీపెను వివాహమాడుట సామాన్యపుణ్యము గాదు (ముందునకువచ్చి) ఓసీ! చతురభాషిణీ! కళాధరుఁడరు దెంచినాఁడని రాజపుత్రి కెఱింగింపుము.

చతురభాషిణి—చిత్తము. (అని లోనికిబోయి తిరిగివచ్చి లోపలికి దయచేయుమని రాజపుత్రి యానతిచ్చెను. రండు!

కళాధరుడు—మంచిది. (ముందులకువచ్చి) రాజపుత్రీ! కుశలమా!

విద్యాధరి—ఓహో! మిత్రమా! కళాధరా! కుశలముగనే యున్నాను. రమ్ము. రత్నాసనమలంకరింపుము.

కళాధరుడు— (కూర్చుండి) మనస్నేహము ఫలవంతమగు కాల మాసన్నమైయుండవచ్చునని తలంచి నీ యభిప్రాయమును దెలిసికొనుటకై యిట్లువచ్చితిని.

విద్యాధరి—అయిన నాయభిప్రాయమింకను నీకుఁదెలియలేదా ?

కళాధరుడు—నీనోటినుండియే వినవలయునని వచ్చితిని.

విధ్యాధరి— అట్లైనవినుము.

చ. ధరఁగల పండితోత్తముఁ డు ♦ దారగుణాకరుఁడెవ్వఁడేనియుక్
సరస వచోనిరూఢి నను ♦ శాస్త్రవివాదమునన్ జయించినన్
బరమ విధేయురాలనయి ♦ భర్తనుగాఁగ వరింతు లేనిచో
నరయఁగజాల వాని సుగు ♦ ణాకర! మిత్రవరా! కళాధరా!॥

ఈకారణముచే నీవు నన్ను శాస్త్రవాదమునందు జయించితి వేని నీకోరిక ఫలింపఁగలదని నాయభిప్రాయము.

కళాధరుడు— కమలాననా! నీయాలోచనచాలు! పండితులతో వాదించినంతమాత్రమున నీకువచ్చు కీర్తియేమి?

విద్యాధరి— అమాత్యనందనా! కీర్తికొఱకే నేనీ శాస్త్రచర్చం గావించుటలేదు. అనుకూల వరాన్వేషణమునకును బరీక్షించుచుంటిని. ఇది తప్పా?

తే. గీ. మనసుగలసినవారితో ♦ మనువుఁగూర్చి
నంత ననుకూలదాంపత్య ♦ మబ్బుఁగాని
మనసుగలియని వారితో ♦ మనువుసేయఁ
గష్టమొదవదొకో? కల ♦ కాలమకట.

కావున శాస్త్రచర్చయందు నన్ను జయించువాఁడే నాకు నచ్చినవాఁడు. నాసంకల్పమాప్రకారము నీవు శాస్త్రవాదమున నన్ను జయించితివేని నీయిష్టము నెఱవేఱును.

కళాధరుడు—ఓ కళాతరంగిణీ! యిట్టి సంకల్పములచేతను బ్రతిజ్ఞలచేతను లాభములేదు మనమిరువురమును బాల్యమునుండియు నొక గుఱువునకే శిష్యులమై సమానవిద్యను బడసితి మను సంగతి నీవెఱింగియే యుందువు. నీవు మహావిద్యావతి వను కీర్తి వెలుగొందుచున్న దందనిమ్ము. ఇప్పుడు నీకపజయము సంప్రాప్తమయ్యె నేని పూర్వ మార్జించిన కీర్తియు నశించును. ఓముగ్ధా! ముందేమిరానున్నదో! నాకు దురూహ్యముగా నున్నది. లేక నీచే నేనోడిపోయితినేని యింక నీకు దగిన విద్వాంసుఁడు దొరకుట దుర్లభము. కావున శాస్త్రవాదమను చర్చను మానుము.

నీకీవింత పరీక్షయేల? కరుణఁ జూపి నీమిత్రు నేలుకొనుము.

విద్యాధరి—చాలు! చాలు! నీమాటలు చాలింపుము. మైమఱచి స్త్రీలముందు మేరమీఱి మాటాడకుము.

కళా—నన్నింత వేధించుటకు నీకు హితముగా నున్నదా?

విద్యా—(కోపమున) కళాధరా! యిట్టిమాట లింకఁ జాలింపవా?

కళా—అంగభవుని యావేశమే నన్నిట్లు పల్కించుచున్నది.

విద్యా—అవును. నీకు మోహపిశాచ మావేశమైనది. దానిని వద లించుకొని మాటలాడుము.

కళా—నీకుఁబట్టిన శాస్త్రపిశాచము వదలినచో నాకుఁ బట్టిన మోహ పిశాచము దనంతఁ దానే తొలఁగిపోవును.

విద్యా—నోటికివచ్చినట్లు మాటాడకుము. నీవు కల్పనము నెఱవేఱు నను తలంపుతో నిట్లు పలుకుచున్నావు కాఁబోలు. నీకంత యభిలాషయున్నచో శాస్త్రశక్తి గలదేని చర్చఁజేసి నన్ను గెల్చి గౌరవమును బొందుము. లేదా త్వరగా నాఱలిపొమ్ము.

కళా—(తనలో) మంచిది! యామె నామాటలకు లొంగలేదు. మహాకాళి యుపాసనచే జగద్విఖ్యాత పాండిత్య మార్జించిన యామెను జయించు టసాధ్యము. ఇట్టితఱి నృథాచర్చ చేసి యోడి యవమానమును జెందుటకంటె మానముగా నుండు టుత్తమము. మహానీయులగు పండితుల ననేకుల నవమాన పఱచినదికాక మిత్రుఁడ నగు నన్ను సైత మలక్ష్యముఁ జేసినందులకు ఫలము కలిగితీరును. ఈ విషయ మెల్లను మా తండ్రి కెఱిఁగించి యేవిధముగానైన నీమెకు గర్వభంగము గావించెదను. (ప్రకాశముగా) రాకుమారీ! నీచిత్తస్థైర్యము కడు శ్లాఘ్యమైనది. నిన్ను జయింపఁదగిన మహావిద్వాంసునే పరిణయమాడెదవు. కాని బాల్యస్నేహముచేత మాటాడిన నామాటలకుఁ గినియకుందువుగాక. నేను బోయివచ్చెదను.

విద్యా—కళాధరా! నాసంకల్పమును మీఱరాదను తలంపుననే నాడినమాటల కన్యథాతలంపక నన్ను మన్నింతువుగాక.

కళా—మంచిది.

(అని నిష్క్రమించును)

[విజయవర్మ ప్రవేశించి]

విజ—తనయా! కళాధరుఁడు రాలేదెంచెనా?

విద్యా—తండ్రీ! వచ్చి యిప్పుడే వెడలెను. నాతో విద్యా చర్చ కొంతఁ జొప్పుకొన లేదు.

విజ—కానిమ్ము అట్లయిన మంత్రివర్యుని బిలిచి శాస్త్రజ్ఞుఁడయిన వరుని వెదక బంపెదను.

విద్యా—అటులనే చేయుము.

(తెర వ్రాలును)

మహాకవి కాళిదాస

ద్వితీయాంకము

[కుముదప్రియా మంత్రి ప్రవేశించును]

మంత్రి—నా పుత్రుఁడయిన కళాధరుని రాజపుత్రి వరించినచో దాంపత్య మత్యుత్తమముగా నుండెడిది. మాయిరువురకు మిగుల సంతసము గల్గెడిది. కాని యామె విద్యావతినను గర్వము చేత ననేక విద్వాంసుల నవమానపఱచుటయే కాక తనకు సమానవిద్యావంతుడయిన మాకళాధరునిగూడ నిరాకరించి యుదాసీనభావమున మాటాడినదఁట. ఇంత దురహంకారిణి యైన యీయామెకుఁదగిన గర్వభంగము గావింపవలయును. దీనికి దగిన సమయము నాకుఁ దొరకినది. దూరదేశమందుఁ దగిన విద్వాంసు లున్నచోఁ గొనిరమ్మని రాజు నాకాజ్ఞయిడెను. కావున నిప్పు డెవనినో యొక యవివేకిని గొనివచ్చి మహా విద్వాంసుడను భ్రాంతి యామెకుఁ గలిగించి వివాహ మొనర్ప జేసి యామెకుఁదగిన పరాభవము గావించెదను. (ముందునకు నడచి) రాజపుత్రికకుఁ దగినవరుఁడు లభించు టెంత కష్టముగా నున్నదో నా చిత్తమున కనుగుణమగు నవివేకి లభించుటయు నంతకష్టముగనే యుండును. ఎంతకష్టమైనను గానిమ్ము. ఆమెకుఁ దన ప్రతిజ్ఞ యెంత ముఖ్యమో నాకును నా ప్రతిజ్ఞ యంతటి ముఖ్యమే కావున నెట్లైనను కులీనునైన కులహీనునైన నరుచి రాకారుడగు మూర్ఖనొకనిని వెతకి తెచ్చి యుపా

యముచే విద్యార్థులకిఁక పట్టఁగట్టినచో నాతను మహాశౌర్యధన వశుఁడను మనశ్శాంతి కలుగును. అనంతరం మాదంపతుల విలాసములు చూచుట కొంతసమయముగా నుండును. అప్పుడు తామ మున్ను విద్వాంసుల నోడించి పరిభవించి గర్వించినదానికి దగిన ప్రతిఫలము గర్వభంగమును గ్రహింపఁగలదు. ఆమె కీర్తి యిప్పుడు లోకములలో విఖ్యాతమైనట్టుల నాపతిభర్త కీర్తియు వెలయును. నాతమాదమునకైన స్త్రీలకుఁదగిన బుద్ధి వచ్చుట కవకాశము కలుగును. గల్పింపఁబడినవాఁడనగుదును. అందులకే యిప్పుడు రాజసభలకును విద్వాంసులకునుబోయి వరుని వెదకుటకుమాఱు శుద్ధపామర జనులుండు తావునకు బోయి యొకవరుని వెతకవలెనని యీయరణ్యమున కరుదెంచితిని. గొల్లల (కోలాహలమువినబడ-దిక్కులుచూచి)

ఉ. అల్లదెగొఱ్ఱెలమందల బ ♦ య్యళ్ళను మేపుచు జల్దిదిక్కముల్
పిల్లనగ్రోవి, మ్రోఁపుచును ♦ ప్రేలెడు గొంగడి, కొంకెకఱ్ఱయున్
ఘల్లను శబ్దముల్ చెలఁగు ♦ కాటమరాజు కథానులాపముల్
గొల్లల దోపఁజేయుఁ గయి ♦ తోండు నెఁకందొక వెఱ్ఱిగొల్లనిన్.

[కొందఱు గొల్లలు కోలాటము వేయుచు ప్రవేశింతురు]

కీర్తన

వీరూడవయ్యా నీవు, కాటమ రాజా। సధిరత్వమెంత సెప్పుదు
కాటమరాజా!

సుక్కల్లో సెందురుడట్టు। కాటమ రాజా। నీవు। సూచికనపడ్డావయ్యా
కాటమరాజా॥

కానీవారలనెల్ల। కాటమ రాజా।నీవు।కీర్తికబలియిస్తివి। కాటమరాజా॥

జయమునేర్చితివయ్యా॥ కాటమ రాజా। నీ। సత్తువెల్ల తెలిసెనయ్యా।
కాటమరాజా॥

కాళి—నూరా! యీరసూమ! అనా ళిసెప్పేవే ఆకో త్తపడం

సెప్పు, పూమా! అదివాలాబాగుంది కోలాటానికి.

బుడ్డెంకడు—ఛీఛీ! అట్టంటావేంట్రా! యేపడ అని సెప్పుతాడు

ఆకికిసాలావచ్చు, ఆయ మనకమల్లే పనున్నావా యీపనా

లన్న ఆయ నూనుడు ... అదిసెప్పు

పమ నూ అదిసెప్పు మామా అంటే నేదని సెప్పుతాడురా?

కాళి—అదేంటో ఆయన సెప్పలేదంట్రా! తిరణాలకాడ పాక

పక్కన.

యీరడు—ఓసదంట్రా బాలగోపాల పదమా?

కాళి—ఊం, ఊం, అదే యీరసూమా.

యీరడు—అవును! బాగుంది. తిరణాలకి ఒకాయన వచ్చాడు.

ఆయన చాలామంచోడురా! యంత బాగా సేశాడనుకున్నావు

శెపుతా శిరతుచ్చుకోమంటి.

కీర్తన

బాలగోపాలుడా! బాలగోపాలుడ పాలించిమమ్మేలు బమ్మ

దేవరతండ్రి ॥బా॥

తరిగిట్టి దారిద్రేంతల మేలువాడ! గరుడవాహానుడా!

శిఖుత గజ్జలతండ్రి ॥బా॥

నందమూమయెల్లు! సంతోషమూగల్లు! సిందులనుద్రొక్కు

నాళిదబొజ్జతండ్రి ॥బా॥

వ్రేపల్లెవాడలో! గోపపడుచులలో! నీపేరు సెప్పెనను!

నెమలి కన్నులతండ్రి ॥బా॥

యోగులు కొలిచేటి! భోగిబూసణనీవు! మాకు దైవంబవు

మన్నించుతండ్రీ ॥బా॥

యేంరా! బుడ్డెంక యెట్టుందిరా?

బుద్ధేంకడు — ఔరా బాగుంది నా మామా! నాకూడా చెప్పియ్యరా
యీరడు — పోరా! నీకెక్కడొస్తుందిరా!
బుద్దెంకడు — పోనీలేమామా (చుట్టుచూచి) ఒరే సుబ్బా యెంకా! గొల్లన్నీ పారిపోతుండయి పోదాము పదండ్రా (పోవుచుందురు)

[మంత్రి ప్రవేశము]

మంత్రి — ఆహా! వీరలలో నాకుఁ గావలసిన గుణములు గలవాఁడు దొరకునేమో చూచెద.

కాళి — ఒరే బుద్దెంకా! నాగొఱ్ఱెల్నికూడా యిట్లా తోల్రా, నే సెట్టెక్కి కొమ్మలుకొడ్తాను (చెట్టెక్కి కొమ్మమీఁద నిలుచుండి కొమ్మ మొదటిని నఱకుచుండును)

మంత్రి — ఆహా! సరిసరి! నాయుద్దేశ్యమున కనుగుణముగా నున్నవాఁడితడే. కొమ్మమీఁదనిల్చి దాని మొదటిని నఱకుచున్నాఁడు. (చక్కఁగాజూచి) వీని మొగమెంతయో తేజోవంతముగా నున్నది. రూపమునందును వయస్సునందును నాయిష్టాను సారముగ నున్నాఁడు.

మ. విలసన్నేత్రయుగంబుతోడ వదనా ♦ విర్భూత తేజంబుతో
లలిత భ్రూనికటంబుతోడను దనూ ♦ లావణ్య భాగ్యంబుతోఁ
గలదాత్మాభ శరీర సద్వపువు వ ♦ క్షస్సీమతోఁ గ్రాలుచున్
జెలువొప్పారెడు వీఁడు గొల్లడనఁగాఁ ♦ జిత్రంబుగాఁదోఁచెడిన్.

కాని,

తే. వదనమురయుంగఁ జంద్రబింబంబుఁ బెగడు
పలుకువిన శుద్ధ మూర్ఖుని ♦ వలెనుదోఁచుఁ
గోమలంబైన నిర్గంధ ♦ కుసుమమట్లు
వీనిబుట్టించిన విధాత ♦ వెఱ్ఱిగాఁడే.

ఈతని మాటలను జూడఁగా బ్రాహ్మణపుత్రుఁడో క్షత్రియుఁడో యని తోఁపకమానదు, అయిన శూద్రులలో నుండెను గదా? ఒకవేళ నుత్తమజాతికిఁ బుట్టి కారణాంతరములచే నీజనులలో నేల చేరఁగూడదు? అదెట్లయినను గానిమ్ము. నా యభిమతమునకుఁ దగిన సౌందర్యశాలియు బుద్ధిశాలియు దొరకెను

కాళి—(మంత్రినిజూచి) ఓయీ ఆ గొఱ్ఱెల్నిట్టాతోలు.

మంత్రి—(నవ్వుచు నిలుచును)

కాళి—ఓరి నీయిల్లు బంగారంగాను సెవులేఁ యినపట్టల్లే? ఆయెల్ల గొఱ్ఱె నిట్టామల్లెయ్య.

మంత్రి—వినఁబడుచునే యున్నది. కాని కొంచెమాగు! ఆకొమ్మను గొట్టవద్దు.

కాళి—సరి! సరి! ఓరోసె నీవు? కొమ్మ నీయబ్బసొమ్మా? పో! పో! యీడకెందుకొచ్చావు?

మంత్రి—ఆమాటటుండనిమ్ము. ఆకొమ్మను నఱకవద్దు నీవు పడి చచ్చెదవు.

కాళి—నేనెందుకు సస్తాను. అది నీతలమీఁద పడితే నువ్వేసస్తావు. యీమాత్రం తెల్వాదు. కొమ్మనఱికితే నానెత్తిమీఁద బడుతుందా? కిందపడుతుంది, నేను సెట్టుమీఁద నుంచున్నాగా! కూత్తంతయినా తెల్వాదేం, అదేఁమనిశివోయి.

మంత్రి—(తనలో) ఇతఁడుతప్ప నింకెవ్వరును వలదు. ఇతఁడేసరి. (ప్రకాశముగా) ఓరీ నీనివాస మెక్కడ?

కాళి—వాసమెందుకు, ఆకులు కోసుకుంటావా? (అని కొంకికఱ్ఱ యియ్యఁబోవును)

మంత్రి—అదిగాదురా?

కాళి—కాదులే. యిది వాసంకాదు. దీన్ని కొంకికఱ్ఱంటారు.

మంత్రి—ఓరీ శు ంఠా! అది నాకక్కరలేదు.

కాళ—చొంటికొచ్చా! యీాడలేదే.

మంత్రి—ఛీ. మొద్దు!

కాళ—మొద్దు కావాలంటయ్య

మంత్రి—బాగున్నది! కాదుగా నీవుండేది యెక్కడ?

కాళ—ఇదిగో చెట్టుమీాద కనపట్టల్లే! అట్టా అడుగుతారేం.

మంత్రి—(తనలో) ఇన్ని ప్రశ్నలు వేసినను వీనిని యీాతో తెలియ లేదు. ఇంకొకవిధముగా నడిగి యితని వృత్తాంతము దెలి కొనియెద (ప్రకాశముగా) ఓరీ! నీవు భోజనము చేయు దెక్కడ?

కాళ—అహాహా! (అని నవ్వుచు) యెక్కడా! కంచంలో! యిదంత యెందుకడుగుతాన్! నీకేం తనూానాగావుంద్దేం.

మంత్రి—ఓయీా! కోపపడవద్దు చెట్టుదిగిరమ్ము.

కాళ—(తనలో) యీాడేం దెయ్యమల్లే పట్టుకున్నాఁడు. (అని ది వచ్చును.)

మంత్రి—ఓయీా! నీయిల్లెక్కడ?

కాళ—అదిగో! ఆడ పెద్దమఱ్ఱిసెట్టుందే దానికి సూటిగాపోతే ఆదిబ్బ మీాద గంగానమ్మగుడుందే ఆవుందీ.

మంత్రి—నీకు తలిదండ్రులున్నారా?

కాళ—తల్లో దండ్రో నాకు తెల్వదు. మాదొరోదుండాడు యిదంతా నీకెందుకయ్యా నువ్వెందుకొచ్చావో సెప్పరాదూ?

మంత్రి—ఒకపనిమీాద దేశంబులవెంటఁ దిరుగుచుంటిని.

కాళ—దేశాలట్టుకు తిరగడానికి యింటికాడ ఆడోళ్ళతో పోట్లాడొ చ్చావా?

మంత్రి—ఛీ! అదిగాదురా? ఒకపిల్లకుఁ బెండ్లికావలసియున్నది.

కాళ—అట్లాగైతే నన్నడిగితేయేంలాభం ? నా పెద్దగొల్లనడిగితే చేరో అద్దచేరో జొన్నలిత్తాడు.

మంత్రి—నేను యాచనకు రాలేదు. ఒకమగవానిని దీసికొనివెళ్లుటకు వచ్చినాను.

కాళ—ఓ అట్లాగా ఆమాటిందాకే సెప్పవేం ?

మంత్రి—నీకు వివాహమయినదా ?

కాళ—(సంతోషముతో) అంటే చోబనమా ! నాకింకా లేదు.

మంత్రి—సరి ! మంచిది. అయితేనా వెంటవచ్చెదవా ?

కాళ—పిల్లనిప్పిత్తానంటే వత్తా

మంత్రి—ఆ! అటులనే మంచిచక్కని కన్య నిప్పించెదను.

కాళ—అట్లైతే లగెత్తుకొత్తా. సరేగాని నీవోరయ్యా ?

మంత్రి—నేనిక్కడకు సమీపముననున్న తేజోవతీనగర రాజుగారి మంత్రిని.

కాళ—ఆలాగంటయ్యా ! (చక్కఁగాఁజూచి) నిబుద్ధిగా నేనయ్యా ఆమూళ రాజుగారింటో పెళ్లికిగంబోసు పందిరెయ్యటానికి పిల్చారు. నేను పైకెక్కి పందిరేత్తుంటే నావంకే సూస్తా నాకాళ్ళకిందనుండిపోయావు ఆయాళే సూశా!

మంత్రి—(తనలో) ఇతఁడు నాగరికతయనునది స్వప్నమందయిన నెఱుఁగనట్లున్నది. కానిమ్ము. ఉపాయముచే దారికిఁ దేవలెను, (ప్రకాశము) ఓయీ! ఆపాడుగొంగళి పారవేయుము.

కాళ—అమ్మో సలికి సత్తుంటే మా పెద్దగొల్ల నాకిచ్చాడు పారెయ్యాలీ మంచోడివేతే నాక్కావాలి (అని దానినిముడిచి) 'టుర్ హ్య' అని గొఱ్ఱెలను దోలుకొనుచుఁ బోవును.

మంత్రి—ఓరీ! పోవొద్దు నీకుఁ జక్కనిబట్టలనిచ్చెదను. వానిని దొడుగుకొనుము. ఈగొఱ్ఱెలను విడిచిపెట్టుము.

కాళ—యిడిత్తే. గొఱ్ఱెల్ని నువ్వుకాత్తుంటావా ?

మంత్రి—ఏమైనను గానిమ్ము. నీకాయోచనవద్దు. (అనిగుడ్డలనీయఁ బోవ)

కాళ—(ఆశ్చర్యమున) అబ్బో! బలేసోగ్గాడుందే! అదేందో తమా సాగావుంది నువ్వోతోడుగయ్యా.

మంత్రి—(వస్తులను దాఁచుకొనును) ఇంక నీనోటికివచ్చినట్లు వాగితివా చూడు. నోరు తెఱచినఁ జావఁగొట్టెదను.

కాళ—నోరు తెఱవకుండావుండే బువ్వెట్టాతినేది ?

మంత్రి—ఛీ! మూర్ఖుఁడా! అట్లనిన మాటాడవద్దని యర్థము పెండ్లి యగువఱకు మాటాడవలదు.

కాళ—సరేలెగండి (అని నోరుమూసికొనును)

మంత్రి—నీపేరేమి ?

కాళ—(నోరుమూసికొనియుండును.)

మంత్రి—ఓరీ! నోరు తెఱవవేమిరా ?

కాళ—ఆఁ (అని నోరుతెఱచి నిలుచుండును)

మంత్రి—(తనలో) వీనిని లోఁబఱచుకొనుట బహుకష్టము. (ప్రకాశముగా) ఓరీ! మాటాడుము.

కాళ—ఇదేమయ్యా! గడెకోటిసెపుతావు. అప్పుడొద్దంటివి. ఇప్పుడు మాట్టాడమంటావు. యేం సావనా! నీచోబనంవద్దు. గీబనం వద్దు. నేయెల్లిపోతాలే. (అని పోఁబోవ)

మంత్రి—(చేయిపట్టుకొని) ఓరీ! మూర్ఖుఁడా! వెళ్ళవద్దు. నీకుపకారము చేసెదను.

కాళ—బాబో! నీవుప్పకారం నాకు సైపియ్యదుగాని యింతజొన్నం బలుంటే యియ్యి.

మంత్రి—అదిగో! పిచ్చిపిచ్చిగ మాటాడవలదు. నేను గొన్నిసంగతులు చెప్పెదను. అవి మాత్రము చెప్పుము. ఇష్టము వచ్చినట్లు మాటాడకుము.

కాళి—యిట్ట మొచ్చినట్లు మాటాడకుమా.

మంత్రి—ఓరీ! తెలివితక్కువ పెద్దమా నేను చెప్పేది విను.

కాళి—ఓరీ! తెలివితక్కువ పెద్దమా నేను చెప్పేది విను.

మంత్రి—ఛీఛీ! నోరుమూయుము.

కాళి—ఛీఛీ! నోరుమూయుము.

మంత్రి—అది కాదురా, ఆగు.

కాళి—అది కాదురా, ఆగు,

మంత్రి—(ఆత్మలో) వీనిని దారి కెట్లు తేవలయునో దేవుని కెఱుక. ఇటువంటి వాని నావిద్యాధరికిచ్చినచోఁ జక్కఁగానుండును. మంచిది. ఎట్లులైనను గొన్నిసంగతు లితనికిఁ జెప్పి రాజాస్థానమందితఁడు మహావిద్వాంసుఁడని యొప్పించి యుపాయముచే నా కార్యము నెఱవేర్చుకొనెద. (కాళునిజూచి) అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, (అని నక్షత్రముల పేళ్ళు చెప్పించును)

కాళి—(బహుకష్టముతో నా పేరులను జెప్పి) నన్ను సంపుకుతింటావేమయ్యా! బెన్మరాచ్చసిలాగు పట్టుకున్నావే.

మంత్రి—పోనీగాని, ఇదిగో! నీవు వెళ్ళినవెంటనే రాజు చేతులిట్లు జోడించును. నీవు నదేవిధముగఁ జేతులుజోడించి. అశ్వని భరణి, యను నక్షత్రముల పేర్లు వరుసగాఁ జెప్పుము. తరువాత రాజు నిన్ను శాస్త్రములేమి చదివి కొన్నారని యడిగినచో నాల్గువ్రేళ్ళు చూపింపుము. ఇట్లే యెప్పటికప్పుడు నేను గంటితో సైగఁజేయుచుందును. నీ వివన్నియును బాగుగ జ్ఞాపకము పెట్టుకొనవలయును.

కాళ—అయితే సిక్కేనే! తెలవనప్పుడు చెయ్యేసూపనా ?

మంత్రి—ఛీ! అవివేకీ! అట్లుకాదు. నీవు మాటాడఁగూడదు, అవసరమైన నేనే చెప్పెదను. ఊరక నావెంట రమ్ము.

కాళ— నాపాతగొంగళి మాత్రము తెచ్చుకోని! తెచ్చుకున్న తర్వాత సక్కంగా ఉతుకూ్కంటూ, అయితేనాగొఱ్ఱెలెట్టా!

మంత్రి—నీగొఱ్ఱెలను నీయింటికిఁబంపెదము. మఱేమియు భయము లేదు. మాటాడక నావెంటరమ్ము.

(నిష్క్రమింతురు)

---

2. రంగము.

[విజయవర్మరాజు విద్యాధరితో మాటాడుచుండును]

రాజు—కం. ధరఁగల రాజ్యము లెల్లను
దిరిగియు విద్వాంసునొకని ♦ దెచ్చెదనని సం
బరమున నరిగిన మంత్రికి
దొరకునొ పండితుఁడొకండు ♦ దొంకఁడొ జగతిన్.

విద్యాధరి—తండ్రీ! మనయిష్టము వచ్చినట్లుగా సకల గుణసంపన్నుఁడు దొరకుట సులభసాధ్యమా ?

రాజు—అయినను, మంత్రి, కార్యసాధన కానిదే మరలి వచ్చువాఁడు కాఁడు.

ప్రతీహారి—(ప్రవేశించి) జయము! జయము రాజేంద్ర! మంత్రిగారెవ్వరో విద్వాంసునితో దయచేసినారు.

రాజు— ఆహా! సంతోషము. అతఁడు కార్యసాధన కానిదే మరలిరాఁడని నేనన లేదా ? (సేవకునిదిక్కు) వారల నుచిత

మర్యాదలతోఁ దోడ్కొనిరమ్మని మంత్రిగారికిఁ దెలియఁ జేయుము.

ప్రతీహారి—చిత్తము. (అని నిష్క్రమించును)

మంత్రి—(కాళునితోఁ బ్రవేశించి) పూజ్యుఁడా! ఇట్లు దయ చేయుము.

విద్యా—(తెరప్రక్కను నిలిచియుండును)

రాజు—ఓహో! మంత్రివర్యా! నా కార్యము నెఱవేర్చికొని వచ్చి నందులకు మిగుల సంతోషము.

మంత్రి—రాజా! నిజమే కాని, కాలవిలంబమునకు క్షమింపవలయును. నేను దేశదేశములు తిరిగి యతిప్రయాసముచే నీ మహా నియుని గలిసికొని తమ పుత్రికారత్నమునకుఁ దగిన వరుం డితఁడేయని నిశ్చయించి వీరిని దీసికొనివచ్చితిని. ఇట్టి వివేక వంతుని నేనెక్కడను జూడలేదు.

రాజు—(కాళునిజూచి తనలో)

శా. ఆకర్ణాంతవిశాలనేత్రయుగళీ ♦ యాజానుబాహుస్తంభులన్
రాకాచంద్రముఖంబుతో సకల శా ♦ స్త్రజ్ఞాన తేజంబుతో
లోకాతీతమనోజ్ఞమూర్తి వినుతా ♦ లోకంబుతోఁ బ్రేక్షకా
స్తోకానందము సంగ భాగ్యవశతన్ ♦ దోతెంచె మాపీఁటికిన్.

(ప్రకాశ) మహాత్ముల పాదధూళిచే నుస్మందిరంబు పవిత్ర మయ్యె (అని నమస్కరించును.)

మంత్రి—(కాళునిజూచి కన్నుసైగ చేయును.)

కాళి—(మఱచిపోయి తనలో) అదేందో సెప్పాడు మరసిపోయానే!

మంత్రి—మహాత్మా! ప్రభువు నాశీర్వదింపుఁడు.

కాళి—(జ్ఞాపకమురాఁగా) అశ్వని, పునర్వసు, కృత్తిక, రేవతి, (అని చెప్పును.)

రాజు—(ప్రక్కకుఁ జూచి) మంత్రీ! ఈ మహానీయుఁడు కొన్ని నక్షత్రముల పేర్లు చెప్పి యూరకుండెను. ఈయన భావమే గోచరింపకున్నయది.

మంత్రి—(తనలో) బళే తెలివితక్కువవాఁడు దొరకెనే! (కాళుని దగ్గఱకువచ్చి మెల్లఁగా) ఓయీ! అవి వరుసగాఁ జెప్పలేవా?

కాళ—మఱిసిపోయానయ్యా! గ్న్యాపకముంటే సెప్పనూ?

మంత్రి—(మెల్లగా) చాలు! చాలు! ఇంక నోరుమూయుము. (రేని దిక్కు) పూజ్యుఁడా! ఆ మహానుభావుఁడు తన భావము నీవిధముగా వివరించెను.

తే. గీ. అశ్వనుంతానచయము పెం ♦ పారుచుండ
భూరివసువు పౌనఃపున్య ♦ ముగఁ బెరుగఁగఁ
గృత్తికాసుతు బలముతోఁ ♦ గీర్తిఁగనుచు
రేవతీశానుజు కృప వ ♦ ర్ధిల్లుమయ్య.

విద్యా—(చాటుననుండి) ఆహా! యీతనిభావము నాకును స్ఫురింపలేదు. ఇప్పుడే యితనిచే నేనోడిపోతిని. ఇతని యాకారమును జేజన్నను, యోగినులను గూడ మోహపరవశు రాండ్రనుగాఁ జేయకుండునా?

రాజు—మంత్రీ! అపరసరస్వతి యనఁబరఁగు నీ మహానీయుఁడు దొరకుట మాపూర్వపుణ్య సుకృతము. ఈతని వృత్తాంతమును వివరముగా నెఱిఁగించినచో రాణి గారుగూడ మిగుల సంతసించునని తలంచెద.

మంత్రి—

ఉ. భూరివివేక సన్నుతుఁడు ♦ పూజ్యుఁడు పూతచరిత్రుఁడైన శృం
గార రసస్వరూప బుధ ♦ కాండశిరోమణి సర్వసత్కళా
వారిధి కుంభసంభవుఁడు ♦ పావనభాసుర, భూసురాన్వయోం
డీరసికాగ్ర శేఖరుఁడిఁ ♦ కేమని చెప్పుదు రాజపుంగవా?

రాజేంద్రా! ఈ భూసురాగ్రణి కళాకౌశలమును వాక్చాతుర్యము నెంతని వర్ణింతును?

విద్యా—(ఆత్మగతము) ఆహా! యీతని మనోహరాకారము, నాకారమునకుఁ దగిన ప్రజ్ఞయు మిగుల నాశ్చర్యముగా నున్నయవి. ఇంక నీతనితోఁ జర్చించి పరీక్షింప వలయునన్ కుతూహలమును దగ్గిపోయినది.

కాళి—చుట్టునున్న చిత్రపటములఁజూచి) రాభణ! రాభణ! (అని పల్కును)

రాజు—(మెల్లగా) మంత్రీ! ఇదేమి, రావణుని చిత్రపటమునుజూచి రాభణ, రాభణ యనుచున్నాఁడేమి?

విద్యాధరి—నాకు నిది సంశయమును నాశ్చర్యమును గలిగించుచున్నయది.

మంత్రి—(ఆత్మలో) ఈమూర్ఖుఁడు నోరుమూసికొని యూరకుండు మనిన నూరకుండఁడు. (కాళునిదగ్గఱకువచ్చి—మెల్లగా) ఎంతచెప్పినను నీపాడుబుద్ధి మానవుగదా? (అని గ్రుడ్లనెఱ్ఱఁజేయును)

కాళి—లేదుబాబో! నిన్నుసూత్తే బయమేత్తుంది.

మంత్రి—చాలు! నోరుమూయుము. (రాజుదిక్కు) రాజా! మన మూరకయే సంశయించుచుంటిమి. ఈపుణ్యాత్ముఁడు రాభణ శబ్దముయొక్క యుత్పత్తి కీశ్లోకము చెప్పెను.

రాజు—ఏమని?

మంత్రి—"శ్లో. రకారో రావణేభాతి
కుంభకర్ణే విభాతి భః
విభీషణే భకారో స్తి
రాభణో నచరావణః."

అనఁగా—పులస్త్యుని ముగ్గురు కుమారులలో మూడవవాఁడగు విభీషణుని పేరులో 'భ' కారమున్నది. రెండవవాఁడగు కుంభకర్ణుని పేరులో 'భ' కారమున్నది. మొదటివాఁడును రాక్షసశ్రేష్ఠుఁడునగు రావణుని పేరులో 'భ' కారము లేకుండుట భావ్యము కాదనియు రావణశబ్దములో మొదటనున్న 'ర' కారమును, కుంభకర్ణ శబ్దములోని రెండవ యక్షరమగు 'భ' కారమును విభీషణశబ్దములోని తుదియక్షరమగు 'ణ' కారమును జేర్చి సంకేతముగ నుండునని 'రాభణ' శబ్దము నుపయోగించెను.

రాజు—అహా! ఆశ్చర్యమాశ్చర్యము.

విద్యాధరి—ఇతని భావంబులు దెలిసికొనుటయే దుర్ఘటముగానున్న ప్పుడింక నేమని యీతనితోఁ జర్చించుదాన? కాని నాసంకల్పమునకుఁ దగిన మహనీయుఁడు దొరకుటచే నాభాగ్యమెంతని వర్ణింతును.

రాజు—(పుత్రికవంకఁజూచి) తనయా! విద్యాధరీ! ఈమహనీయుని పాండిత్యము నీతని వృత్తాంతముఁ దెలిసినదిగదా! ముందు నీయభిమత మెఱింగింపుము.

విద్యాధరి—

ఉ. బాల పయోజబాంధవుని ♦ భాతి వెలింగెడు సర్జితాంగ శ్రీ
భాలలితాంగ సంభవుని ♦ పావనభూసురవర్య సత్కళా
జాలము మోముపై వెలయు ♦ సర్వకళావిదునిన్ సరస్వతీ
లోలసమాను నీమనుజ ♦ లోకబృహస్పతినే వరించితిన్.

(అని తన మెడలోని ముత్యాలహారమును వానిమెడను వేయును)

ఇంక నీమహనీయునకు సకల విషయములందును విధేయురాలనై యుందును. నాయిష్టార్థమింక నెఱవేఱుఁగాక!

మంత్రి—(సంతోషముతో-తనలో) నేను గోరుచున్నదియు నదియే.

రాజు—మంత్రీ! పుత్రిక యభిప్రాయము తెలిసినదిగదా! చిరకాలము నుండి యున్న నామనోవ్యథ నేఁటితోఁ దీఱినది.

మంత్రి—నాకున్న చింతయు (కాళుని జూపి) నీమహానీయుని మూలమున నివారణమయ్యెను రాజా! నీపుత్రిక మహానీయురాలగుటచేనే మనకిట్టి మహాత్ముఁడు దొరికెను.

రాజు—సంతోషము. ఇఁక వివాహప్రయత్న మొనరింతము. పుత్రీ! పోవుదము రమ్ము. (ఇద్దరు నిష్క్రమింతురు)

మంత్రి—ఓరీ! మూర్ఖుఁడా! నీకెంతగా బుద్ధి చెప్పినను నీ వెఱ్ఱి బుద్ధి బయటఁ బెట్టి నోటికివచ్చినట్లు మాటాడి నాకెంతయో కష్టము గల్గించితివి. (అని కొట్టును)

కాళ—అయ్యో! అయ్యో! యింక మాట్లాడను.

మంత్రి—అఱవవద్దు నోరుమూయుము. (అని మఱలఁ గొట్టును)

కాళ—అయ్యబాబో! నీచోబనం వద్దు గీబనం వద్దు. నేనెల్లిపోతా లెండి (అని పోఁబోవును)

మంత్రి—(చేతిని బట్టుకొని) పోనీలే, రా. అఱపవద్దు, పోదము రమ్ము

(అని నిష్క్రమింతురు)



మహాకవి కాళిదాస

తృతీయాంకము

1. రంగము.

[శయనాగారమునఁ గాళుఁడు ప్రవేశించుచున్నాఁడు]

కాళు— (శయనాగారమునందలి యలంకారములనుజూచి తెల్లవోయి) ఒరెరెరెరె యిదేమి సోద్దెమర్రో! యిదేమి చిత్రపటాల్రో! యిదేమి పువ్వులో — బలే కంపేత్తున్నాయ్ బాబో! యిదంతసూత్తె నాకు గాబరాయేత్తోంది (చుట్టునున్న యద్దములయందుఁ దన ప్రతిబింబమునుగాంచి) ఓస్ యీళ్ళంతా ఓరసే। 'అరె! నాకుమల్లేనే ఉండారే! (అని నవ్వుచు) అరె! నేను నవ్వితే యీళ్ళంతా నవ్వుతారేం! (చప్పట్లుకొట్టి) అరె యిదేంచిత్రం బలె తెమాసగుందే! నేనెట్టాయెట్టాసేత్తే, ఆళ్ళు అట్టాగే సేత్తారేం—అబ్బో! యీళ్ళంతా, దెయ్యాలో! యములాళ్ళో—యీళ్ళేంసేత్తారో నన్ను—ఈమంతరయ్య పెళ్ళిసేత్తారమ్మని తీసుకొచ్చి దుంపదెంపి యెట్టాగెతేయేం పెళ్ళిచేసాడు (ఆలోచించి) (ఆయాళ చూశానేఁ అదే నాపెళ్ళాంగామోసు. బలేసక్కందే! యీడకొచ్చినన్నేమంటుందో—నాకేం భయమేత్తుందే ఈడెక్కడమంతరయ్యో! నన్ని గెదిలోకినెట్టి తలుపేసి మోయాడు. (ప్రక్కకుఁజూచి) వహ్వా! బలే! యిట్టాటి పక్కమీఁద,

నేను పండుకుంటా గామోను- (ఆలోచించి) పండుకుంటే
మంతరయ్యొచ్చి యేంతిడతాడో- యేంసెయ్యను, నాగా
కారంలాగుంది- (చుట్టునున్న ఫలహారములను జూచి
ఓ! ఓ! యిద్యేదో వున్నాయే- యిద్యేగామోను ఆనోళ
దూడ్ పేడ, బత్తిపెడెట్టిత్తా బాగుంటయ్యన్నాఁడు అయితే
కాత్తంత తినునూత్తా- (తిని ఓస్ పేడతోసో కారనుకుండా
బాగానేవుందే అని ఘువన్ని గబగబతినును) మంతరయ్య
కొత్తకొట్టేదు గాని కూత్తంత పక్కమీఁద కూడా బబ్బుని
నూత్తా! [అని తలవైపు కాళ్లు కాళ్లవైపు తలపెట్టిపరుండి]
బలే! రాజాలాగుండానశే- ఆయిగా నిద్దరొత్తుండది-
బబ్బుంటాను [అనిపరుండగా నిద్రపట్టి—నిద్రలో దొర్లి
క్రిందబడిగుఱక కొట్టుచుండును-]

[విద్యాధరి ప్రవేశించి గుఱకశబ్దమును విని అదరిపడి]

విద్యాధరి—ఏమి! యీభయంకరశబ్దము (ముందునకువచ్చిచూచి)
అయ్యో! దైవమా! ఇది నానాధునిగుఱకయా! సర్వలక్షణ
సంపన్నుఁడగు నితనికి గుఱకయుండుట చంద్రునకుఁ గళంక
మువలె నేయున్నది. పోనిమ్ము- ఈతఁడు హంసతూలికాతల్ప
మునువీడి నేలమీఁదఁ బరుండె నేల? (యోజించి) సరి— తెలి
సినది- గాఢనిద్రలోనున్న యీతనిని నాగానముచే మేలుకొ
ల్పెదను- (అని పాడును)

కాళి—(నిద్రలో) సుబ్బా! గొఱ్ఱెలఱుత్తుండయి, తోడేలేమోనుఱ్ఱా.

విద్యాధరి—ఇంకను మెలఁకువరాలేదు. ప్రాణనాధా! లెమ్ము! లెమ్ము!

కాళి—(నిద్రలో) హోహో! నిద్దరొత్తుంటే లెగమంటా—వోరనే!

విద్యాధరి—(తనలో) ఇదేమి! యిట్లు పామరభాషలో మాటాడు
చున్నాఁడు. (ఆలోచించి) ఋష్యశృంగాది మహాజ్ఞాను లడవి

మృగములవలె నుండలేదా? ఇంకను దోషమేమి? కానిమ్ము! ఈ మలయజకర్పూర మిశ్రితగంధము నొకింత వీనిమీఁదఁజిలికి మేలుకొల్పెదను (అని గంధమును జిలికించును)

కాళ—(నిద్రలో) అరే సుబ్బా! గొత్తెల్నా తలికిత్రోలసే మూసుచ్చేత్తున్నయి.

విద్యాధరి—ఇదేమి! ఇట్లు మాటాడుచున్నాఁడు మంచిది యీ కర్పూరమిశ్రిత తాంబూలమును వీనినోటనుంచి మేలుకొల్పెదను. (వీగయమును బెట్టును)

కాళ—(ఉలికిపడియుమ్మివేయుచు) ఓరెంకా! గొత్తెల్నవతలికి కొట్టమంటే కొట్టవేంరా! యీటితస్సాగొయ్యా! నోట్లోనే పెంటికలేత్తున్నాయి.

విద్యాధరి—ఔరా! యీతనిమాటలే యర్థమగుటలేదు. మొన్న సభలో అశ్వని, పునర్వసు, రాభణి మొదలగు భావగర్భిత శబ్దములవలె నీమాటలకును నేదేని యర్థమున్నదా? లేక నన్నుఁ బరీక్షచేయవలెనని యిట్లు మాటాడుచున్నాఁడా? అయ్యో! యేదియును దెలియలేదే! ఈతని వినయపూర్వకముగాఁ బ్రార్థించెదను.

కం. సదయుఁడ! సకలకళాకో
విదుఁడవంటని నమ్మినన్నుఁ ♦ బెండిలియాడక్
మృదులాలాపములాడవు
ముదమొసఁగునె యిట్లు నిద్ర ♦ మునిఁగినరమణా
నాథా! నన్నుఁబరీక్షించుచున్నారా?

చ. ధరఁగలపండితోత్తముల ♦ దర్పము నెల్ల హరింపఁజూచు నా
గరువము ఖర్వమైచని యొఁ ♦ గానఁ బరాజితురాల నాయెడన్
దిరిగి పరీక్ష యేటికిఁ ద్వ ♦ దీయమనోగతముల్ మహావాక్యముల్
సరసవచోనిరూఢిని బ్ర ♦ సన్నుఁడవై దరిఁజేర్పువల్లభా.

నాథా! మీభావగర్భితములగు మాటలను విడిచిపెట్టి సరిగ
మాటాడుఁడు.

కాళి—ఓశ్! యేంటీసొద! సిద్రోతుంటే.

విద్యాధరి—ప్రాణప్రియా!

కం. స్మరబాణాగ్నికిఁ జిక్కితిఁ
బరివేదనఁ జెంది యింక • బ్రతుకఁగఁజాలన్
గురుకరుణామృత వృష్టిని
గురిపింపఁగఁజేసి యేలు • కొనుము మనోజ్ఞా!.

నేనింత ప్రార్థించినను నిద్రపోవుచు నేయుంటిరి. లెండు. మీ
శీతలకరుణాకటాక్షములనాపైఁ బ్రసరింపఁ జేయుఁడు. నేను మీ
ప్రాణకాంతనగు విద్యాధరినిగాదా?

కాళి—(నిలచి యొడలు విఱుచుకొనుచుఁ గనులు నులుముకొనుచు-
నావలించి కన్నులు తెఱచిచూచి) ఓహో! నీవా! మరిగత్తే,
అప్పుడే చెప్పలేదేం. నే నోరో అనుకుండా దా! కూకో!

విద్యాధరి—ప్రియా! రండు! మంచంమీఁదఁ గూర్చుండుము.

కాళి—ఇటురాఅశే! మంచముమీఁదేకూకోవాలేంటి.

విద్యాధరి—(ఆత్మలో) అహా! ప్రియుఁడు వినోద ప్రియుఁడుగా
నున్నాఁడే! (ప్రకాశముగా) నాథా! మీరు వినోదాలాప
ప్రియులనియు రసికరంజనులనియు మొదటనే గ్రహించితిని.

కాళి—(కోపమున) యేంటీ! యేంటో అంటున్నావు. నేనేంగాదు.

విద్యాధరి—(ఆత్మగతము) ఇదేమి వినోదము? ఇట్లు మాటలాడు
చున్నాఁడు. (ప్రకాశముగా) మనోహరా! మీ భావములు
నాకర్థమగుటలేదు. క్షమింపుఁడు.

కాళి—(నలువైపులంజూచి యక్కడనున్న గంధపుగిన్నెనుదీసికొని)
ఇదేంటి పానకమా?

విద్యాధరి — కాదు. (శ్రీగంధము (ఆత్మ) ఇతనినిజూచిన శుద్ధ పామరునివలెఁ గాన్పించుచున్నాఁడు. కాని మోమున మాత్రము బ్రహ్మతేజము తాండవమాడుచున్నది. (ప్రకాశము) ప్రియా! ఏలయిట్లు మాడాడెదరు? మీపరిహాసములు చాలించి యిటురండు. ఈ శ్రీగంధమును బూసెదను.

కాళి — ఓస్ యిదేటా! గొల్లోళ్ళ్యయారూపూసుకోరే. తలకాయ నెప్పిగావుంటే యేంటో యేసుకుంటారు. యిదేనాయేంటి? అయితే నాకొద్దు నూయేపూసుకో.

విద్యాధరి — (ఆశ్చర్యమును దుఃఖమును) హా! దైవమా! ఈతఁడు గొఱ్ఱెల కాఁపరియాయేమి? యీతనిభాషయును; భావములును దదనుగుణములుగానే యున్నవి. మంత్రి మాత్సర్యముచే నన్నిట్లు మోసగించినట్లున్నది. ఇంకేమిగతి (కాళిని జూచి) మీరెవ్వరు? నిజస్థితి చెప్పుడు? (అని బెదరించుచున్న)

కాళి — నాతితా, నీమొగుడ్నేగా! యేం తమాసాగావుండాయేంటి ఆయాల మంతరయ్య పెళ్ళిసెయ్యలా.

విద్యాధరి — (దుఃఖముననుచుకొని) మంచిది! మీరెక్కడనుండఁగా మంత్రి తీసికొని వచ్చినాఁడు.

కాళి — అదా! అయితే చెస్తాను. నేను ఆయాల మట్టమద్దాన్నం యెండలో యీ వూరిబయట అడవుందే! ఆ అడవిలో పెద్దకొండుందే! ఆ కొండపక్క డొంకలా? ఆ డొంకేమోతే పెద్ద మఱ్ఱిసెట్టోటుంది. దానికి సూటిగా మోతే సిన్న పల్లోటుంది అదేమూవూరు. ఆ అడవిలో నేను గొఱ్ఱెలు కాసుకుంటూ ఆకులు కోస్తుంటే రాజుకూతుర్నిచ్చి పెళ్ళిసేస్తా వస్తావంట్రా అన్నాఁడు. యేందో అనుకొని, ఊఁ అన్నా. అదేంటేంటో సెప్పించి నన్ను సావగొట్టి యీడకి లాక్కొచ్చి పెళ్ళిసేయించాడు.

విద్యాధరి— హా! దైవమా! (అని మూర్ఛిల్లును - కొంతవడికిఁ దెప్పరిల్లి) అయ్యో! యెంతటి యవమానము జరిగెను? ఎట్టి దీనస్థితి సంభవించెను? ఇదంతయు మంత్రియొక్క కుతంత్రమేకదా! ఈతఁడవివేకముతో మాటాడిన మాటల నెల్ల దనచమత్కారముచే మంచి యర్థమును గల్పించి చెప్పి మమ్ము మోసగించెనే? హాతల్లీ? జగజ్జననీ! ఇప్పుడు నాగతియేమి? ఈపరిభవానల మొల్లు దహించివేయుచున్నది. చెప్పినమానమును జెప్పకున్నఁ బ్రాణమును బోవునట్లున్నది. (అని దుఃఖించును.)

కాళి—ఎందుకూ యేడుస్తావు? నేనేసక్కఁగా లేనూ?

విద్యాధరి—అయ్యో ఊరకుండుడు, మిగులఁ జక్కఁగానున్నారు.

కాళి—అదిగాదే- యిందాక సక్కంగ కులుక్కుంటూవచ్చి కూకోవే అంటంలోనే యేడుస్తావేం? అందరికిమల్లే నాకు కాళ్లు, సేతులూ, ముక్కూ, తలా లేదూ?

విద్యాధరి—అన్నియునున్నవి-నేనపేక్షించిన విద్యాగంధము మాత్రమే లేదు.

కాళి—యేంటో సోబ.

విద్యాధరి—అయ్యో! యీ దుఃఖము నెట్లుభరింతును?

సీ. తల్లిదండ్రులయాన ♦ దాఁటి స్వతంత్రించి
పరిణయంబాడిన ♦ పాపఫలమొ!
బహుశాస్త్రములెఱుఁగు ♦ పండితోత్తములను
బరిభవించినయట్టి ♦ పాపఫలమొ!
పూర్వజన్మంబునఁ ♦ బొనరించు క్రియలచేఁ
బరిణమించినయట్టి ♦ పాపఫలమొ!
కుముదప్రియుఁడు తాను ♦ గుటిలత్వమువహించి
కావించినట్టిదు ♦ ష్కార్యఫలమొ!

గీ. కటకట! యన్యవనితాసించి ♦ కడకు విషముఁ
గ్రోలినట్లు విరక్తుర ♦ కుక్షినొకని
భర్తఁగాఁ గూర్చి బాధఁ బెట్టె ♦ దైవంబు నాకు
బ్రతుకఁగల నెయ్యాసుఖము వా ♦ గాశిదాఁటి.

కాళ — యెందుకే! కడుపునొప్పా! వైద్దుగుణ్ణి పిలుచుకురానా?

విద్యా — వైద్యుఁడునువలదు- ఎవరునువలదు. మీరు కొంచెమూరకుండుఁడు. మిమ్ముఁజూడఁజాలను.

కాళ — అయితే! నేను బాగుండలా?

కీర్తన

1. ఈరుణ్ణి దీరుణ్ణి వారుణ్ణినేనూ — నూ
కోరినసుఖమూల కూరుస్తా నేనూ
2. లోకంబులెల్ల గాలించినగాని
నాకంటెసక్కానోఁడు యెవరూ లేరూ ॥యీరు॥
3. ఏడూపుసాలించి యికిలించుకల్కి-
జోడుచేతుల్ జేర్తూ చిలుకాలకొల్కీ ॥యీరుణ్ణీ॥

(అని పాడుచూ చేయి పట్టుకొనఁబోవును)

విద్యాధరి — (చేయి విడిపించుకొనుచు) నాదుఃఖమును బెంపుసేయకుఁడు. అయ్యో! సకలకలాపూర్ణుఁడగు రసికశిఖావతంసుని బరిణయంబాడి సుఖమనుభవింతునని యుప్పొంగితిని గాని, యిట్టిమూర్ఖుఁడు భర్తయగునని కలనైనఁ దలంపలేను. హా! విధీ! హా! విధీ (అని మూర్ఛిల్లును)

కాళ — యిదేందిరా బాబో! యిల్లాపడిపోయిందే! యింకేంగతి? లగెత్తుకెళ్లి మావూళ్లో వైద్దుగుణ్ణి పిల్సుకురానా యేంటి (యోజించి) పోతే మంతరయ్య యేమంటాడో! మద్దెనాకు సావొచ్చిందే.

విద్యాధరి—(మూర్ఛ తెప్పిరిల్లి) అయ్యో! నాదుఃఖమున కంతు లేదుగదా! ఏమిసేయుదును. (ఆలకించి) ఛీ ఛీ! యెంత పాపముఁ జేయుచున్నాను. మనసార వరించి, యగ్నిసాక్షిగ వివాహమాడి యిప్పుడు విద్యావిహీనుఁడని తూలనాడి తిరస్కరించుచున్నాను. భర్త యెట్టి నీచుఁడైనను, దుర్మార్గుఁడైనను, గుణహీనుఁడైనను, మూర్ఖుఁడైనను, దైవసమానుఁడని శాస్త్రములు చెప్పుచుండ శాస్త్రజ్ఞురాల నగు నేనే యిటు దూలనాడుచున్నాను. నాథా! క్షమింపుము. (అని కాళ్ళపైఁబడి లేచి) ఇప్పుడు చింతింపఁదగదు. చింతించిన లాభములేదు. ఒక యుపాయము. జగజ్జననియు, నాయిష్టదేవతయగు కాళికాదేవింగూర్చి ధ్యానించి, యామె కృపాకటాక్షములచే నీతఁడు సకలశాస్త్ర పారంగతుఁ డగునట్లు ప్రయత్నించెదను. (కాళునిఁజూచి) నాథా! కాళికాలయమునకుఁ బోవుదము రమ్ము.

కాళి—సరిలే! యీ రాత్రికేనా? రేపుపోదాంలే.

విద్యాధరి—అట్లుకాదు. ఇప్పుడే మనమక్కడకుఁబోయి కాళికాదేవి యనుగ్రహమునుబొంది రావలయును.

కాళి—యేం. యెక్కడికోపోవాలిట ఉండు, కళ్ళొడుసుకున్నా కేన పట్టల్లా సీకటి యెట్లాపోనేది.

విద్యాధరి—(ఆత్మగతము) ఈతనికి విధేయురాలనై మాటాడినచో నాపలుకులను లక్ష్యపెట్టి యీతఁడు దారికి వచ్చునట్లులేదు. కావునఁ గొంచెము భయపెట్టి చెప్పెదను. (అని ఒక బెత్తముచు దీసికొని కొట్టఁబోవునట్లు నటించి) ఓయీ! నేను జెప్పినట్లు విని నావెంటవచ్చెదవా. లేదా? చెప్పుము.

కాళి—కొట్టకేవత్తాను. నువ్వెక్కడో మొగుడ్నే కొడుతున్నావేం. నీయింటికాడ శాకిరిసేసే నౌకరుననుకున్నావా యేంటి? పెద్దమనుసులయింట్లో ఆడోళ్ళ సేతికిచిక్కితే యింతేనా యేంటి?

విద్యాధరి—పిచ్చిపిచ్చిగాఁబలుకవద్దు. మెదలక నావెంటరావలయు (అని బెదరించును)

కాళ—నీకు పుణ్ణెముటుందిగాని పద. నాకెంతగాచారం పట్టిందిరా యివ్వేళ. ఆ మంతిరయ్య సేతులోనుంచి తప్పించుకొని దీని చేతిలో సిక్కానే నాకెంత గాశారం తెచ్చిపెట్టేడురా యీ మంతరయ్య.

విద్యాధరి—ఓయీ! నిన్ను మంత్రి యెంగులకుఁగొట్టెను.

కాళ—యేం చెప్పను! ఆయాళ ఆదేంటో చెప్పించి పెళ్ళిచేస్తానని తీసుకొచ్చి నేను గట్టిగా మాట్లాడితేసరి. కొట్టేవాడు.

విద్యాధరి—పాపమీతఁడు పట్టి యమాయకుఁడు. ఆనీచుఁడగు మంత్రి యిట్టియనర్థమును దెచ్చిపెట్టెను. తనపుత్త్రిని నేను బరిణయమాడలేదను క్రోధమున నిట్లుచేసెను. కానిమ్ము. (కాళునిఁజూచి) ఆర్యా! మనము దేవాలయమునకుఁ బోవుటకుముందు కాలుచేతులు కడుగుకొన వలయును.

కాళ—నిబుద్దిగానే? ఆయేళ యెప్పుడో గుళ్లోకెళ్తూ కాళ్ళు కడుక్కున్నా. అవును. (అని కాళ్లుకడిగికొనును)

విద్యాధరి—(ఆత్మగతము) ఈతనిచేత నాచమనముఁజేయించి మహాకాళీమంత్రము నుపదేశించి, దేవిదర్శనమునకుఁ దీసికొని పోయెదను. (ప్రకాశము) ఆర్యా! యీ జలముతో మూఁడు పర్యాయము లిట్లాచమనముచేయుఁడు. (అని చేసిచూపును)

కాళ—ఓహో! అదా! మూనుసార్లు చేత్తో నీళ్ళు తాగటమా! ఔను యెనకెప్పుడో చేత్తున్నట్టు గ్యాపకంవచ్చింది. అదేంటో నోట్లో గొణక్కునేవాణ్ణి. అదేంటో నీకు తెల్సా.

విద్యాధరి— ఓహో! మీకాచమనము చేసినట్టుకూడ జ్ఞాపకము వచ్చినదా? (తనలో) శూద్రకులమునఁబుట్టిన వీని కాచమన

మనమేమి? (ఆలకించి) ఏమో యీతఁడుత్తమకుల సంజాతుఁ
డయ్యును గాలవశమునఁ బామరజనులలోఁ జేరి యీ విధ
ముగా మాటాడుట కలవడియుండవచ్చును. ఈతని ముఖ
తేజస్సునుజూచి సత్కులసంజాతుఁడనియు మహావిద్వాంసుఁ
డనియుఁ దలంపకతీరదు. లేదా యీతఁడు పూర్వజన్మ
మున నుత్తమకులమునఁబుట్టిన యొక మహనీయుఁడై శాప
వశమున నిట్టిస్థితికివచ్చి యుండును ఆ పూర్వవాసనయే వీని
నిట్లు పల్కించుచుండవలెను. ఏది యెట్లున్నను వీనిలో
మహత్త్వమున్నట్లు తోఁచుచున్నది. కాళికాదర్శన మహిమ
వలన నాకు శుభము చేకూరవచ్చును. (అని యాచమ
నము సేయించి—మహాకాళీమందిరము నుద్దేశించి) నాథా!
యింక దేవాలయములోనికిఁ బోవుదమా?

కాళి—నీవు బలేదానివలె వున్నావు. నిన్నుచూస్తే నాకు సంబరమ
వుతుంది. నీవు యెట్లాచెప్తే నేనట్లా వింటా. ఇదంతా యెన్నోరో
జులకింద నేమరిచిపోయాను ఈనీళ్ళు తాగటం యిన్నాళ్ళనువ్వు
జ్ఞాపకంచేశావు. పొద్దున్నే, మధ్యాన్నం సందేళ యిట్లాగే
నీళ్ళుతాగుతూ దేవుణ్ణి మొక్కేవాణ్ణి. యిప్పుడు యిన్నాళ్ళ
నీమూలంగా జ్ఞాపకంవచ్చింది. నీవు చాలా మంచిదానవు.
రా! పోదాము రా!

స్థలము—కాళీ దేవాలయము.

[విద్యాధరి కాళుఁడు ప్రవేశింతురు.]

విద్యాధరి—

సీ॥ శ్రీమహాకాళి యా ♦ శ్రిత భక్తజనపాళి
కల్హారపాణి శం ♦ కరుని రాణి

శ్యామలా[illegible] [illegible] మనోజ్ఞ
[illegible] [illegible]
అంబా! [illegible] [illegible]
[illegible] ప్రవాము
శక్తిస్వరూపిణీ [illegible]
[illegible] [illegible] శైలతనయ

గీ. నాథునో [illegible] [illegible]
సకలభువనైక [illegible] [illegible]
దనయు[illegible] [illegible] [illegible]దాయి
యంజలిఘటించెదు సా [illegible] ష్టాంగముగ.

(ఆలోచించు) ఓహో! ఇది [illegible] [illegible]కుటం జేసి, కాళి సంచారమునకుం బోయి యుండివచ్చును. ఆమె వచ్చులోపల నతనికింకం గొన్ని విషయములం దెల్పెదను. (కాళునిజూచి) ప్రాణేశ్వరా! కాళి యింకను గొంచముసేపటికిం గాని రాదు. ఈలోపల మీరు దేవాలయములోనికేగి తలుపులను బిగించుకొని నేం జెప్పిన మంత్రమును జపించుచుండుడు. ఆమె వచ్చి తలుపు తీయుమన్నచో నన్ను విద్యా[illegible]సిగం జేసినచోం దలుపుం దెఱచెదని చెప్పుము. అప్పుడామె మీకు విద్యావరము నొసంగితినని చెప్పినమీదటం దలుపు తెఱవనగును.

కాళ—అట్టాగే సేత్తాగాని ఆ కాళమ్మకు అన్ని దెలువచ్చా?

విద్యాధరి—ఆమె విద్యాస్వరూపిణి. ఆమెకు రాని విద్యయే లేదు. ఇంక మీరు లోపలికిం బోయి తలుపు భద్రముగా వేసికొనుడు. (ఆత్మ) ఆవలకుబోయి నేనును దేవిని ధ్యానించుచుండెదను.

(అని పోవును)

కాళ—ఊం! అట్టాగే. ఇదిగో యిప్పుడేబోయి తలుపు బిడాయిస్తా చూడు! (ఆత్మలో) ఆ మంతరమ్మ్య సేతిలో సిక్కితే వాళ్ళు

వానేటట్టుగా కొట్టేడు- ఈపుణ్ణాత్తుగాలు సేతికిసిక్కినా అట్టాగే సేత్తే మెల్లగా తప్పించుకున్నానుగందా అనుకుండా- ఇంక కాళి వత్తుందట- అదేమికాళ్లో, గాలో, నాగాశారం వచ్చిందే- ఏమున్నాకాని లోపల కెళ్ళి తలుపు బిడాయించుకు కూకుంటా. ఆ కాళమ్మోరు లోపలుందా యేంటి ? కాళమ్మారో ! కాళమ్మారో ! (యని కేక వేశి) లేదు- యేడకోపోయిుంది- (అని లోపలికిఁబోయి తలుపు వేసికొని కూర్చుండును.)

[కాళికాదేవి ప్రవేశించును]

కాళి—ఇదేమి! వాకిలిమూసియున్నది. (తలుపుకొట్టి) ఎవరులోపల?

కాళ—నేనే! కాళమ్మోరూ.

కాళి—నీపేరేమి?

కాళ—కాళ.

కాళి—తలుపు తెఱువుము.

కాళ—తెరవడానికీలులేదు.

కాళి—ఎందువల్ల?

కాళ—ఇదుగో, సూడు! నేనుసెప్పినట్టుగా నీవుసేత్తే తలుపుతీత్తా.

కాళి—(యోజించి. తవలో) ఈతని వృత్తాంతమంతయు గోచరమైనది. (ప్రకాశముగా) ఓయీ! అట్టులనే చేసెదను. ఏమి చెప్పెదవో చెప్పుము,

కాళ—యేంటంటే నీకు బలిద్దెలొచ్చుంట. నువ్వు మావూళ్ళో వున్న మారమ్మకంట సాలా గొప్పదానవంట. కామట్టించి యీచ్చనంలో యిద్దెలు, శాత్తరాలు, పురాండాలు, కైత్తాలు, అన్నీ నాకొచ్చేటట్టు శేశావంటే తలుపుతీత్తా, లేకపోతే లేదు.

కాళి—అలాగే కానిమ్ము! తలుపుతీయుము,

కాళ—అదెంతా పని [illegible]. తలుపుతీసింతరువాత పో! పో! అంటే సనేసెయ్యాలి, ముందునాకు యిద్దెలన్నీ వచ్చేట్టు సెయ్యి.

కాళి—(నవ్వుచు) ఓయీ! నీముఖమే చూడనిదే నీకు విద్య వచ్చునట్లు నేనెట్లు సేయుదును?

కాళ—యెట్టాగైన్నా సెయ్యి నాకేం. నాకల్లా యిద్దెలన్నీ యిాచ్చనంలో వచ్చేట్టు సేత్తేనేకాని తలుపుతీయను.

కాళి—అట్లైనచో నీవాకిలిసందునుండి నీనాలుకను బయటికిఁజాపుము, దానిమీఁద బీజాక్షరములను వ్రాసెదను. అప్పుడు నీవు సకల విద్యావిశారదుఁడ వయ్యెదవు.

కాళ—మఱి ఆమాట యిందాక నే సెప్తే కాదంటానూ, (అని నాలుకను జాచును)

కాళి—(బీజాక్షరములను గాళుని నాలుకమీఁద వ్రాసి) ఓయీ! నీనాలుకమీఁద నమృతబీజాక్షరములను వ్రాసితిని. నీవుసకల విద్యావిశారదుఁడవైతివి, ఇంకఁ దలుపు తెఱువుము.

కాళ—(వాకిలి తెఱచికొనివచ్చి కాళికి నమస్కరించుచు)

శ్లో॥ మాణిక్యవీణా ముసలాలయంతీం
మదాలసాం మంజుల వాగ్విలాసాం
మాహేంద్రనీలద్యుతి కోమలాంగీం
మాతంగకన్యాం మనసాస్మరామి॥ 1.

శ్లో॥ చతుర్భుజే చంద్రకళావతంసే
కుచోన్నతే కుంకుమరాగశోణే
పుండ్రేక్షుపాశాంకుశ పుష్పబాణ
హస్తే నమస్తే జగదేకమాతః॥ 2.

శ్లో॥ మాతా మరకతశ్యామా
మాతంగీ మధుశాలినీ
కుర్యాత్కటాక్షం కల్యాణి
కదంబ వనవాసినీ ॥ 3.

శ్లో॥ జయ మాతంగ తనయే
జయ నీలోత్పల ద్యుతే
జయ సంగీత రసికే
జయ లీలాశుకప్రియే ॥ ౪.

దండకము

జయ జననీ, సుధాసముద్రాంత హృద్యన్మణి ద్వీపసంరూఢ బిల్వాటవీ
మధ్యకల్పద్రుమాకల్ప కాదంబ కాంతార వాసప్రియే, కృత్తివాసప్రియే
సాదరారబ్ధసంగీతసంభావనా సంభ్రమాలోల నీపస్రగాబద్ధ చూలీసనాథ
త్రికే సానుమత్పుత్రికే శేఖరీభూత శీతాంశు రేఖా మయూఖావళీ బద్ధ
సుస్నిగ్ధ నీలాలకశ్రేణి శృంగారితే, లోకసంభావితే, కామలీలాధను
స్సన్నిభ భ్రూలతా పుష్పసందోహ సందేహకృల్లోచనా గోరోచనా పంక కేళీల
లామాభిరామే సురామే, రమే ప్రోల్లసద్వాలికా మౌక్తికశ్రేణికా
చంద్రికా మండలోద్భాసి గండస్థలన్యస్త కస్తూరికాపత్ర రేఖా సము
ద్భూత సౌరభ్య సంభ్రాంత భృంగాంగనాగీత సాంద్రీభవన్మంత్ర
తంత్రీస్వరే, భాస్వరే, వల్లకీవాదన ప్రక్రియాలోల తాళీదళాబద్ధ
తాటంకభూషా విశేషాన్వితే, సిద్ధసమ్మానితే, దివ్యహాలామదోద్వేల
హేలాలసచ్చక్షురాందోళన శ్రీసమాక్షిప్త కర్ణైక నీలోత్పలే, పూరి
తాశేష లోకాభివాంఛాఫలే, స్వేదబిందూల్ల సత్ఫాలలావణ్యనిష్యం
దసందోహ సందేహకృన్నాసికా మౌక్తికే, సర్వమంత్రాత్మికే. కుంద
మందస్మితోదార వక్త్రస్ఫురత్పూర, కర్పూర తాంబూల ఖండో
త్కరే, శ్రీకరే, కుందపుష్పద్యుతి స్నిగ్ధదంతావళీ నిర్మలాలోల
కల్లోలసమ్మేళన స్మేరశోణాధరే, చారువీణాధరే, సులలిత నవయౌ
వనారంభ చంద్రోదయోద్వేల లావణ్య దుగ్ధార్ణవావిర్భవత్కంబు
బింబోక భృత్కంధరే, మంథరే, బంధురచ్ఛన్న వీరాది భూషా
సముద్యోతమానా నవద్యాంగశోభే, శుభే రత్నకేయూరరశ్మిచ్ఛటా

పల్లవప్రోల్లసద్గోరతారాజితే, యోగిభిః పూజితే, విశ్వదిఙ్మండల
వ్యాప్త మాణిక్యతేజస్స్ఫురత్కంకణాలంకృతే, సాధుభిస్సత్కృతే,
వాసరారంభ వేళా సముజ్జృంభ మాణారవింద ప్రతిచ్ఛన్న పాణి
ద్వయే, సంతతోద్యద్దయే, దివ్యరత్నోర్మికా దీధితిస్తోమ సంధ్యాయ
మానాంగుళీ పల్లవోద్యన్నఖేందు ప్రభామండలే, ప్రోల్లసత్కుండలే,
తారకారాజి నీకాశ హారావళిస్మేర చారుస్తనాభోగ భారానమన్మధ్య
వల్లీ వళిచ్ఛేదవీచీ సముల్లాససందర్శితాకార సౌందర్య రత్నాకరే,
శ్రీకరే హేమకుంభోపమోత్తుంగ వక్షోజ భారావనమ్రే. త్రిలోకా
వనమ్రే, లసద్వృత్త గంభీర నాభీ సరస్తీర శైవాల శంకాకర శ్యామరో
మావళీ భూషణే, మంజుసంభాషణే, చారుశింజత్కటీసూత్ర నిర్భర్త్సి
తానంగ లీలా ధనుశ్శింజినీ డంబరే. దివ్యరత్నాంబరే పద్మరాగోల్ల
సన్మేఖలా భాస్వరశ్రోణి శోభాజితస్వర్ణ భూభృత్తలే. చంద్రికాశీతలే,
వికసిత నవకింశుకాతామ్ర దివ్యాంశుకచ్ఛన్న చారూరుశోభా పరా
భూత సింధూరశోణాయమానేంద్ర మాతంగ హస్తార్గళే, శ్యామలే,
కోమలస్నిగ్ధ నీలోత్పలోత్పాదితానంగ తూణీర శంకాకరోద్దామ జం
ఘాలతే, చారులీలాగతే, నమ్రదిక్పాలసీమంతినీ కుంతలస్నిగ్ధ నీల
ప్రభాపుంజసంజాత దూర్వాంకురాశంక సారంగసంయోగ రింఖ
న్నఖేందూజ్జ్వలే, ప్రోజ్జ్వలే, దేవ దేవేశ, దైత్యేశ, యక్షేశ,
భూతేశ, వాగీశ, కోణేశ, వాయ్వగ్ని కోటీరమాణిక్య సంఘృష్ట
బాలాతపోద్దామలాక్షారసారుణ్యలక్ష్మీగృహీతాంఘ్రి పద్మద్వయే,
అద్వయేసురుచిరనవరత్న పీఠస్థితే, సుస్థితే, శంఖపద్మద్వయోపాశ్రితే,
ఆశ్రితే, దేవిదుర్గావటుక్షేత్ర పాలైర్యుతే, మత్తమాతంగకన్యా
సమూహాన్వితే, భైరవైరష్టభిర్వేష్టితే, దేవివామాదిభిస్సంశ్రితే,
లక్ష్మ్యాది శక్త్యష్టకాసేవితే, భైరవీసంవృతే. పంచబాణేన రత్యా చ
సంభావితే, ప్రీతిశక్త్యా వసంతేన చానందితే భక్తిభాజాం పరం శ్రే

యసే కల్పసే, ఛందసామోజసే భ్రాజసే, యోగినాం మానసే, ధ్యాయసే, గీతవిద్యానుయోగాతితృష్ణేన కృష్ణేన సంపూజ్యసే, భక్తిమచ్చేతసా వేధసాస్తూయసే, విశ్వహృద్యేన గద్యేన పద్యేన వాద్యేన విద్యాధరైర్గీయసే. యక్షగంధర్వసిద్ధాంగనా, మండలైర్మండితే, సర్వసౌభాగ్య వాంఛావతీభి ర్వధూభిస్సురాణాం సమారాధ్యసే. సర్వవిద్యా విశేషాత్మకం చాటుగాథా సముచ్చారణం కంఠమూలోల్లసద్వర్ణ రేఖాన్వితం కోమలం శ్యామలోదార పక్షద్వయం తుండశోభాతి దూరీభవత్కింశుకాభం, శుకం లాలయంతీ మివక్రీడసే, పాణిపద్మద్వయేనా పరేణాక్షమాలా మణిస్ఫాటికం చేతసో సత్వజ్ఞాన సారాత్మికం పుస్తకం బిభ్రతీ యేన సంచింత్యసే వక్త్రాంతరాద్గద్య పద్యాత్మికా భారతీనిస్సరేత్, యేన వా యావకాభాకృతిర్భావ్యసే, సోపిలక్ష్మీ సహస్రైః పరిక్రీడతే, కింనసిద్ధ్యే ద్వపు శ్శ్యామలం కోమలం చారు చంద్రావ చూడాన్వితం ధ్యాయతః, స్తస్యలీలా సరోవారిధి, స్తస్య కేళీవనం నందనం, తస్య భద్రాసనం భూతలం, తస్యగీర్దేవతా కింకరీ తస్యవాచాకరీ శ్రీస్స్వయం సర్వయంత్రాత్మికే, సర్వతంత్రాత్మికే, సర్వముద్రాత్మికే, సర్వశక్త్యాత్మికే, సర్వవర్ణాత్మికే, సర్వరూపే జగన్మాతృకే, హేజగన్మాతృకే, పాహిమాం, పాహిమాం పాహిమాం, పాహి॥

కాళి—ఓయీ! నీభక్తికి మెచ్చితిని. పూర్వము నీవు మహావిద్వాంసుండవు. అగర్వమున గురువును దిరస్కరించి నాతనిచే బొందిన శాపవశంబున ఇట్లింతవరకు గ్రామ్యజనులలో దిరుగుచు వికటమూర్ఖుండవై బ్రాహ్మణకర్మములను విడచి శూద్రుని వలె జీవించుచున్నాడవు. తుదకాగురుడవు నీయెడ గరుణించి నీ ధర్మపత్నియగు విద్యాధరి మూలమున నీకు శాపవిమోచన కల్గునట్లనుగ్రహించెను. (కన్నులు మూయుచు) ఇప్పుడు

నీవు నీపూర్వవృత్తాంతమును జ్ఞాపకముం జేసికొనినచో నీకు విశదమగును. శాపగ్రస్తుండ వగుటచేఁ గర్మభ్రష్టుడం వైన దోషము నీకుఁగల్గను. ఇకముందు నీవుసద్బ్రాహ్మణుడవై కాళిదాస మహాకవియను పేరుతో జగద్విఖ్యాతిగడించి సుఖపడెదవు. ఇక నీయిష్టార్థ మేదేనియున్నచోఁ గోరుకొనుము.

కాళిదా—తల్లీ!

చ. నతులొనరించి నీగుణగ ♦ ణ స్తవముల్ దలపోయునన్ను స
త్కృతునొనరించి వాగ్విభవ ♦ ధీబలశేముషిగల్గఁజేసి మ
త్కృతులు జగత్ప్రశస్తి వహి♦యింపఁగఁజేసి బరొంచుయోగ్యతన్
సతతము నిల్పుమీ సకల ♦ శాస్త్రకదంబరో! కాళికాంబరో.

జననీ! నీకృపాకటాక్షమున నా పూర్వవృత్తాంతమెల్ల జ్ఞప్తికివచ్చెను. నేను గురుదూషణకుఁ దగినఫల మనుభవించి నీమూలమున ధన్యుఁడనైతిని. తల్లీ! నిన్నెప్పుడు తలఁచుకొనిన నప్పుడు నీదివ్యదర్శనమొసంగి నన్నుఁగాపాడవలయునని కోరుచున్నాను.

కాళి—ఓయీ! కాళిదాసా! నీయిష్టార్థము నెఱవేఱుఁగాక. (అని యదృశ్యమగును)

కాళిదా—తల్లీ! నమస్కారము. (తిరిగి) అదిగో విద్యాధరి యీవైపుకే వచ్చుచున్నది. ఆమెనుగలిసికొనియెద [ముందునకుఁబోవును విద్యాధరి- యాలోచించుచుఁ బ్రవేశించును]

విద్యాధరి—నాభర్త కాళికాలయములోనికి వెళ్ళినమీఁద దేవిదర్శనమగువఱకు నక్కడనేయుండి యామెయనుగ్రహమును బడసెనో లేక చపలచిత్తుఁడై యెక్కడికేని వెడలిపోయెనోచూచెదను. (అని ముందునకు వచ్చును - కాళిదాసుఁడు ప్రవేశించి నమస్కరింపఁబోవఁగా విద్యాధరి వెనుకంజవేయును)

కాళిదా—

ఉ. పూతచరిత్ర! నీపదముల ♦ [illegible] చే. గ [illegible] స్వస్థ
స్త్రీ[illegible] కాళికాదేవి ♦ పితృ[illegible]బ్బె [illegible] త్ర సం
భూతియు వచ్చె నీదు బలి ♦ [illegible] తీర్చఁగా
నాతని మేలు కృతజ్ఞత ని ♦ నా పరిపూర్ణ కృపాకటాక్షణీ.

మహానుభావా! నీయడుగులే నాకిప్పుడు [illegible] మోచ
నమై [illegible] కాళికామహి[illegible] గొల్లు [illegible] తోలు
తట బ్రాహ్మణత్వమబ్బె— [illegible] కేనెంతయో
కృతజ్ఞుఁడను.

విద్యాధరి—(ఆశ్చర్యసంతోషములతో) ప్రాణనాథా! నేనిప్పుడు
ధన్యాత్మురాలనైతిని. నాక [illegible] మును నీను నిజవేద్యనందు
లకు మాకృతజ్ఞత [illegible]ల ? మనలఁ [illegible] ననుగ్రహించి యుద్ధ
రించిన [illegible] కాళిక [illegible] కృతజ్ఞులమైయుండి
నిత్యసేవల నొనర్పవలయును.

కాళిదా— కావచ్చును ఇంక [illegible] సెలవొసంగఁగోరుచున్నాను

విద్యాధరి—

సీ. మోహాంధకారంబు ♦ ముసిరి మనుఁడ
సెలవింకనీకుఁ గా ♦ వలయునొక్కొ!
విద్యావివేక ప్ర ♦ వీణత వహియింప
సెలవింకనీకుఁ గా ♦ వలయునొక్కొ!
పరమపావనమైన ♦ బ్రాహ్మణత్వముఁ జెంద
సెలవింకనీకుఁ గా ♦ వలయునొక్కొ!
అనుపమానంబు ♦ నమృతవాక్కు ఘటింప
సెలవింకనీకుఁ గా ♦ వలయునొక్కొ!

గీ. మద్భృదయ సరసిజ నభో ♦ మణివిగాక
నిరుపమాకాం! యెడ్డెమా ♦ నిసివెసివు ?

క్షణమునిల్వఁగఁజాల నన్ ♦ గౌఁగలింప
సెలవొసంగితిరమ్మ నా ♦ జీవితేశ !.

కాళిదా—విదుషీమణీ! నీకౌఁగలింపునకుఁగాదు. పోయివచ్చుటకు సెలవడిగితిని.

విద్యాధరి—అదేమట్లనెదరు ? ఎచ్చటికేఁబోయెదరు ?

కాళిదా—నాయిష్టమువచ్చిన చోటికిఁ బోవుటకు. నే నిక్కడనుండి యేమిప్రయోజనము ?

విద్యాధరి—నాథా! అర్థాంగినగు నన్ను విడచి యిష్టమువచ్చిన చోటికిఁ బోవుటయున నేమి ? ధర్మపత్నియొక్క ప్రార్థన నెఱవేర్చు ప్రయోజనముకాదా ? కావున

ఉ. ఎంచఁగరాని ప్రేమముక ♦ యించెను నేఁడిటులెల్ల విద్యలన్
మించినవాఁడవౌటఁ బస ♦ మించిన రూపసివౌట నిన్ను గా
మించి వరించు నన్నిపుడ ♦ మేము కృపామతిఁ గౌగలింపమిన్
బంచశరాగ్ని కీలలకు ♦ భస్మముగానొకొ జీవితేశ్వరా?.

మనోహరా! నీవంటి కళావిశారదుని వివాహమాడవలయు నను నాసంకల్పము నేఁటికి నెఱవేఱె నేను ధన్యురాలనైతిని-నాయప రాధముల మన్నించి నన్ను గాపాడవలెను.

కాళిదా—

తే. తలప మంత్రప్రదాత్రియుఁ ♦ దల్లియగుటఁ
దనయుఁడను నేను నీవు నా ♦ తల్లివగుదు !
కాన నేతాదృశపువాంఛ ♦ మానివైచి
యఖిల దేశాటనమొనర్ప ♦ నాజ్ఞయిమ్మ!.

విద్యాధరి—(చేయిపట్టుకొని) నీకుఁదల్లి మహాకాళిగాని నేనుగాను.

కాళిదా—(చేయి విడిపించుకొని) భవదుపదిష్ట మంత్ర ప్రభావంబు ననే కాళి సాక్షాత్కరించినది. గావున నీవును దల్లివే.

విద్యాధరి—(దెప్పులు మూసికొని) నాథా! ఏల యిట్లు మాటాడెదరు
చెట్టఁబట్టిన ధర్మపత్నిని నీ విధమున దుఃఖపెట్టుట న్యాయమా

కాళిదా—నీవు వరించినవాఁడు ధర్మజ్ఞుఁడా?

విద్యాధరి—నేను వరించినది మిమ్మే కదా.

కాళిదా—నీవు వరించినది పామరజనుఁడగు గొల్లవానిని. నేఁ గాళిదాసుఁడను.

విద్యాధరి—ఆగొల్లయే మీరు గదా?

కాళిదాసు—నా గొల్లజన్మము నీ మూలమునను నివారణమైనది. అందువల్ల నిప్పుడు నేను గొల్లవాఁడనుగాను, బ్రాహ్మణుఁడను.

విద్యాధరి—సత్యమే! స్థితిమాత్రము మాఱినదిగాని వ్యక్తిమాఱలేదుగదా?

కాళిదా—శాపగ్రస్తుఁడై పామరులలోఁ జేరి కర్మభ్రష్టుఁడై మాన్యుఁడై యున్నవానిని వరించిన తరుణి బ్రాహ్మణుఁడనైన నన్నుఁ గోరఁదగునా? మఱియు నొకవేళ నా నిజజన్మమును దొలఁగించి మహాకాళి యనుగ్రహపాత్రునిగాఁ జేసి నాకు విద్యాప్రదానముఁ జేసిన నిన్ను నేను భార్యగా భావింపఁదగునా!

విద్యాధరి—మనోహరా! మీకుఁ జేసిన యుపకారము మహాపకారముగా మాఱినదే! భర్త యసమర్థుఁడైన వానికి హితముఁ బోధించి యేలుకొనుట స్త్రీలకు ధర్మముగదా! కావున నన్ను విడనాడఁగూఁడదు లేనిచో ధర్మపత్నిని త్యజించిన పాపము మీకుఁ దగులదా?

కాళిదా—ఈజన్మమున నేను నిన్ను వరింపను లేను త్యజింపను లేదు.

విద్యాధరి—నాథా! యేల యిట్లనెదరు?

సీ. భూసుర వంశోద్దీపక!
గ్రాసం బెట్టకుము నన్నుఁ ♦ గరుణాళువవై

దాసిఁగ నేలుకొనంగదె
భాసురగుణసదన! రూప ♦ వంచితమదనా!.

(అని కాళ్లపైఁబడును)

కాళిదా— ఇకనన్ను నిర్బంధింపకుము. నేను వెడలిపోయెదను. (అని నిష్క్రమించును)

విద్యాధరి— హా! ప్రాణేశ్వరా! ప్రాణేశ్వరా! నన్ను విడచి పోయెదరా! న్యాయమా! అయ్యో! అయ్యో! ఛీ! యింక నా బ్రతుకెందులకు? (అని మూర్ఛిల్లును. కొంతసేపటికి లేచి) హా! జగజ్జననీ! కాళీ! ఇకముందు నాగతియేమి? నీవుచూపిన యనుగ్రహమే నాకనర్థకారిగాఁ బరిణమించినది. లోకైకవిద్యాధరియగు విద్యాధరికిఁ దలవంపు ఘటిల్లునట్లు చేసితివనుకొంటిని. కాని మంత్రి కుతంత్రములచే నాకుఁ గావించిన మహాపరాభవమునకుఁ దగిన పరాభవమె మంత్రికిఁ గల్గునట్లు నానాథుని నీమహాప్రసాదమున విద్యాసనాథుని జేసితివి కాని యేమిలాభము! చివరకు ముల్లుదీసి కొఱ్ఱడిచినట్లయ్యెను. అయ్యో! అయ్యో! బహు ప్రయాసముచే లభించిన నాప్రాణకాంతుఁడు నన్నుఁబాసిపోయినచో నింక నేనీ ప్రాణములనెట్లు నిల్పుదును? నా సుఖదుఃఖములకుఁ గారణభూతురాలగు నామహాకాళి పాదకమలముల యందే, నాప్రాణముల విడచెదను. (అని గుప్తఖడ్గమును దీసికొని) ఓ జననీ! మహాకాళీ! నాభర్త తిరిగివచ్చి నాకుఁ బరిష్వంగసుఖమొసంగి నన్నేలుకొనునట్లు చేయవేని నీ పాదకమలములకు నాప్రాణము లర్పించి నీలోఁ జేరుచున్నాను, (అని పొడుచుకొనఁ బోవఁగా)

(తెరలో)

కాళి—విద్యాధరీ! నిలు నిలుము. సాహసము వలదు. నీకు శుభము కాఁగలదు. నీపతి నీకు ధారానగరమున లభింపఁగలఁడు. నీవు వేషాంతరమున నచటికిఁబోయి యతనిని బొందు ప్రయత్నమును జేయుము. అతఁడు నిన్నుఁ జేపట్టువఱకును నిన్ను గుర్తింపకుండునటుల వరమిచ్చితిని.


విద్యా—హాతల్లీ! మహాప్రసాదము. నీ వాక్యములమృతోపమానములు. నీయాజ్ఞాప్రకారము పురుషవేషమున ధారానగరమునకుఁబోయి నాభర్త యనుగ్రహమును బడయఁ బ్రయత్నించెదను.

(అని నిష్క్రమించును)

(తెరపడును)



మహాకవి కాళిదాస



చతుర్థాంకము

1 వ రంగము

[ధారానగరములో నాస్థాన ద్వారమునఁ గాళిదాసుఁ డాస్థాన కవియగు నేకసంధాగ్రాహితో మాటాడుచుండును]

కాళి—అయ్యా! రాజదర్శనార్థమై వచ్చితిని. లోనికిఁ బోనిచ్చెదరా?

ఏకసంధాగ్రాహి—మీ రెవరు? ఎందునిమిత్తమై రాజుగారిని దర్శింపఁ గోరుచున్నారు?

కాళి—అయ్యా! నేను గాశ్మీరదేశ వాసుఁడను. బీదబ్రాహ్మణుఁడను. కుమార్తె వివాహము నిమిత్తమై మీ రాజుగారిని యాచింప వచ్చితిని.

ఏక—మా రాజు కవులకుఁగాని తదన్యులకు దర్శన మొసంగఁడే?

కాళి—అయ్యా! మీదయ యుండవలయును గాని కవినైన నేమి? కాకున్న నేమి? యెవరో గొప్పకవియఁట. అతఁడు కొలఁది దినములనుండి రాజదర్శనార్థమై యీపురంబునం దున్నను, రాజదర్శనము కాలేదఁట.

ఏక—ఆతనిని దామెక్కడఁ జూచినారు?

కాళిదా—ఈ యూరిలో సత్త్రమున నున్నాఁడు. నేనుగూడ నా సత్త్రముననే దిగియున్నాను. ఆతఁడు తనవృత్తాంతమును

దెల్పి, నిన్నెవ్వరు రానిత్తురయ్యా యనఁగ నాయదృష్టమెట్లు న్నదో కానిమ్మని గొంపెడాసతో వచ్చితిని.

ఏక—అవును! మహాకవులను మాత్రమే రాజదర్శనార్హులఁ బంపెదము. సామాన్యకవుల నిటనున్న ఏకసంధాగ్రాహి నగు నేనును, ద్విసంధాగ్రాహియగు నా పుత్రుఁడును బరీక్షఁ జేసి తగిన బహుమతుల నొసంగి పంపెదము. అట్లు నీవు పూర్వకవుల శ్లోకములను దబ్బిరాఁ జెప్పుటచే నాపనికి రాజదర్శనము కలుగ లేదు. క్రొత్తగాఁ గవిత్వము గాకున్నచో రాజదర్శనము లభింపదు.

కాళిదా—అయ్యా! నేనును మహాకవిని గాకపోయినను నేదో కొద్దిగాఁ గవిత్వముఁ జెప్పఁగలను. మీ చిత్తము ప్రసన్నము కొఱకై నేనుగాలేను. నాపై దయయుంచి రాజదర్శనముఁ జేయించినచో మీకుఁ బుణ్యముండును,

ఏక—నీవు కవివైనచో నొకశ్లోకమును జెప్పుము చూతము.

కాళిదా—అయ్యా! నాకవిత్వమంత పరీక్షింపఁదగినది గాదు. ఏదో మీరలడుగుచున్నారుగాన జెప్పెదవినుఁడు.

శ్లో. అస్తివద్బకవధ్వేన । చల్లవద్వల్లకచ్ఛవత్
రాజతే భోజతే కీర్తిః । పునస్సన్యాసి దంతవత్.

ఏక—(తనలో) ఈతఁడు వట్టియూర్ఖుఁడు. కానిచో నిట్టి హీనోపమలు నాంధ్రశబ్దముల చేరికయునుగల శ్లోకముఁ జెప్పునా? రాజుచే వీనికిఁ బరాభవముతప్పదు. కవులను బిలుచుకొని రాలేదని మమ్ముఁ బలుమాఱు దూఱుచున్న రాజు వీనిని గాంచె నేని యింకమాటాడఁడు. కావున వీనిని రాజునొద్దకుఁ బంపెను. (ప్రకాశముగా) అయ్యా! మీ యదృష్ట మెట్లున్నదో! లోపలికిఁబొండు.

(నిష్క్రమింతురు)

౨వ రంగము.

(భోజరాజు కవుల సముక్షమున సింహాసనమందుండును.)

కాళిదా——(రాజునుజూచి)

శ్లో. మహారాజ శ్రీమన్ జగతియశసా తే ధవళితే
పయఃపారావారం పరమపురుషోయం మృగయతే
కపర్దీ కైలాసం కరివరమభౌమం కులిశభృత్
కళానాథం రాహుః కమలభవనో హంసమధునా.

భోజ——(ఆశ్చర్యసూచకముగ బ్రక్కకుం దిరుగును)

కాళిదా——ఓహో!

శ్లో. విద్వద్రాజశిఖామణే! తులయితుం ధాతా త్వదీయం యశః
కైలాసంచ నిరీక్ష్య తత్రలఘుతాం నిక్షిప్తవాన్ పూర్తయే
ఉక్షాణం తదుపర్యుమాసహచరం తన్మూర్ధ్ని గంగాజలం
తస్యాగ్రే ఫణిపుంగవం తదుపరి స్ఫారం సుధాదీధితిం.

భోజ——(వేఱొకప్రక్కకుం దిరుగును)

కాళిదా——ఆహా!

శ్లో. నీరక్షీరే గృహీత్వా నిఖిలఖగతతీర్యాతి నాళీకజన్మా
తక్రం ధృత్వాతు సర్వానటతి జలనిధీం శ్చక్రపాణిర్ముకుందః
సర్వానుత్తుంగ శైలాన్ దహతి పశుపతిః ఫాలనేత్రేణపశ్యన్
వ్యాప్తాత్వత్కీర్తి కాంతా త్రిజగతి నృప భోజరాజక్షితీంద్రః

భోజ——(మఱొకప్రక్కకుం దిరుగును)

కాళి——

శ్లో. స్వర్గాద్గోపాల! కుత్రవ్రజసి? సురముసే! భూతలేకామధేనో
ర్వత్సస్యానేతు కామ స్తృణచయ మధునాముగ్ధదుగ్ధం నతస్యాః?
శ్రుత్వా, శ్రీభోజరాజ ప్రచురవితరణం వ్రీడశుష్కస్తనీ సా
వ్యర్థోహిస్యాత్ప్రయాస స్తదపి, తదరిభిశ్చర్వితం సర్వముర్వ్యాం.

భోజ—(సింహాసనమునుండి లేచి) మహాత్మా! నమస్కారము.

కం. భారతి కావ్యామృతఫల
సారంబెఱుఁగంగ సర్వ ♦ సామాన్యంబే
యారయ సత్కవియొకనికి
ధారుణినిను బోలునట్టి ♦ ధన్యునికివినా.

మహానుభావా! నీ యమృత కవితామాధుర్యమున కచ్చెరు వొంది పారవశ్యఁ డనైతిని. తాము సాక్షాత్సరస్వత్యవతారమై యుండవలయును గాని సామాన్య మానవునిఁగా దలంపను. దయచేసి తమ నామమునఁ గల పవిత్రాక్షరములఁ దెల్పి శ్రవణోత్సవము గావింప వేఁడుచున్నాను. మఱియు,

ఉ. శ్లోకచతుష్టయంబుఁ గడు ♦ చోద్యమిదంబులు గూర్చుచుంటచే
నాకమనీయ రాజ్యమును ♦ నాలుగు దిక్కులు సక్రమంబుగా
నీకెనొసంగినాఁడఁ గరు ♦ ణించి గ్రహించుము రత్నపీఠిపై
నోకవిసార్వభౌమ యిఁక ♦ నుండి సుఖంబుగ రాజ్యమేలుమా.

కాళి—బాగు! బాగు! రాజా యిది యేటి దానము. అపాత్రదానం బనుచితంబని కదా బుధులు నుడువుదురు. యతి కప్సరస పొందువలె బ్రాహ్మణునకు రాజ్య మెందులకు? షడ్రసోపేతంబుగ భోజనమిడుము. కనకమణిమయ వస్త్రవాహనంబు లొసంగి పూజించి సత్కృతుల రచింపఁ బురికొల్పుము. మఱియు,

మ. అనఘా! మీరలెఱుంగరే "సుకవితా ♦ యద్యస్తి రాజ్యేనకిం"
మ్మను నార్యోక్తిని గాన సత్కవి తపో ♦ ధ్యానైక నిష్ఠాత్ముఁడై
వినుతప్రాభవ శౌర్యధైర్య బలగాం ♦ భీర్య ప్రతాపాఢ్యులౌ
మనుజాధీశుల రాజ్యమేలఁగలఁ జే ♦ మాడ్కిన్ ధరాపాలకా.

ఇఁక నేనెవరనియా?

గీ. అఖిల జగములనేలు లో ॥ కైకజనని
కాళికాదేవి పాదపం ॥ కజయుగళంబు
నిత్యసంసేవన వ్రత ॥ నిరతిగల్గు
కాళిదాసుండ నేను భూ ॥ పాల చంద్ర.

భోజ—మహాత్మా! ధన్యాత్ముఁడను. మీరు వచించిన నాల్గుశ్లోకములకు నాల్గుదేశములు బహూకృతి చేయుటచే నేను సింహాసనమునఁ గూర్చుండుట కనర్హుఁడఁ గావున దానధిష్ఠింపను.

కాళి—రాజా! యిట్టిదానములు ముమ్మాటికిని నేను బరిగ్రహింపఁజాలను. నాయందు దేవశక్తిని గాంచి నీవీ రాజ్యమర్పించుచుంటివో యాశక్తిని లోకోపకారమునకై వినియోగించు పదవి నిమ్ము. ఇట్టిదియ నాజనని యాజ్ఞ యగుటచే నీయెడ కరుదెంచితిని.

భోజ—మంత్రీ! బుద్ధిసాగరా! యీమహనీయుఁడెంత చెప్పినను వినకున్నాఁడు. పరిత్యక్త రాజ్యము నెట్లు తిరిగి పరిగ్రహింతును?

బుద్ధి—రాజా! నాబుద్ధి కొకటి తోఁచుచున్నది. ఈ కవిసార్వభౌముని కశేషంబుగా ధనమొసంగి యీరాజ్యమును దిరిగి కొనినట్లు నీరాజ్యమును నీవు గ్రహింపుము.

భోజ—మంత్రీ! నీవు నిజముగా బుద్ధిసాగరుఁడవే. నీయూహయెంతయు బాగుగనున్నది. లోనికింబోయి ధనము గొనిరమ్ము.
(మంత్రిపోయి ద్రవ్యముతో వచ్చును)

భోజ—కవీంద్రమా! యీరాజ్యము నీకక్కర లేకున్నచో నేనొసంగు ద్రవ్యమున కారాజ్యము నాకిమ్ము.

కాళిదా—అటులనే కానిమ్ము. (అని ద్రవ్యమును బరిగ్రహించుచున్నాఁడు)

భోజు—(తిరిగి సింహాసనమునఁ గూర్చుండి) కాళిదాస మహాకవీ! నీవు కవిసార్వభౌముఁడవగుటచే నా యర్థాసనంబునఁగూ

ఇప్పుడే నా యాస్థాన కవిప్రముఖులకెల్ల శిరోభూషణమవై సుఖ ముండుము.

కాళిదా—సంతోషము. (సింహాసనముమీఁదఁ గూర్చుండును) (కవు లొకరి మొగ మొకరు చూచుకొందురు)

బాణ—(ఆశ్చర్యముగా) భగవతీ! [illegible] కనిపెట్ట లేని యున్న [illegible] యీ తని కెంతదశపట్టినది. ఔరా! [illegible] సంగతి సార్థకమైనది.

భోజ—కవీంద్రా! తామీపురంబునకు విచ్చేసి [illegible] యైనది.

కాళిదా—కొలఁది దినములైనది. [illegible] దినములు కవుల నేకులు వచ్చి తిరిగిపోవుచుండిరి. [illegible] మీ యాస్థానమందున్న యేకసంథాగ్రాహి ద్విసంథాగ్రాహి యను వారలు తమకుం జెలియని క్రొత్తకవు [illegible] వారు చెప్పిన శ్లోకములెల్లఁ దిరిగి చెప్పి యాశ్లోకములు [illegible] వని వారలఁ బంపుచున్నారు. ఈ కుతంత్రము నెల్ల నెఱింగి యాచనార్థమై వచ్చినట్లు వచ్చి చెప్పి నాకును గవిత్వమందు నందో కింత ప్రవేశము గలదని దేయొక సమస్యాశ్లోకమును జెప్పితిని. అప్పుడు వారు నన్ను లోనికి విడచిరి. నా సుజస్థితి యిది.

భోజ—కవిసార్వభౌమా! మావారి దోసములు నావిగా భావించి క్షమింప వేఁడుచున్నాఁడను. (తనలో) పరంజ్యోతి [illegible] తెలియఁజేసే నీపండితులిట్లు చేయుచున్నారు. వీరల దండింపవలయును.

ద్వారపాలకుడు—(ప్రవేశించి) దేవా! జయము జయము! ఒకానొకది పల్లెవాండ్రేదో యొక శిలాశాసనమును గొనివచ్చి తమదర్శనమునకై వేచియున్నారు.

భోజ—సశ్లోకమున లోనికిఁ గొనిరమ్ము.

సేవకుఁడు—చిత్తము. (అని పోయి పాఁచిపట్టియున్నతోఁ గూడియున్న యొకబండను జేతఁబుచ్చుకొనియున్న పల్లెవారలతోఁ బ్రవేశించును)

పల్లెవాండ్రు—(నమస్కరించుచు) బాబూ! నర్మదా నదిలో జాపలు పట్టుకొంటూంటె వలకి యీ రాయి సిక్కింది. యిదేంటో అని సూత్తే దాంమీన అచ్చరాలుండాయి. అందుకని మీకప్పగించాలని తెచ్చేం.

భోజ—చాలసంతోసము. (అని దాపునకు వచ్చి చూచి) "అయి ఖలు విషమః పురాకృతానాం భవతిహిజంతుషు కర్మణాం విపాకః" అని వ్రాయబడియున్నది. వైపరీత్యము తెలియకున్నది. ఇది యే గ్రంథములోఁ జెప్పినదియుఁ గూడఁ దెలియ లేదే?

బాణకవి—రాజా! పూర్వపురాజులు ధర్మబోధన కొఱకుఁ దమ రాజ్యములందెల్ల గిరిశిలాశాసనముల వ్రాయించి యక్కడక్కడ నాటించి యుంచుచుండిరట, ఇవి యందులో నొకటి గావచ్చును.

భవభూతి—అట్ల నేమోను, రామాయణమును రాతిమీఁద వ్రాసెనని యొక ప్రతీతికలదు. ఇది యందులోని భాగమైయుండవలెను.

భోజ—నిజము, రామాయణమేయై యుండవలెను. కావున నీయుత్తరార్ధశ్లోకమునకు సరియైన పూర్వార్ధమును, గవిహృదయము ననుసరించి, పూర్తి చేయుఁడు—చూతాము.

బాణకవి—శ్లో. క్వనుకుల మకళంక మాయతాక్ష్యాః

క్వచ రజనీచర సంగమాపవాదః

అయిఖలు విషమః పురాకృతానాం
భవతిహిజంతుషు కర్మణాం విపాకః.

భోజ—(ఆలోకించి) కాళికవీ! ఏమంటివి ? పవిత్ర కులములోఁబుట్టిన సీతాదేవి యెక్కడ? రాక్షసునితో నున్నదను నపవాద మెక్కడ? ఇదే జన్మాంతర కర్మ పరిపాకము యొక్క క్రౌర్య మనియేగదా! నీభావము. కాని సీతాదేవి రాక్షసునితో నున్నదను స్థలమున ధ్వనిదోషమున్నదిసుమా! పవిత్రు రాలగు సీతాదేవి విషయములో నీ ప్రయోగము యోగ్య ముగా లేదు. (భవభూతినిజూచి) భవభూతీ! నీవేమి చెప్పెదవు ?

భవభూతి—రాజా!

శ్లో. క్వజనక తనయా ? క్వరామజాయా ?
క్వచదశకంధర మందిరే నివాసః ?
అయిఖలు విషమః పురాకృతానాం
భవతిహిజంతుషు కర్మణాం విపాకః.

భోజ—భవభూతీ! ఇదియు నాకంత ప్రశస్తముగాఁ దోఁపలేదు ఏమనఁగా జనక మహారాజునకుఁ గూఁతురగుట యెక్కడ? రామునకుఁ బత్నియగుట యెక్కడ? అట్టిసీత రావణాసురుని యింటనుండుట యనఁగా నెట్టిది. ఇది జన్మాంతర ప్రారబ్ధ పరిపాకముసుమా యనియేకదా! నీ తలంపు. సీతాదేవి యశోకవనమునందుండెను గాని రావణునియింట నుండలేదు. (తనలో) కాళిదాసుఁడేమి చెప్పునో చూచెదను. (ప్రకాశ ముగా) కాళిదాసకవి చంద్రమా! యిందలి కవిహృదయ మును నీవు దెల్పుము చూతము.

కాళిదా—రాజా!

శ్లో. శివశిరసి, శిరాంసి యాని రేజు
ర్శివశివ! తాని లుఠంతి గృధ్రపాదైః
అయిఖలు విషమః పురాకృతానాం
భవతిహి జంతుషు కర్మణాం విపాకః.

భోజ—ఆఁ! ఇది తృప్తికరముగా నున్నట్లున్నది. ఏమంటివి? యే రావణుని తలలు సంధ్యా శివపూజాసమయమున శివుని తలపై నర్పింపఁబడి ప్రకాశమానముగా వెలింగెనో యా తలలు గ్రద్దల కాళ్ళక్రిందఁ ద్రొక్కుడువడి పొర్లాడుచున్నవి. అయ్యో! ఇదియేకదా జన్మాంతర పరిపాక మహిమయా! చక్కగా సరిపోయినది. కాని వారిద్దఱు జెప్పినభావము, నీభావమునకు విపరీతముగా నున్నది. ఇందు నిజమేదియో తేలవలెను.

బాణకవి—రాజేంద్రా! శిలమీఁదనున్న పాఁచిని శుభ్రముగా గీకించినచో శ్లోకముయొక్క పూర్వార్థము గోచరించును.

భోజ—అవును! అటులనే చేయింతము (సేవకుని దిక్కు) ఓరీ! ఈ ఱాతిని శుభ్రము చేసి తీసికొనిరండు.

సేవకుఁడు—చిత్తము! (అని ఱాతిని శుభ్రపరచి యిత్తురు)

భోజ—(ఱాతిని దేరిపాఱఁజూచి) ఆశ్చర్యము! కాళిదాస మహాకవీ! నీ ప్రతిభ యద్భుతముగా నున్నది. (బాణునిజూచి) బాణకవీ! యీ శిలమీఁది పూర్వార్థశ్లోకమును జదువుము!

బాణ—(శిలను జూచి)

శ్లో. శివశిరసి శిరాంసి యాని రేజు
ర్శివశివ! తాని లుఠంతి గృధ్రపాదైః.

ఈ మహనీయుఁడు చెప్పినటులనే యున్నది. ఈతఁడీ శ్లోకము నిదివఱ కెక్కడనేని వినియుండెనా? కాదు కాదు. ఈతఁడు తప్పక సరస్వతీ దేవ్యవతారమై యుండవలెను.

భవభూతి—నాకున్నచోఁ బూర్వకవిభావమును జూడగనే యతని మేని పొల్లుపోవకుండఁ జెప్పుట సాధ్యమా!

భోజ—మంత్రీ! కాళిదాస మహాకవి ప్రభృతులకు [illegible] చేయు నేర్పాటును జేయుము [illegible] కానందమును [illegible] వారిని బంపవేయుము.

మంత్రి—చిత్తము. (అని యొక కాగితముపై వ్రాసి) ఓరీ! మీరు దీనిని దీసికొని [illegible] దరు పొండు.

పల్లెవాండ్రు—చిత్తము బాబూ! (అని దానిని దీసికొని పోవుదురు)

సేవకుడు—రాజేంద్రా! జయము, జయము. ప్రయాగనుండి వైదికబ్రాహ్మణులు తమ దర్శనార్థము వేచియున్నారు. అనుజ్ఞయైనచోఁ గొనివచ్చెదను.

భోజ—వారలను లోనికిఁ బంపుము.

సేవకుడు—చిత్తము (అని పోయి బ్రాహ్మణులను బంపును)

భోజ—పూజ్యులకు నమస్కరించుచున్నాను. ఉపవిశింపుడు.

బ్రాహ్మ—కల్యాణమస్తు! (అని) "అణోరణీయాన్ మహతో మహీయాన్"

భోజ—ఆర్యులారా! ఇదేమి యిట్లారంభించిరి.

1. బ్రాహ్మణు—ఓహో! ఈయుపన్యాసము చెప్పు నప్పటికే రాజుగారికి విసుగుపుట్టినదే! కానిమ్ము.

2. బ్రాహ్మణు—("యజ్ఞోపవీతం. పరమం పవిత్రం."

భోజ—చాలు! చాలు! ఊరకుండుఁడు. (తనలో) వీరు కేవల వేదాభ్యాసజడులవలెఁ గాన్పించుచున్నారు. (ప్రకా) అయ్యా! మీ వేదపాండిత్యమును నేనడుగ లేదు. కవిత్వమునందేదేని పరిశ్రమ యున్నచోఁ దెల్పుడు.

బ్రాహ్మ—(ఆత్మ) సమిర్మాణ వేదమో యెఱుంగక కేవల
మేమాశ్రయించి యిన్నిన మనము దీనికేమి ప్రత్యుత్తర మొసంగ
వలెను. (ఊరకుండును)

భోజ—కవిత్వమెఱుంగని బ్రాహ్మణులకు నేనేమి బహుమతి యొసం
గలను ?

కాళిదా—(ప్రీతముసుఁగు దీసి తనలో) పాపము. దారిద్ర్యముతో వచ్చిన
యీ భూసురుల దౌర్భాగ్య మేమనుదు. (యోజించి) కాని
యిప్పు డొక చమత్కారము చేసెదను. (రాజునుజూచి)
రాజా! ఈ బ్రాహ్మణులు కవిత్వము జెప్పవలెనను యుద్దే
శ్యముతోడనే శ్లోకము యొక్క మొదటి పాదము నే యారం
భించినారు. అప్పుడు తాము 'చాలు జా' లని గద్దించుటచేఁ
జివర పాదమును గూడఁ జెప్ప యూరకుండిరి.

భోజ—మిత్రవరా! నీవును జమత్కారముగా మాటాడుచున్నట్లు
న్నదే! ఇవి వేదవాక్యములు గావా ?

కాళిదా—మధ్య రెండుపాదములు గూడ చెప్పుచో నవి యెట్టి వేద
వాక్యములో తమకే తెలియఁగలదు. కాని యీ బ్రాహ్మ
ణులిప్పుడు భయపడిపోయిరి. కవి హృదయమును గ్రహించి
చెప్పుమనిన నేనా శ్లోకమును బూర్తిచేసెదను.

భోజ—ఏది! చెప్పుము.

కాళి—శ్లో. 'అణోరణీయాన్ మహతో మహీయాన్'

మధ్యం నితంబశ్చ యదంగనాయాః

తదంగ హారిద్ర నిమజ్జనేన

యజ్ఞోపవీతం పరమం పవిత్రం.

భోజ—(నవ్వి) కాళిదాసకవివర్యా! యెంతో చమత్కారముఁ జూపి
తివి. 'అణోరణీయాన్ మహతో మహీయాన్' అనఁగా భగ

వంతుఁ డత్యంత సూక్ష్మముగను నత్యంత స్థూలముగను నుండు
నని చెప్పు వేదవాక్యమును నీ చమత్కారముచే శృంగార
భావమును గల్పించుచు నేయుందరియొక్క నడుమత్యంత
సూక్ష్మమో, పిరుదులత్యంత స్థూలమో, యటువంటి స్త్రీ
శరీరముందున్న వను నే పురుషుఁడు యజ్ఞోపవీతమున కంటు
కొనునో యదియే పరమపవిత్రమైనదియని 'యజ్ఞోపవీతం
పరమం పవిత్ర'మ్మను యజ్ఞోపవీత ధారణమంత్రమునకు విప
రీతార్థమును గల్పించిన నీకు సమానులెవరు? ఏ కారణమున
నీ చమత్కారముఁ జూపి నాకానందమును గల్గింపజేసితివో
యా విప్రులకు బహుమతి యొసంగుచున్నాను. మంత్రీ! యీ
బ్రాహ్మణులకిద్దఱకును జెరియొక వేయి వరహాలనిమ్ము.

బుద్ధి—చిత్తము.

సేవ—దేవా! జయము గుఁగాక! కృష్ణశర్మయను బ్రాహ్మణోత్తముఁ
డొకఁడు తమ దర్శనార్థమై వేచియున్నాఁడు.

భోజ—లోనికిఁ గొనిరమ్ము!

సేవ—చిత్తము! (అని పోయి బ్రాహ్మణునితో వచ్చును)

కృష్ణశర్మ—(ప్రవేశించి తనలో) లోకములో దారిద్ర్యదోషము
కన్నఁ బెద్దది లేదు. రాజసన్నిధికి, రిక్తహస్తములతోఁ బోఁ
గూడదని చెప్పుదురు. ఒక ఫలమేనియుఁ దెచ్చియిత్తమన్న
దానికిని శక్తిలేదు గదా? ఏవియో నాల్గు చెఱకుతుండ్లు
దొరికిన వానినిమాత్రము తీసికొనివచ్చినాను. ఇవియే తేనికి
సమర్పించి యాశీర్వదించెదను. (సమీపించును)

భోజ—పూజ్యులకు నమస్కరించుచున్నాను.

కృష్ణశర్మ—కళ్యాణమస్తు. (కొంగునఁ గట్టుకొనిన చెఱకుతుండ్లను
దీసి రాజునకు సమర్పింపవలెనని విప్పఁగా నవి కట్టెపుల్లలుగా

నున్నవి-తనలో) అయ్యో! యిం కేమిగతి? నేను దెచ్చిన చెఱకు తొండ్లను దారిలో మఱి యూడదీసి బాలురెవ్వరో యపహరించి యీ కట్టెపుల్లల నుంచుఁ గట్టియుందురు. ఇప్పుడేమి చేయుదును ?

భోజ—(కోపమున) ఓయీ! బ్రాహ్మణుఁడా! నీ కేమి యీ తెలివి తక్కువ? ఇది రాజాస్థానమని తెలియదా? ఇక్కడికి నీవు కట్టెపుల్లలఁ దెచ్చిన కారణమేమి? భయభక్తులు లేక యెవరిని గాల్చుటకుఁ దెచ్చితివి?

కృష్ణశర్మ—(వణఁకుచు నిల్చియుండును)

కాళి—(తనలో) గోరుచుట్టుపై రోఁకటిపోటువలె నీతనిని దారిద్ర్యమొకటి బాధించుచుండ రాజుయొక్క కోపమింకొకటి యధికమయ్యెను. రాజానుగ్రహమునకై వచ్చిన వీనికి రాజాగ్రహము లభించెను. పాపము! దురదృష్టవంతుఁడు (రాజును జూచి) రాజా! కోపగింపకుము. ఈతఁడు మహానుభావుఁడు. ఇతని భావము వేఱు. మీ యాగ్రహమునకు భయపడి నిలచియున్నాఁడు అట్టి యింధనములు తెచ్చిన కారణము నేను జెప్పెద.

భోజ—ఆతని యుద్దేశ్యమేమి?

కాళి—

శ్లో. దగ్ధం పంచశరః పినాకధనుషా కేనాప్యయుక్తం కృతం
దగ్ధం ఖాండవ మర్జునేనచవృథా దివ్యద్రుమైర్మండితం
దగ్ధా రావణపాలితా హనుమతా దివ్యాచ లంకాపురీ
దారిద్ర్యం బహుదుఃఖకారి జగతాం కేనాపి దగ్ధంనతత్.

భోజ—కాళిదాసకవివర్యా! నన్ను క్షమింపుము. కవియననీతఁడును. ఏమీ! పరమేశ్వరుఁడు మన్మథుని, నర్జునుఁడు ఖాండవవనమును,

నాంజనేయుఁడు లంకాపురమును దహనము చేసి ప్రఖ్యాతివడసెను
గాని సర్వలోకములకును ముఖ్యభాజనమైన నా దారిద్ర్యము
నెవఁడును దహింపలేదు. నా పూర్వ దారిద్ర్యమును
దహింపఁజేయుటకు నాకే తగినశక్తి గలదని యెంచి ధనముల
నా చేతి కిచ్చుచున్నాఁడవు రాజా! సభలో నీవలెఁ జాతుర్య
ముతో నీరీతిగాఁ గవిత్వము చెప్పఁగల శక్తి నెవ్వని కొనియా
డుదును. నీవు మహాస్థానవిద్వాంసుఁడవు లేక నిరోధించినావు వాని
యభిప్రాయ మెట్లున్నను రాజభిక్షయును చేయుటచే నీ భూసురుని
దారిద్ర్యమును నాశన మొనర్చితివి. నీవీవిధమున బ్రాహ్మణుని
నీడగోపించినందులకు సంతోషము. (మంత్రితో) మంత్రీ!
ఈ విప్రోత్తమునకుఁ బదివేల వరహాలను బహుమతిగా నిచ్చు
శాసనమును వ్రాసియిమ్ము!

మంత్రి— చిత్తము– (వ్రాసి రాజముద్రను వేయుచున్నాడు)

(తెరలో వైతాళికుల హెచ్చరిక)

భోజ— ఓహో! సాయంసమయమయినది. వైతాళికులు హెచ్చ
రించుచున్నారు. సభ చాలింతము.

శ్లో. 'పరిపతతి పయోనిధౌ పతంగః'

(పశ్చిమ సముద్రములో సూర్యుఁడు పడుచున్నాడు)

బాణ— 'సరసిరుహాముదరేషు మత్తభృంగః'

(కమలములలోపల భ్రమరములు చేరినవి)

భవభూతి— 'ఉపవనతరుకోటరే విహంగః'

(వృక్షముల తొఱ్ఱలలోనికి పక్షులు చేరినవి)

కాళి— 'యువతిజనేషు శనైశ్శనైరనంగః'

(యౌవనస్త్రీలలో మెల్ల మెల్లగా మన్మథుఁడు చేరుచున్నాడు)

భోజ—కవిశ్రేష్ఠులారా! నా సమస్యను మిగులఁజక్కగాఁ బూరించి నాకుఁ గడు సంతోషము. కాళిదాస కవిచంద్రమా! సంధ్యా సమయపు వర్ణన నీయొక్క నోట వినఁగుతూహలపడుచున్నాను.

కాళిదా—[illegible]

శ్లో. వ్యసనిన ఇవ విద్యా క్షీయతే పంకజశ్రీః
గుణిన ఇవ విదేశే దైన్యమాయాంతి భృంగాః
కునృపతిరివ లోకం పీడయత్యంధకారో
ధనమివ కృపణస్య వ్యర్థతామేతి చక్షుః.

భోజ— ఆహా! యెటువంటి సమయోచిత భావమును జెప్పెను. భవభూతీ! వింటివా? వ్యసనాక్రాంతుఁడగువాని విద్యవలెఁ గమలము లడఁగినవఁట. పరదేశమునకు వచ్చిన గుణశాలివలె భ్రమరములు దైన్యము నొందెనఁట. దుష్టరాజువలెఁ జీఁకట్లు లోకమును బీడించుచున్నవఁట. లోభియొక్క ధనమువలెఁ గన్నులుండియుఁ గానరాకున్నవఁట. ఆహా! యెంత స్వభావ సిద్ధముగ నున్నది. మహాకవులారా! ప్రొద్దుగ్రుంకినది గాన నేఁటికీసభ చాలించెదము.

అందఱు—చిత్తము. (నిష్క్రమింతురు)

---

3 రంగము

[రాజమార్గమున వెన్నెలలో భోజ కాళిదాసులు వినోదముగా మాటాడుచు వచ్చుచుందురు]

భోజ—(చంద్రునిఁజూపి) మిత్రమా! షోడశకళా పరిపూర్ణుఁడగు చంద్రుఁడెంత హృదయాహ్లాదకరముగాఁబ్రకాశించుచున్నాఁడో చూచితివా?

కాళిదా—అతఁడును రాజుగదా! కనుక నీవలెనే ప్రకాశించు
చున్నాఁడు.

భోజ—అట్లనిన నేమి?

కాళిదా—అనఁగా!

కం. గుణకవ్యులకు బుధగణతోషకు
సరసాంభోజమునకు పూర్ణ చంద్రుఁడు దిశలన్
మెఱయుచు నున్నాఁడదిగో!
నిరుపమ తేజంబునట్లు నీవలె భోజా!.

భోజ—ఓహో! శ్లేషార్థప్రాముఖ్యమగు నీ సద్గుణ వర్ణనీయమే కాని
నాఁడేకశిలానగరమును గూర్చి వర్ణించిన శ్లోకమును విన నభి
లషించుచున్నాను. ఒక్కసారి చెప్పుమా.

కాళిదా—రాజా! వినుము.

శ్లో. అపాంగ పాశైరపదేశ పూర్వై
ర్వేణీ దృశా మేకశిలానగర్యాం
వీధీషు వీధీషు వినాపరాధం
పదేపదే శృంఖలితా యువానః.

(ఏకశిలానగరమందు యువకులు కాంతామణుల కుటిలకటాక్ష
వీక్షణములచేత నపరాధము లేకయే వీధులలోఁ బ్రతిపదము
నందును సంకెలలు వేయఁబడి యుండెదరు. అనగా—మేడలపై
నుండి భావసూచకములగు క్రీగంటిచూపులచేఁ గాంతామ
ణులు, వీధినిబోవు యువకులను జూడఁగా, వారు మదనబాణ
విభిన్నధైర్యులై సంకెలలు వేసి నిలిపినట్లు కొంతసేపునిలచి
ధైర్యము తెచ్చుకొని యొక్కయడుగుఁ బెట్టఁగా మఱియొక
స్త్రీచే నట్లుచూడఁబడి నిలిచిపోవుచుండెదరు)

[విలాసవతి వీధిగుమ్మము వద్ద నిలచియుండును]

భోజ—అదిగో! నీవర్ణనకుం దగినట్లవ్వతెయో వీధిగుమ్మమున నిలచి యున్నది. ఇప్పుడు రాత్రిసమయమునం దీపె యెవరి రాకకో నిరీక్షించు చున్నది

విలాసవతి—(తనలో) అవ్వా! వేశ్యాస్త్రీని నెంత నీచముగా వర్ణించిరి!

సీ. ధనమిచ్చువానికై ♦ తనువు దాసమొనర్చి
నిద్రాధి జేవికి ♦ నీళ్ళొత్తోడి
పరనరచిత్తాను ♦ సరణంబుగావించి
స్వాతంత్ర్యబుద్ధికి ♦ స్వస్తి జెప్పి
కల్లపొల్లులనాడి ♦ కపటహాస్యముసల్పి
కలిపురుషునకు పాల్గ ♦ గతి మొసంగి
చింతాకులితయయ్యు ♦ సంతోషమునుజూపి
సత్యదేవత నూరు ♦ సాగనంపి

గీ. మానమనుగంటు ద్రవ్యాబ్ధి ♦ మానమునను
నిహపరంబులనను జెడి ♦ యేహ్యమునగను
బరులచేఁ జూడఁబడునట్టి ♦ పాపజాతి
వారకాంతల బ్రతుకు దు ♦ ర్భరముగాదె.

భోజ—ఆగుము! ఆగుము! దానిమాట సాంతముగా నిచటనుండియే విందము. (చెట్టుచాటున దాఁగుదురు)

విలా—ఇట్లు వేశ్యలయొక్క జన్మము బహు కష్టతరమును దూష్యమునైయున్నను కులవృత్తియగుటచే ననుసరింపక తప్పదు రూపవంతుఁడైనను, గురూపుఁడైనను, ససహ్యుఁడైనను, నాఁటికిదొరికినవిటునే యాకాలమునకుఁ బతిగా భావించి, సేవించి ద్రవ్యమార్జించుటయే మాకుజీవనము. అయిన

నవనాగరికతాభివృద్ధిచెందిన యీ కాలమున మావృత్తి క్షీణించుచున్నది. (ప్రక్కకుం జూచి) ఎవ్వరో! పురుషుండొకండీదెసకే వచ్చుచున్నాడు. వలఁబన్ని నేఁడాతని నా వలలో వేసికొనవలెను.

[విద్యాధరి పురుషవేషమునఁ బ్రవేశించుచున్నది]

విద్యా—(తనలో) ఎట్టులనో ప్రచ్ఛన్నవేషంబున దేవియను గ్రహముచే నీపురిం జేరితిని. ఇంక నామనోరథసిద్ధి కల్గుటెట్లు? నాకీ కార్యమున సాయమొనర్చువా రెవరు? ఈరాత్రి యొందేని గడిపి రేపటినుండి ప్రయత్నము చేసెదను.

విలా—(విద్యాధరినిజూచి) ఆహా! యేమిసౌందర్యము! ఎంత యసదృశరూపలావణ్యము! పణ్యస్త్రీనగు నేను సాహసమ్యముగా ధనమునకు వలతునుగాని రూపమునకు వలచనుగదా! అట్టి నాకు వీనిని గాంచినతోడనే నాసతను ధనమానములనితని కర్పింపవలెననెడి యుత్సాహము కల్గుచున్నది. ఈతని ముఖలక్షణములు చూచిన నీతఁడెవ్వఁడో క్షత్త్రియ కుమారునివలెఁ దోఁచుచున్నది. కానిమ్ము! ఇంటిలోనికిఁ బిలచి యీతని వృత్తాంతమరసెదను.

కాళి—(తనలో) ఈతనిరూపము చిత్రముగానున్నది. (ప్ర) మిత్రమా! చూచితివా! కుముదిని పద్మినినిగాంచి చంద్రుఁడని భ్రమించినట్లు దోఁచుచున్నది.

భోజ—మిత్రమా! అదెట్లు? ఆవె వేశ్యయగుటచేఁ గుముదభావమును జెప్పిన నొప్పునుగాని పురుషుఁడైన నీతనికిఁ బద్మినీసమాన మెట్లు చెల్లును?

కాళి—మంచుగప్పిన పద్మినియుఁ జంద్రునివలెఁ గాన్పింపవచ్చును గదా!

భోజ—అయినచో నాతఁడును స్త్రీయనియే యూహింతువా?

కాళి—సందేహ మేమి?

సీ. కమనీయకనులిసి ♦ కలహంసగమనంబు
చెలికిఁగాకెటఁబురు ♦ షులకుఁ గలుగు
నెలవంకఁ గిసరించు ♦ నిరుపమవదనంబు
చెలికిఁగాకెటఁ బురు ♦ షులకుఁ గలుగు
కనకవిద్యుల్లతా ♦ కలితలావణ్యంబు
చెలికిఁగాకెటఁ బురు ♦ షులకుఁ గలుగు
కందోయిచందంబు ♦ విందొనర్చు పసందు
చెలికిఁగాకెటఁ బురు ♦ షులకుఁ గలుగు

గీ. పాలుగారెడి మృదుల క ♦ పోలయుగము
స్త్రీలకేకాని పురుషుల ♦ కేలకల్గు
పురుష వేషంబుఁ దాల్చిన ♦ తెలుఁగుదోఁచె
సత్యమీబిడ స్త్రీయె భో ♦ జక్షితీంద్ర.

భోజ—సరి! సరి! నీవు సదా శృంగార రసలోలుఁడవు. వేదవాక్యములకు సహితము, నాఁడు సభలో శృంగార భావమును గల్పించితివి. కావున నీకుఁ బురుషులుకూడ స్త్రీలవలెఁ గాన్పింపవచ్చును.

కాళి—అట్లుగాదు ఇప్పుడు పరీక్షింపవచ్చునుగదా!

భోజ—అట్లులేని మనమిచ్చటనే దాఁగియుండి యేమి జరుగునో చూతము.

విలా—(విద్యాధరిని జూచి) ఆహా! యీతని ముఖమునందు రసికభావ ముట్టిపడుచున్నది. ఈతని సవినయముగ బల్కరింతును.

విద్యా—(తనలో) ఇది రాత్రి వసించుటకుఁ దగిన స్థలము దొరకునో దొరకదో విచారించెదను. (ముందునకు వచ్చి నిలుచును.)

విలా—అయ్యా! తామెవ్వరు? ఇదేమి! యిక్కడనే నిలుచుంటిరి. లోనికి దయచేయుండు.

విద్యా—కాంతామణీ! నాది పరదేశము. నేనీరాత్రి వసించుటకు సమీపములో సత్రమేదైనఁ గలదా?

విలా—(తనలో) ఆహా! నా కార్యము నెఱవేఱినట్లే (ప్రకాశముగా) అయ్యా! సత్రమిచటికి చాల దూరములో నున్నది. ఇది మా గృహమే. లోనికి దయచేయుండు. మీకుఁ గావలసిన వసతు లమర్చెదను. ఈరాత్రి యిందే యుండి రేపు మీ యిష్టము వచ్చినచోటికిఁ బోవచ్చును రండు. ఆ యాసనముపైఁ గూరుచుండుఁడు.

విద్యా—(సంతోషముతో) అటులనే కానిమ్ము. (కూరుచుండును.)

విలా—కోమలాంగా! మీవంటివారి రాకచే మాగృహము ధన్యమయ్యెను. ఈ నా ప్రార్థన నంగీకరించి నా యుపచారముల గ్రహింప వేడుచున్నాను.

విద్యా—(తనలో) సత్పురుషుల నింత భక్తితో గౌరవించుచున్న యీమె కులమెద్దియో? (ప్రకాశము) రమణీమణీ! మీ కులనామములు తెలియఁగ వచ్చునా!

విలా—మేము కళావంతులము. విలాసవతి నానామము.

విద్యా—(ఆత్మగతము) ఆహా! మోసపోతినే. ఇది కళావంతుల గృహమని యెఱింగినచో నిందు రాకయుందునే. ఇప్పుడేమి సేయుదును?

కాళి—రాజా! యీ చెట్లచాటున దాఁగి యీ చోద్యమును జూతము. (అని కొంచెము సమీపింతురు)

విద్యా—(ప్రకాశముగా) ఓవారాంగనా! కాశ్మీర దేశమునుండి కార్యాంతరమున వచ్చిన నాకు నీ యుపచారములతో నిమి

నిమిత్తము లేదు. విశ్రాంతికై నేఁటిరాత్రి స్థల మొసంగితివి. అదియే నాకుఁ బరమోపకారము.

విలా—అట్లైని నా యుపకారమునకుం దగిన ప్రత్యుపకారముఁ జేయ వలదా?

విద్యా—నావలన నీవభిలషించెడి యుపకార మెద్దియో తెల్పిన సాధ్యమైన నొనర్చెదను.

విలా—అట్లైని వినుఁడు!

కం. యువతీజన మదనుండవు
నవయౌవన వతిని నేను ♦ నాటిన మోహం
బ్బవరించితి నిను గాఢన
క వరాంగక! యేలుకొనుము ♦ కామసమానా.

విద్యా—ఓ కాంతా! నీచమత్కారమును మాని మర్యాదగాఁ బలుకుము స్త్రీవయ్యును సిగ్గువిడిచి యిట్లు మాటాడఁ జెల్లునే?

విలా—మోహనాంగా! నీవంటి రసికశిఖావతంసు లిట్లు మాటాడఁ దగునా?

శ్లో. సమస్తశృంగార వినోదశీలా
లీలావతీ కోకిలకంఠనాళా
విలాసితానో నవయౌవనేన
వృథాగతంతస్య నరస్యజీవితం.

కావున నెంత శృంగారవతియైనను, నవయౌవనవతి గాని చో నట్టి దానిని గూడునాని జన్మము వ్యర్థమని నీవు వినలేదా?

విద్యా—ఓ చతురికా!

శ్లో. సమాధిహంత్రీ! జనమోహయిత్రీ!
ధర్మైకమంత్రీ! కపటస్యతంత్రీ!
సత్కార్యహంత్రీ! కలితాచయేన
వృథాగతంతస్య నరస్యజీవితం.

అని పాపహేతుభూతం బగు నిట్టి స్త్రీసంపర్కము గలజన్మము వ్యర్థమని కూడఁ జెప్పిన పెద్దలవాక్యము నీవు విననట్లున్నది.

విలా—మనోహరా! స్త్రీలెల్లరట్టివారనియే చెప్పెదరా?

విద్యా—యోగ్యురాండ్రగు పతివ్రతలు పరపురుషులనిట్లు పల్క రింపరు. ఇఁక గణికవగు నీయందు నేను జెప్పిన గుణములుండు టకాశ్చర్యమేమి?

భోజ—మిత్రమా! నీసందేహమింకను నివారణ కాలేదా?

కాళిదా—అయినది. ఈపె స్త్రీయగుటచేతనే యాయువతి ప్రార్థన ను నిరాకరించుచున్నది.

భోజ—చాలు! చాలు. తనంతఁదాను బ్రార్థించిన వేశ్యను దిరస్క రించిన యాతఁడు తరుణుఁడైనను, దరుణియనియే నీవభిప్రాయ పడుచున్నావా?

కాళిదా—తరుణిని దరుణియుంటినో, తరుణిని దరుణుడంటినో కొంచ ము సేపున్న చోఁ దెలియఁగలదు.

విలా—(విద్యాధరిని జూచి) కోమలాంగా! పెక్కుమాటలేల? నీవు రాజకుమారుఁడనని చెప్పితివి. శరణాగతరక్షణ మీకుల ధర్మము. ఆధర్మమునుబరిపాలింతువా, లేదా?

విద్యా—నాకులధర్మమును గాపాడుకొనుభారము నాది. అందులకు నీ నిర్బంధమేల?

విలా—రసికాగ్రణీ! నీతోడి సుఖమనుభవింపఁగోరి నీపాదములపైఁ బడి ప్రార్థించుతరుణిని నిరాకరింపన్యాయమగునా! ధర్మజ్ఞుడా! ఆర్తయై వేఁడు, నబలకోర్కె నెఱవేర్చుటే మీ ధర్మము. ఆఁ కలిగొన్నవారికన్నదాన మొనర్చినట్లును, శుష్కించిన వృక్ష ము పైఁగుఱియు సువృష్టివలె మిమ్మింతగా వేఁడికొనునామీఁద మీకరుణారసవృష్టి గురిపించుటయే మీదయకు సార్థక్యము.

విద్యా—(ఆత్మగతము) ఆహా! యెంతనిర్బంధమునకు, నెంత విషమ పరీక్షకుఁ జిక్కితిని. ఏమిచేయుదును? [యోజించి] నామీఁద నీపెను మోహముకల్గుటయే యింతయనర్థమునకుఁ గారణము. ఇంకఁ గోపమువచ్చినట్లుగామాటాడి యీయవస్థనుదప్పించుకొ నవలెను, ఓవారాంగనా! నీమాయావాగురులంజిక్కి మో సపోవు మందమతులకడ నీచమత్కారములు చూపింపుము. స్త్రీలకు భూషణమగు మానమును బజారున వెచ్చఁబెట్టు నీచో క్తులు నాముందు పలుకకుము. మఱియుఁబణ్యాంగనలయొక్క సహవాసదోషమునఁ గల్గు మేళ్ళు లోకమునకు విశదమైయు న్నవి. కావునఁ దుచ్ఛసుఖములకై నన్ను బురికొల్పకుము. ధ నాకర్షణకై చూపునీ మోహమునకు వశమగుదునని యెన్నఁడు ను దలంపకుము.

విలా—ఇదినీవుచెప్పినట్లుగా ధనాకర్షణకై చూపుప్రీతిగాదు. నీధనము నాకువలదు. నీమనసిచ్చినఁజాలును.

కాళిదా—తరువాత ధనము తనంతటదానే వశమగునుగదా?

విద్యా—ఇట్టికోర్కెల విడనాడుమని చెప్పుటలేదా?

విలా—అయినను దనంతటఁదాను వలచివచ్చినసుందరిని నిరాకరించు ట ధీర లక్షణమా? మోహనాంగా, నీమనోహర రూపముచే నాకర్షింపఁబడిన నన్నిట్లు త్రోసివేయుదురా? నేను నీకు దగిన యువతినిగానా? రూపవతినిగానా? ఒక వేళరసికురాలనుగా నా? నావంటితరుణి యింతగా వేఁడుకొను నప్పుడు జితేంద్రి యులు సయితమూరకుండగలరా? నావంటి రసికురాలి ప్రా ర్థనమన్నించుచే నీవంటివాని రూప యావన సంపదకు సార్థ క్యము ఈచిత్తస్థైర్యమునర్హమగుపట్ల నుపయోగింపుము.ఇది యా నీవివేకము? నీమాటచే నీకు లోకానుభవముగాని సుఖా

నుభవము గాని యున్నట్లు తో పను. అందువలన నే నీహృదయ మింతకఠినముగా నున్నది

కాళిదా—(చాటున) ఈప్రాయంబున దరుణులందు కఠినత్వమే వాంఛనీయము గదా ?

భోజ—నీమాట మనస్సునకా ? దేహమునకా ? రెంటికినన్వయించు చున్నది.

విద్యా—(ఆత్మ) ఎటువంటి సందిగ్ధావస్థ సంప్రాప్తమైనది (ప్రకాశము) ఓ వారమణీ! నన్ను వ్యర్థముగా నేల నిందించెదవు. నీయభీష్టము నెఱవేర్పఁ జాలను.

కాళి—అది నేను దొలుతనే చెప్పితిని.

విలా—కృపారహితుఁడా! నిన్నేల నిందింపవలెను ?

చ. కమలదళంబులన్ ♦ కనులు కల్పనచేసియుఁ గాలుసేతులన్
కమలములన్ ఘటించియు సు♦నాసిక సంపెగతోడఁ జేసి యో
ష్ఠములఁజివుళ్ళ నేర్పఱచి ♦ చంచలబుద్ధివహించి నీదు చి
త్తముశిలతో నొనర్చిన వి ♦ ధాతనుదూఱెదఁగాక సుందరా.

అయ్యో! ఈనీ కోమలాంగములు నీ మృదుకపోలములు నీ బాహులతలు నరణ్యమునఁ బూచిన కుసుమములవలె వ్యర్థములుగా వలసినవే? అనుభవించి యానందమును బొందుటకు నాకు ప్రాప్తి లేదా? నాయందుఁ గరుణజూపవా?

విద్యా—నీవిట్లు మాటాడుటచూడ నాకే సిగ్గగుచున్నది. చాలు ఊరకుండుము.

కాళి—అవును, కులస్త్రీ యగుటచేత.

భోజ—పురుషుఁడైనను జెప్పవచ్చును.

విలా—ఇది లజ్జకు సమయముకాదు. ఒకవేళ నీకంత సిగ్గుగా నున్నచో నేనే నీమృదుకపోలముల స్పృశించెదను.

విద్యా—నీకుఁ బిచ్చి మితిమీఱుచున్నది.

విలా—నిజము. నీ బాహుపాశములచే నన్ను బంధించినచో నీపిచ్చి కుదురును. (అని సమీపించును)

విద్యా—దుడుకుతనము వలదు. దూరముగనిల్చి మాటాడుము.

కాళి—(తనలో) ఇపుడు తేలవలెను.

విద్యా—(తనలో) ఇంక నా పంతము చెల్లదు. వారస్త్రీల చేతిలోఁ జిక్కినవారెంత నేర్పరులైననేమి? ఇఁక నా నిజస్వరూపమును దెల్పినఁగాని లాభము లేదు (ప్రకాశము) గణికా శిరోమణీ! నీకు నాయందు నిజమైనవలపు జనించినట్లు వ్యక్తమైనది. నేనింత పట్టుపట్టుటకుఁ గారణముగలదు నీవభయ మొసంగినచో దానిని దెల్పెదను.

విలా—ఇదే నాయానతి నీకభయము మొసంగితిని. సంశయింపక తెల్పుము.

విద్యా—నవమోహినివలె రూపయౌవనములు గల్గి రసికురాల వగు నీయట్టి రమణి తనంతవలచి ప్రార్థించినఁ బురుషుఁడ నైతినేని మనస్సు చలింపకుండునా?

విలా—(ఆశ్చర్యముతో) ఏమేమీ! పురుషుఁడనైన ననియా! అయినచో నీవు పురుషుఁడవు కావా? (చక్కఁగాఁ జూచి) మహా చతురమతి ననుకొంటిని. నేనే మోసపోయితినే. ఈమె స్త్రీ పురుష వేషము ధరించినది.

విద్యా—(లజ్జచేతఁ దలవాల్చును)

కాళి—రాజేంద్రా! ఇప్పటికైనను నీసంశయము నివారణమైనదా?

భోజ—నిజము. నీవు మహానుభావుఁడవు. నన్ను మన్నింపుము.

విద్యా—(వేషమునుదీసి) ఓ సఖీ! క్షమింపుము. నా వృత్తాంతము నాప్తురాలవగు నీకు మఱుఁగుసేయక తెలియఁజేసెదను. ఇంక

నా ప్రాణమానములు నీ యధీనమందున్నవి. అవి నీవు కాపాడవలెను. నీకోర్కెను నెఱవేర్పఁజాలక నీకుఁ గోపము గల్గునట్లు చేసి నీవొనర్చు నిర్బంధమునుండి తప్పించుకొనుటకై వేశ్యలను దూలఁగాడితిని. దానిని నీవు మనస్సునం దుంచుకొనవలదు. నాకిక్కడ దిక్కెవరును లేరు. నీవే తల్లివి. నీవే తండ్రివి. నీవు నాకభయ మొసంగితివేని కొలఁది దినంబులిందుండెదను. లేనిచో నేనాత్మహత్య గావించుకొనవలసి వచ్చును.

విలా—ఈ స్వల్పకార్యమునకై యాత్మహత్య గావించుకొనవలయునా? నీ వెంత మాత్రమును జింతింపవలదు. నీ యిష్టానుసారముగ నాగృహమునందే యుండుము.

విద్యా—ఉండవచ్చును గాని, నాకిప్పు డొక నియమము గలదు. అందువలనఁ బ్రత్యేక గృహమున్నచో నా కనుకూలముగా నుండును.

విలా—నీనియమ మిట్టిదని తెలిపినచో దాని కనుకూలము నేర్పాటులు గావించెదను.

విద్యా—సోదరీ! నానియమ మెట్టిదో వినుము.

కం. పరపాకము భుజియింపను
బరపురుషుల సేవనొల్లఁ ♦ బ్రవిమల భక్తిన్
నిరతము నిర్మలశాలీ
చరణాంబుజయుగళి సేవ ♦ సల్పుట వ్రతమా.

విద్యా—ఇదియేకదా! సంశయమువలదు. నా యుద్యానవనమున విలాసభవన మొకటిగలదు. అందు నీవు యధేచ్ఛముగ నుండవచ్చును.

కాళి—(తనలో) నేనూహించినట్లుగ నీమె సత్కుల ప్రసూతయై యుండవలెను. కాని యీమె నిజస్థితి తెలియ లేదు.

విలా—నెచ్చెలీ! నీపేరేమి? నీవీ పురుష వేషమును ధరించుటకుఁ గారణమును దెలియఁజేసెదవా?

విద్యా—నన్ను మధురవాణియని పిలిచెదరు. నా వృత్తాంతము విస్తరించి చెప్పినచో నేననుభవించిన కష్టములెల్ల జ్ఞప్తికి వచ్చి మిగుల దుఃఖము గలిగించును. కావునఁ గ్లుప్తముగాఁ జెప్పెదను. తల్లిదండ్రులున్నను దైవగతిచే దుఃఖమును బొంది మానరక్షణకొఱకీ వేషమునుదాల్చి మార్గవశమున నిట కరుదెంచితిని. నెమ్మదిమీఁద వివరముగాఁ దెలియఁజేసెదను.

విలా—మంచిది, మిగుల నలసటఁ జెందినట్లున్నావు. లోనికివచ్చి విశ్రాంతిఁ దీసికొనుము. (పోవుదురు)

భోజ—మిత్రమా! విషయమంతయుఁ దెలిసినదిగదా! ఇఁకఁ బోవుదము రమ్ము.

కాళి—(ఆత్మ) ఈ మోహనాంగిరూప మసదృశముగ నున్నదే. యీమె వృత్తాంతమును వివరముగాఁ దెలిసికొనుటకు నా మనస్సు వేగిరపడుచున్నది. ఏమి చేయుదును? ఇది సమయము గాదు. (ప్రకాశము) రాజా! అటులనే పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు)



మహాకవి కాళిదాస

పంచమాంకము

1 రంగము

[విలాసవతి యింటిముందునుండి కాళిదాసుఁడు ప్రవేశించుచుండును]

కాళి—రాలలోనున్న రత్నమువలె విలాసవతి గృహమునందున్న యానూతన రమణిని జూచినదాది యామె వృత్తాంతమును దెలిసికొనుటకు నామనం బాతురపడుచున్నది. ఆమె సౌందర్యము చాతుర్యము మిగుల సద్భుతముగా నున్నది. పరస్త్రీలపైఁ జిత్తమును బోనీయరాదని యెఱింగియున్నను నేఁడేలకో నాచిత్తము చలించుచున్నది.

కం. సుజనుల మదిచలియించుట
కజకల్పిత ఘటనగాక ♦ యన్యంబగునే
నిజమగుచో బుధవాక్యము
గజగామిని నాకు సతిగ ♦ గ్రాహ్యంబగుతన్.

పరికింపఁగా నామె యవివాహితయని తోఁచుచున్నది. నియమముగల్గి కాళికాదేవి పాదకమలముల సేవించుచుండునని చెప్పెను. దీనిచే ననురూపుఁడగు పతిని బడయుటకుఁ గాళికాదేవి నుపాసించుచున్నదని తలంపవచ్చును. మహాకాళికి నామీఁదఁ గటాక్షముండుటచే నామెకు నన్నే పతినిగాఁ జేయునో యేమో! ఆ రమణిమీఁద నే నాచిత్తము లీనమగుటచే నాకు నిద్రాహారములు సహితము రుచింపకున్నవి. ఆమె నాకు లభించునెట్లు? కానిమ్ము! ముందు విలాసవతి

మూలమున నాపె వృత్తాంతమును గ్రహించి తదుపరి యాపెను బొందు మార్గము నన్వేషించెదను. (ప్రక్కకుజూచి) ఇదియే విలాసవతి గృహముకాఁబోలు. కాళికాదర్శనము చేసికొని వచ్చునప్పుడు దీనిని బలుకరింతును (అని నిష్క్రమించును.)

మధు—(విద్యాధరి ప్రవేశించి తనలో) లోకములో సుఖదుఃఖములు రెంటిని సమసమానముగాఁ గల్పించు దైవమాయ మిగుల నాశ్చర్యముగా నున్నది. నాకైశ్వర్య పాండిత్యములందు సమానులు లేరని నేనత్యంత గర్వమున నుంటిని కాని పాపు రునికిఁ బత్నిఁగాఁ జేయుటచే మిగుల దుఃఖము నొందితిని. తిరిగి యాతఁడే మహాకాళి యనుగ్రహముచే మహా విద్వాంసుఁడగుటచేఁ బరమానందమందితిని. కాని వెంటనే నన్నతఁడు పరిత్యజించి పోవుటచేఁ దిరిగి దుఃఖముల పాలైతిని. అయిన నశరీరవాణిద్వారా కాళి సంతోషబీజముల నాటుటచే శాంతించితి. ఆపె యాజ్ఞచే విధారానగరమునకు బహుకష్టములమీఁద వచ్చితిని. ఇఁకముం దాపె యనుగ్రహముచే సుఖకరమగు నిష్టార్థము నెఱవేఱవలెను. కాని దీనికిఁ దగిన మనుష్య ప్రయత్నమేదియో తోఁచకున్నది (యోజించి) నేనీ వేశ్యా గృహమున కరుదెంచుట యొకవిధముగ ననుకూలమే. ఏల యనఁ బట్టణమునందలి విశేషములెల్ల సాధారణముగ నిట్టి స్థలములలోఁ దెలియును. కావున నా కాంతుని విషయమును విలాసవతిమూలమునఁ దెలిసికొనఁ బ్రయత్నించెదను. (ప్రక్కకుఁ జూచి) ఆపె యీయెడకే వచ్చుచున్నది.

విలా—(ప్రవేశించి తనలో) మధురవాణి యెంత రూపవతి! ఇట్టి సౌందర్యరాశి నాయొద్దఁ జేరుట నా యదృష్టము. నియమముతోఁ గొలఁదినినము లిందుండెదనని చెప్పెను. నా చేతికిఁ

జిక్కినమీఁద నియమమన నెట్టిది? రెండుమూఁడు దినము లూరకుండి యుపాయముచే నామార్గమునకుఁ ద్రిప్పి యీపె మూలమున నా ప్రయోజనమును గావించుకొనెదను. (మధుర వాణిని జూచి) ఏమి యిట్లాలోచించు చున్నావు?

మధు—మతేమియును లేదు. ఈ నగరమునుజూడ నాకు మిగుల నానందమాయెను. ఇందలి విశేషముల నీవలనఁ దెలిసికొన వలెనని యోజించుచున్నాను.

విలా—ఓహో! చాల సంతోషము (తనలో) నాబోధన కవకాశ మిప్పుడే చిక్కినదే (ప్రకాశము) ఓ చంద్రాననా! వినుము.

చ. అనుపమ చాతురిన్ దగు మ ♦ హా రసికాగ్రణులుండు దీవినా
మనసిజురాణినిన్ దెగడు ♦ మానినులుండెడి రాజధాని నా

మధు—(ఆత్మ) కుల విద్యావిషయమే మొదటఁ బ్రారంభించెనే ?

విలా—

ధనదుని వెక్కిరించు ధన ♦ ధాన్యసమృద్ధి వహించినట్టి పెన్
ధనికుల కాలవాలమనఁ ♦ దాల్చెఁ బ్రతీతి జగత్త్రయంబునన్.

మధు—(నవ్వుచు) మీకవశ్యమగు ధనయౌవన విషయములఁ గూర్చి నేనడుగలేదు. ఇక్కడి రాజెవ్వరు? అతని పరిపాలన సౌవిధ ముగానున్నది? ఆతని యాస్థానమందు విద్వాంసు లెవ్వరైనఁ గలరా? ఈ విషయములఁ గూర్చి నీకేమేనియుం దెలిసినఁ జెప్పుమంటిని.

విలా—(ఆత్మ) ఔరా! నాయుద్దేశ్యమిప్పుడే గ్రహించినదే (ప్రకాశము) చెలియా! రాజును ధన యౌవన సంపన్నుఁడే. ఆతఁడు మహారసికుడైన కవుల కాశ్రయుమొసంగి యుత్యుత్తమ కవిత్వము చెప్పువారల కత్తురలకు లిచ్చుచుండును. అందువల్ల నేనట్లు చెప్పితిని.

మధు—సంతోషము, ఆతని పేరేమి ?

విలా—భోజరాజు, మఱియు

ఆ. వె. బాణకాళిదాస ♦ భవభూతి ముఖ్యులౌ
నష్టదిగ్గజంబు ♦ లందులోనఁ
గవనరాజ్యమేలు ♦ కవిసార్వభౌముండు
కలఁడు కాళిదాస ♦ ఘనయశుండు.

మధు—(ఆత్మ) ఆహా! ఈకాళిదాస శబ్దము వినినంతనే నాహృదయ మాందోళనపడుచున్నది. (ప్రకాశము) చెలీ! ఆ కాళిదాసుఁ డను మహానుభావుని నీవెప్పుడైనఁ జూచితివా?

విలా—భువనప్రకాశుడగు కాళిదాసునే చూడకుందునా ?

మధు—ఆతఁడేమి వృద్ధుఁడా ?

విలా—విజ్ఞానమున మాత్రము వృద్ధుఁడే.

కం. నవయౌవన సౌందర్యము
రవిసమ తేజంబుగల్గి ♦ రసికాగ్రణియై
కవిసార్వభౌమ బిరుదము
భువిలోపలఁ గాళిదాస ♦ పూజ్యుండండెన్.

మధు—(ఆత్మ) ఆహా! నా ప్రియుఁ డీరీతిగనే యుండెను గదా.

విలా—ఇంతయే కాదు. ఆతఁడు శృంగారరస ప్రియుండు గానకళా విశారదుఁడు. హాస్యప్రసంగి ఆతని చరిత్ర మెంత వర్ణించినను జాలదు. రాజాతని కర్థాసన మొసఁగి మన్నించును.

మధు—(ఆత్మ) మహాకాళి యనుగ్రహముచే మహానుభావుఁడైన యాతఁ డట్లుండుట కాశ్చర్యమేమి? కాళిదాసుఁడను పేరే సందేహము గల్గించినది. ఇప్పుడాతని రూప పాండిత్య విచారణచే నా నాథుని కథ స్మరణకు వచ్చుచున్నది. (ప్రకాశము) నెచ్చెలీ! ఆతఁ డేదేశమునుండి వచ్చినది నీకుఁ దెలియునా?

విలాసవతి—ఆతఁడు తేజోవతీనగరమునుండి వచ్చినాఁడట

మధురవాణి—[ఆత్మ] అహా! ఇంకను సందియమేల? ఆతఁడే నాప్రాణవల్లభుఁడు.

విలాసవతి—(తనలో) ఆతనినిగూర్చి యింతవివరముగా బ్రశ్నించినది. ఆతనిసౌందర్య పాండిత్యములఁగూర్చి విని యీపె చిత్తముచలించియుండవోవు. ఇది తన నియమమును విడుచుటకు మొదలు

మధురవాణి—చెలీ! ఆమహానుభావుని దర్శనము కల్గినచో నా జన్మము పవిత్రమగును- అదెట్లు నాకు లభించును?

విలాసవతి—[ఆత్మ] విన్నమీఁదట జూడవలసి వచ్చెను చూచినమీఁదట......ఏమగునో (ప్రకాశము) సఖీ! ఆతనిగాంచుట కష్టముగాదు. ఆతఁడు సర్వసులభుఁడు. నిత్యము సంధ్యాసమయమునఁ గాళికాదేవి దర్శనమునకై మనయింటిముందు నుండిపోవును. అప్పుడు నీవాతనిని జూడవచ్చును.

మధురవాణి—సర్వసులభుఁడంటివే, ఆతనితో మాటాడుటకు సాధ్యమగునా?

విలాసవతి—(ఆత్మ) ఈపె చిత్తవృత్తి వ్యక్తమైనది. ఇంక సులభముగ దారికి దీసికొనిరావచ్చును. (ప్రకాశము) చెలీ! దానికిని బ్రయత్నింతము- నీకుఁ గుతూహలమున్నచో నేను జెప్పినట్లు వినుము_ ఆతఁడిక్కడకువచ్చు ప్రయత్నముఁ జేసెదను.

మధురవాణి—ఆమహానుభావుని జూచు కుతూహలము నాకు మిక్కుటముగఁ గలదు- ఏమి చెప్పెదవో చెప్పుము. వినెదను.

విలాసవతి—మఱేమియు లేదు నీవుమహావిద్వాంసురాలివై యున్నావు. ఆకాళిదాసకవిచంద్రుని వర్ణించుచు నొకగీతమును వ్రాయుము. ఆతఁడు కాళికా దేవాలయమునుండి వచ్చు సమయమునకు

దానిని నీవు పాడుచున్నచో నాతని చిత్తమాకర్షింపబడి లోనికి రావచ్చును- అపుడు నీయిష్టార్థము నెఱవేఱును.

మధురవాణి—(ఆత్మ) ఈయాలోచన చాల బాగుగానున్నది. పరపురుషుడైనచో నాతని వర్ణించి పాడుట దోసము కాని యగ్నిసాక్షిగ వివాహమాడిన మహానుభావుడైన నాప్రాణప్రియుని వర్ణించి స్తోత్రముచేయుట నాకుశ్రేయస్కరమే- ఈపె యేమేనియుఁ దెలిసికొననిమ్ము- అతని నీయెడకు రప్పించుట కిది యొక మంచి యుపాయమే (ప్రకాశము) చెలీ! చక్కనియుపాయమును జెప్పితివి. జగద్విఖ్యాతి వహించిన యాకవిసార్వభౌముని జూచుటయే ముఖ్యమైన కారణము గాన నీవు చెప్పినట్లుగీతమును నేనాలోచించి వ్రాసెదను. కాగితమును గలమును దెచ్చి యిచ్చెదవా?

విలాసవతి— తెచ్చియిచ్చెదను. (పోయి కాగితముఁగలమును దెచ్చి యిచ్చును)

మధురవాణి—(ఆలోచించుచు వ్రాయుచుండును)

విలాసవతి—(ఆత్మ) ఈమె యింతసులభముగ దారికి వచ్చునని కలనైనఁ దలపలేదు. ఇఁకాకర్షణకు నాకు మంచి సమయము దొరికినది.

మధురవాణి— చెలీ! ఇదిగో వ్రాసితిని వినుము. (చదువును)

కీర్తన

రూపకం—అఠాణ

సరసాలాపవిలాస - సురుచిర శ్రీకాళిదాస
నిరుపమ సత్కావ్యరచనా, నిపుణా! సుందరగుణ!
మృదుతరగాన కళోన్నత సదమల విజ్ఞానసహిత
విదితమహాశీల - విద్వజ్జనసన్నుత

సుందరమోహనరూప - యిందుసుందరముఖ ఆ
నందచంద్రవదన హృ - న్మందిరావాస శ్రీశ
శ్రీకాళీవరప్రసాద - సిద్ధకవితాధురీణ
ప్రాకటవైభవాభరణ - శ్రీకల్యాణ మృదుచరణ॥

విలా—ఆహా! యింతత్వరలో నెంతచక్కని గీతమును రచించినది యీపెకు సౌందర్యమునకుఁ దగినంత సంగీతసాహిత్య పాండిత్యముగూడఁ గలదే. పురుషులలోఁ గాళిదాసకవి యెంతటి రూపయౌవన విద్యాసంపన్నుఁడో స్త్రీలలో నీపెయు నంతటిదియే యని చెప్పవచ్చును. (ప్రకాశముగ) చెలీ! నీగాన మాతఁడు వినినచో నాతని మనస్సు చలింపకతీరదు. కావున దానినే తిరిగి పాడుచుండుము.

మధు—(తిరిగి పైకీర్తనను పాడుచుండును)

కాళి—(ప్రవేశించి తనలో) జగజ్జనని దర్శనము చేసికొని నే నిచ్చటకు రావలయునని యోజించి వచ్చుచుండ నన్నీ మధురగానము మఱింత యాకర్షించుచున్నది. ఆహా గానమునం దెట్టి మహిమగలదు. మురళీనాదమునకు విహ్వలచిత్తలై శ్రీకృష్ణునిలో నైక్యమైన గోపికలవలె నేనును లోకసమ్మోహనమగు నీగానమువలన విహ్వల చిత్తుఁడనై దానిలో నైక్యమందుటకు వేగిరపడుచున్నాను. ఇంకను సమీపమునకు వచ్చి వినుసరికి నన్నే బోధించి పాడుచున్నది. దీనిచే నాయాస మఱింత హెచ్చుచున్నది. ఇవన్నియు శుభసూచకములుగ నున్నవి. ఈ వేశ్య యింతటి సరసపద బంధురముగఁ గవిత్వము చెప్పఁగల చతురయా? ఒకవేళ నట్లైనచో నింతవఱకొక నాఁడు నిట్టిగానమును వినలేదు. కావున నిది యానూతనముగా వచ్చిన పువుబోణి కౌశలమయి యుండవలెను. దీనిచే నాపెకు నామీఁద మంచి యభిప్రాయ మున్నట్లు తోఁచు

చున్నది. కానిమ్ము సర్వము విశదము కాఁగలదు.

విలా—మన మనుకొనినట్లు లాతఁడు వచ్చి వీధిలో నిలఁచియున్నాఁడు (ముందునకు వచ్చి) పూజ్యులకు నమస్కారములు లోనికి దయచేసి యీపీఠ మలంకరింపుఁడు.

మధు—(చాటునకుఁ బోయి నిలిచియుండును)

కాళి—కళ్యాణమస్తు. (లోనికివచ్చి కూర్చుండును)

విలా—(నవ్వుచు) పూజ్యవరేణ్యా! మీ యాశీర్వాదము క్రొత్తగా నున్నదే?

కాళి—నేనిచ్చటికిఁ గ్రొత్తగా వచ్చుటచేత నా యాశీర్వాదమును గ్రొత్తగా నున్నది.

విలా—అట్లైనచో వేశ్యలకుఁ గళ్యాణమన నేమి ?

కాళి—(ఆత్మ) అట్లన లోకమెల్ల శుభప్రదమై యుండుట యని (ప్రకాశము) ఓ జవ్వనీ! కులస్త్రీల కొక్కటియే కల్యాణము. వేశ్యలైన మీకు నిత్యకల్యాణము గదా !

విలా—(సిగ్గుచేఁ దలవంచి) క్షమింపుఁడు.

మధురవాణి—(ప్రక్కనుండి ఆశ్చర్యమున) ఆహా ! ఈతఁడేకదా నాప్రాణకాంతుఁడు.

ఉ. కంటిని బ్రాణవల్లభునిఁ ♦ గాముజతుల్య మనోజ్ఞమూర్తినిన్
గంటిని గాళికాచరణకంజములన్ ♦ భజియించుపూజ్యునిన్
గంటిని గాళిదాస కవిగండరగండని ♦ బండితోత్తమున్
గంటిని నాదుప్రాణమును గంటిని ♦ గంటి నమేయమోదమున్.

ఈతఁడు నిజవృత్తాంత మెఱింగినచోఁ దిరిగి నన్ను నిరాకరింప వచ్చును. కావున యుక్తిచేతనే యీతని వశపఱచుకొని తద నంతరము నిజము నెఱింగించెదఁగాని ఇప్పుడీతని భావమెట్లు న్నదో తెలిసికొనవలెను గదా !

విలాసవతి—మహానీయూ! అపూర్వమగు మీసేవ లభించుటచే నేను ధన్యరాల నైతిని.

కాళిదా—నీవలన నుపచారములందుటకన్న నీమధుర వాణిచే నాక ర్షింపఁబడి వచ్చితిని.

మధుర—(ఆత్మ) ఏమీ! నావలన నాకర్షింపఁ బడెనా? యటులైన నేనే ధన్యురాలను. కాని ఇన్నిప్పుడు నాతఁడింకను జూచియుండ లేదే? (యోజించి) కాదు! నావలనఁగాదు. మధురవాణి యనఁగా మధురవాక్కులచే నని చెప్పవచ్చును. ఒక వేళ నటులైనను నావాణియే కదా యది. కావున నిరాశపడనక్కర లేదు. హృదయమా! తొందరపడవలదు.

విలాసవతి—(ఆత్మ) ఇదేమి? యీతఁడు మధురవాణి నెక్కడఁజూచెను? కాదు? మధురగానమువిని యట్లు చెప్పియుండవచ్చు (ప్రకాశము) రసికాగ్రణీ! మధురవాణిచే నాకర్షింపబడి ప్రయోజనమేమి? ఈవిలాసవతిని బొందినఁగదా సుఖసంతోషములు.

కాళిదా—విలాసవతిది బాహ్యాడంబరము మాత్రమే కాని మధుర వాణియందు మానసికానందము గలుగునుగదా.

మధురవాణి—(ఆత్మ) ఈతని మాటలయందు నాకనుకూలమగు శ్లేషార్థము స్ఫురించుచున్నది.

విలాస—విలాసవతులవలన సరసులకు మనస్సంతోషము గలుగదా?

కాళిదా—విలాసవతియం దానందింపఁ దగినవారు విటులు. నేను మధురవాణి కానందించువాఁడను. కావున విలాసవతిని విటులఁదను పనిమ్ము. నాకు మధురవాణియే కావలయును.

మధురవాణి—(ఆత్మ) ఈతఁడు వచించు మధురవాణిని నేనుగాదుగదా

విలాసవతి—మహాభాగా! మీకు మధురవాణియందే కోర్కెయున్నచో గాన మొనర్చెదను.

కాళిదా—(ఆత్మ) నేనే చమత్కారముగా మాటాడుచుంటి ననుకొనుచుండ నాకన్నఁ జమత్కారముగా మాటాడుచున్నది. (ప్ర) అంగనా! యిప్పుడు వినఁబడిన మధురవాణినే వినఁగోరి వచ్చితిని.

మధురవాణి—(ఆత్మ) అనగా నన్నే పేక్షించి వచ్చినట్లు స్పష్టమైనది.

విలాసవతి—కవివరా! అది నాచెలికత్తె పాడినది. నేనంతకన్న మధురముగాఁ బాడెదను.

కాళిదా—ఆగుము. ఆ నీసఖి పేరేమి?

విలాసవతి—మధురవాణి

కాళిదా—ఓహో! స్వభావమధురవాణి యగు నాపె నామమును మధురవాణియా? మంచిది. ఆపె పాడిన గీతమును రచించిన దెవరు?

విలాసవతి—(ఆత్మ) నిజము చెప్పక తప్పదే? (ప్రకాశము) నాప్రోత్సాహముచే నాపెయే రచించినది.

కాళి—ఓహో! యాపెకు సంగీత సాహిత్యముల రెంటియందును బాండిత్యమున్నదా?

విలా—ఉన్నది. (ఆత్మ) మధురవాణివిషయము తప్ప వేఱువిషయ మితనికిఁ గావలసినట్లులేదు. ఆపె నీతఁ డెక్కడఁ గాని యిది వఱకే చూచెనోయేమో?

కాళి—అయిన నాపె యిక్కడనేయుండునా?

విలా—ఔను. ఆపెను మీరిదివఱకెక్కడేని చూచినారా?

కాళి—చూచితిని.

విలా—ఎప్పుడు?

కాళి—పురుషుఁడుగా నున్నప్పుడు.

విలా—(ఆత్మ) ఓహో! నాఁడీవిషయ మెల్ల నెట్టులనో తెలిసికొనియే నేఁ డాపెయం దనురక్తుఁడై యిట్లువచ్చెను.

మధు—(ఆత్మ) ఆహా! నేనే ధన్యురాలను.

కాళి—ఆమెను జూడవచ్చునా?

విలా—అవశ్యము చూడవచ్చును (ప్రక్కకుఁ బోయి) మధుర వాణీ! యిటురమ్ము!

మధు—(వచ్చి తలవంచి దూరముగా నిలుచుండును.)

కాళి—(చూచి తనలో) ఆహా! యిప్పటికిఁ గదా నేత్రసాఫల్యము గల్గినది. పూవునకుఁ దావివలె నీమె శారీర సౌష్ఠవమునకుఁ దగిన శరీర సౌందర్యమొసంగి బ్రహ్మ తన సామర్థ్యమును బ్రదర్శింపఁగల్గెను. (ప్ర) ఈమె లక్షణములు చూచినచో సత్కులప్రసూత యగు మహా పతివ్రతవలె నున్నది. ఈమె నీకెట్లు చెలియాయెను?

మధు—(ఆత్మ) ఆర్యపుత్రునికి నాయందు సంశయము గల్గినట్లు వ్యక్తమైనది.

విలా—మహానుభావా! యీమె క్షత్త్రియపుత్రిక. కొలఁది దినముల క్రిందటనే యిక్కడకువచ్చి నాకుఁ బరిచితురాలయ్యెను.

కాళి—(ఆత్మ) నేనూహించినట్లే యీమె నాకుఁ బరిగ్రహణార్హురాలే యైయుండవలెను. కానిమ్ము, విచారించి చూచెదను. (ప్రకాశము) ఈమె యే దేశమునుండి వచ్చినది?

విలా—కాశ్మీర దేశమునుండి.

కాళి—ఇట్టులొంటరిగా వచ్చుటకుఁ గారణము?

విలా—బుధాగ్రణీ! విద్యావతియైన యీమెకు వివాహ ప్రయత్నములు జరుగుచుండఁగా నొకనాఁడు కాశీనగరమునకుఁ బోవుచు మార్గమున గంగానదిలోఁ బడవమునిఁగి దైవయోగముచే నీమె యొక్క తెయే యొక బ్రాహ్మణుని సహాయమున నొడ్డునకుఁజేరి మానరక్షణకొఱకై పురుష వేషమున నీనగరమునకు వచ్చినదఁట.

కాళి—(ఆత్మ) సరియే. నాయూహకుఁ దగినట్లుగనే విషయము లన్నియుఁ ననుకూలపడినవి. ఇప్పుడు నాకత్యంత సంతోషమైనది. నిర్మలమైన సత్కులజాతయై విద్యావతియై యున్న యీ పె పరిగ్రహణమున కర్హవస్తువని స్పష్టపడినది.

మధు—(ఆత్మ) ఈతనికి నామీఁద ననురాగము కలదనుట కనేక నిదర్శనములు గలవు. నన్నుఁ జూచినను, నా పూర్వకథ జ్ఞప్తికి రాకుండుటయు, నన్ను గుర్తుపట్టకుండుటయుఁ జూడఁగా నాకభయ మొసఁగిన మహాకాళి వరప్రభావమని తలంచెదను. దేవీమాయ యెంతటివారికి నభేద్యముకదా! ఈతనితో నెట్లు మాటాడుదును? ఇంకను లజ్జాభయములు బాధించుచున్నవే!

విలా—సఖీ! మధురవాణీ! పూజ్యులు మధురవాణినే కోరివచ్చినారఁట. నీయిష్టార్థము ఫలించును. లెమ్ము.

మధు—(శృంగారలజ్జతో) చాలు, ఊరకుండుము. జితేంద్రియులగు మహనీయులపట్ల నీవిట్లు చెప్పఁదగదు.

కాళిదా—(మధురవాణినిజూచి) ఓకోకిలవాణీ! నిన్నుఁ జూచుటకుఁ బూర్వము నేను జితేంద్రియుఁడనై యుంటిని. కాని నీవే కదా దానిని దొలఁగించితివి.

మధుర—అయ్యో! నేనే యపరాధినైతినే, యింకేమిగతి? (భయమును నటించును)

కాళిదా—ఓభీరురాలా! భయపడెదవేల?

మధుర—మహాభాగా! అపరాధులకు శిక్షయగునని భయముండదా? అందు రాజానుగ్రహపాత్రులరగు తమకే నేనపరాధమొనర్చితిని. కావున శిక్షింతురేమో యని భయమగుచున్నది.

విలాస—(అసూయచే) ఇంకనాకిక్కడఁ బనియేమున్నది? (పోవును)

కాళిదా—నీవొనర్చిన నేరమునకై నాబాహుపాశములచే బంధించి నీకుఁ దగిన శిక్షయొనర్చెదను.

(అని కౌఁగిలింపఁబోవును.)

మధుర—ఆర్యపుత్రా! తమ స్థిరచిత్తమెంతలో మొత్తబడినది.

కాళిదా—ఓ మనోహారిణీ! నేను మొదటనే చెప్పితినిగదా. ఆచిత్తము మొదట స్థిరముగా నేయున్నది. కాని

శా. నీలావణ్యము, నీకళానిపుణతల్ ♦ నీదివ్యచాతుర్య వా
చాలత్వంబును మంజుభాషలును నీ ♦ సంగీతసాహిత్యముల్
నీలోలాలకముల్ ముఖేందురుచులున్ ♦ నీ రేజ నేత్రంబులున్
బాలామద్హృదమానసంబుఁ గఱఁగిం ♦ పన్ జేసె చిత్రంబుగన్.

మధుర—(ఆత్మ) ఇదంతయు పనికిమాలినదా? ఇవతిఁబోయినది? (ప్రకాశము) నాథా! సర్వముందెలిసిన మీరీరీతిఁ జెప్పిన నేనేమని ప్రత్యుత్తర మిచ్చుదానను.

కాళిదా—అనుకూలమగు ప్రత్యుత్తరమును నీవే చెప్పవలెను. కాని నీవివాహము విషయములో నేరీతిగా నాలోచించితివి?

మధుర—అనాథనగు నేను, మహాకాళికి దాసిని గావున నాపెయే యీవిషయమై విచారింపవలెను.

కాళిదా—ఓహో! సరే. ఆపెయాలోచన తెలిసియేయున్నది.

మధుర—ఏమని?

కాళిదా—కాళిదాసి కాళిదాసుని వరింపవలెనని.

(లోపలనుండి) రసికాగ్రణీ! తాము సత్వరము దయసేయ వలయునని రాజాజ్ఞయైనట్లుగా నొకసేవకుఁడరుదెంచి చెప్పెను.

కాళిదా—ఏమి సత్వరముగా రావలసినదని రాజు కబురంపెనా? నే నిక్కడ నున్నట్లాతనికెట్లు తెలిసెను? (ఆత్మ) అనూయాప రులై నామీఁద రాజేంద్రునితోఁ గొండెములు చెప్పుచుండు

బాణమయూరాది కవులెవరో నేనిక్కడకు వచ్చుటఁ జూచి, రాజునకెఱింగించియుందురు. కానిమ్ము మధురవాణీ! పోయి వచ్చెదను.

మధుర—మీదాసిని మఱువవలదు. (కాళిదాసుఁడు వెడలిపోవును) ఆహా! యెంతటి యాశాభంగము గల్గెను.

కం. కరగత దివ్యామృతమును
బరమానందమునఁ ద్రాఁగ ♦ వచ్చెడు వేళన్
బరుఁడెవఁడో యెలుకఁ ద్రోసిన
తెఱఁగునఁ బళిసుఖము త్రుటిని ♦ దీఱెధరిత్రిన్.

(తెరపడును)



మహాకవి కాళిదాస

షష్ఠాంకము

1 రంగము

భోజరాజాస్థానము.

భోజ—సకలశాస్త్ర పారంగతుఁడును, తత్త్వజిజ్ఞాసువునైన కాళిదాసుఁడు వేశ్యాలంపటుఁ డయ్యెనన్న నమ్మఁదగిన విషయము కాదు. కాని యాస్థానపండితు లెల్ల రాతని విషయములో విపరీతాభిప్రాయమును వెలిపుచ్చుచున్నారు. నేఁటి సాయంకాలమున నాతఁడు విలాసవతియను వేశ్యయింటికిఁ బోయినట్లుగాఁ గొందఱుచూచి చెప్పిరి. (తనలో) కాని నాఁడు చూచిన తరుణీమణికై యాతఁడా యింటికేగెనని తలంతును. స్త్రీల మానమును కాపాడుట రాజధర్మము గాన వానిని మందలించి వాని బారినుండి యామెను రక్షించెద.

కాళి—(ప్రవేశించును)

భోజ—కాళిదాస కవీంద్రా! నీవెచ్చటికిఁ బోయియుంటివి?

కాళి—నేను పోయినస్థలము నీకుఁ దెలియకయే యాస్థలమునకు నీసేవకుని బంపితివా?

భోజ—అయిన నీవక్కడనున్నమాట నిజమా! నీవట్టి స్థలముల కేగుదువని నేనెన్నఁడును దలంపలేదు. నీవిద్యాజ్ఞాన కౌశలము లీవిధముగాఁ బరిణమించినవా? నీగౌరవమును బోఁగొట్టు

కొనుటయేకాక నిన్ను సన్మానించుచున్నవారి గౌరవమునకుఁ
గూడఁ గళంకము తెచ్చుచున్నావు. ఇదినీకు యోగ్యమా?

కాళి—రాజేంద్రమా !

త్రిపురారియగు పరమశివుఁడే మన్మథుని కారికిఁజిక్కి యర్ధ
పౌరుషమును గోల్పోవ నీక నావంటివారి మాటయేల?
ఈర్ష్యాళువుల మాటలునమ్మి నన్నిట్లు పిలిపించి ప్రతిపక్ష
సమక్షమునఁ బ్రశ్నించి, యవమాన మొనర్పనెంచిన నీవెంత
యవివేక నృపుఁడవు !

భోజ—

మ. అవునా! తోత్తులయిండ్లఁజేరి కులవిద్యా గౌరవఖ్యాతి యె
ల్లవినాశంబొనరించు భ్రష్టుని నినున్ లాలించి పోషించి య
న్నవరత్నాంచిత సింహపీఠమిడి సన్మానంబుగావించు నే
నవివేకుండను గాక ప్రాజ్ఞుఁడనె? దుర్వ్యాపార పారంగతా.

ఆవలకుఁబొమ్ము (మంత్రిదిక్కై) బుద్ధిసాగరా! మన రాష్ట్ర
మున దురాచారములు చాల జరుగుచున్నవి. నేఁటినుండియే
మనము ప్రచ్ఛన్న వేషమున సంచరించుచు నవియెల్లఁ గనిపెట్టి
వారల శిక్ష యొనర్పవలెను.

బుద్ధి—చిత్తము.

కాళి—(ముందునకువచ్చి తనలో) ఈతఁడు ధర్మపరుఁడును బరనారీ
సహోదరుఁడు నగుటచే నాకవుల ప్రేరణచే నామీఁద నాగ్ర
హముఁ జెందెను. ఇందు నేను గుణమును గ్రహింపవలసి
నదిగాని యాతనిపైఁ గోపించుట తగదు. కాని యిప్పటికి
వెళ్ళిపోయి సమయోచితముగా నీతని వంచించి నన్ను
దూషించి నందులకుఁ బశ్చాత్తాపపడునట్లును నికొండెములు
చెప్పు కవులకుఁ బరాభవమును జేసెదను. (వెడలిపోవును)

భోజ—బుద్ధిసాగరా! ఒకదినమునఁ గాళిదాసకవియు నేను నొకవిష యము పరీక్షింపఁదలఁచి వేషాంతరముల నావిలాసవతి యింటి కేగితిమి. ఆమె యింటికి నవలావణ్యసంపన్నురాలును మహా చతురమతియునగు నొకబాల యప్పుడే వచ్చినది. ఆమె యందు వీరపతివ్రతాలక్షణములు పొడకట్టినవి. ఈతనిదృష్టియు మనస్సును మాత్ర మామెయందే నిలిచినట్లు నాఁడే కనిపెట్టితిని. అదియే యీయనర్థమునకు మూలకారణమై యుండవచ్చును.

బుద్ధిసా—రాజేంద్రా! "బలవా నింద్రియగ్రామో విద్వాంసమపికర్షతి" యనుమాట తమకుఁ దెలియనిదికాదు. కాని తామింకను గొంచెము శాంతివహించినఁ జాలబాగుగ నుండెడిది. అతఁడు సంభావనీయ మాహాత్మ్యము గలవాఁడుసుమా!

భోజ—అదియుండనిమ్ము. వర్ణాశ్రమధర్మములను గులస్త్రీల పాతివ్రత్యమునుగా పాడుట రాజులకుఁ గర్తవ్యమైయున్నది. కావునఁ గాళిదాసునకుఁ దెలియకుండ నాపతివ్రతను గొనివచ్చి మన భవనమునందే యామెయానరక్షణమునకుఁ దగిన ప్రత్యేకముగు నేర్పాటులఁగావించి యామెనందు భద్రపఱుపుము. తరువాత సావకాశముగా నామెవిషయమై విచారింతము.

బుద్ధిసా—చిత్తము.

(నిష్క్రమింతురు)

2వ రంగము

రాజవీధి

[భోజరాజు, బుద్ధిసాగరుఁడు, భవభూతి ప్రవేశించుచున్నారు. కాళిదాసుఁడు దూరమున సన్యాసివేషమున మౌనము గొనుచుండును]

బుద్ధిసా—రాజేంద్రా! అదెవఁడో యొకయతి మౌనమును గొనుచున్నాఁడు.

భోజ—ఏమేమీ! యతి మాంసమును గొనుచున్నాఁడా? అన్నన్నా! నారాజ్యమునందే యిట్టిదుర్నయములు నధర్మములు జరుగుచున్నవిగా! (సమీపించి యతినిజూచి)

శ్లో॥ భిక్షో మాంసనిషేవణం కిముచితం ?

(ఓయతీ! నీవు మాంసమును దినవచ్చునా?)

యతి—కింతేన మద్యంవినా

(సారాయిలేని మాంస భక్షణమేమిప్రయోజనము)

భోజ—మద్యంచాపి తవప్రియం ?

(పరిహాసము) (నీకు మద్యముకూడ నిష్టమా ?)

యతి—ప్రియమహో వారాంగనాభిస్సహ

(వేశ్యలతోఁగూడి మద్యపానముఁజేయుటే నాకిష్టము)

భోజ—వారస్త్రీ రతయే కుత స్తవధనం ?

(వారాంగనలతోఁ బొందుచేయుటకు నీకు ధనమెక్కడిది?)

యతి—చౌర్యేణ ద్యూతేనవా

(రాత్రి దొంగతనము పగలు జూదమున సంపాదింతును)

భోజ—చౌర్యద్యూత పరిశ్రమోస్తి భవతాం ?

(నీకు జూదమాడుటయందును దొంగిలించుటయందునుగూడ నేర్పరితనము గలదా?)

యతి—భ్రష్టస్య కావాగతిః ?

(చెడినవారికి వేఱుగతి యేమున్నది!)

భోజ—ఇదేమి! యింతధైర్యముగాఁ జెప్పుచున్నాఁడు. నేనొక దోషము నారోపించి విచారించునప్పటికిఁ దనంతతానే తన దోషపరంపరలఁ జెప్పి భ్రష్టునికింక వేఱుగతి యేమున్న దనుచున్నాఁడు.

భవ—దేవా! తాము శ్లోకరూపమున వేసిన ప్రశ్నల కన్నిటికిని శ్లోకరూపముగనే చక్కఁగఁ బ్రత్యుత్తర మొసఁగుటచే

నీతఁడు సామాన్య సన్యాసియే కాక గొప్పకవివలె గూడఁ దోఁచుచున్నది.

భోజ—అవునవును! నేనును నదియే యోజించుచున్నాను. మా ప్రశ్నోత్తరములతోఁ గూడిన యీ శ్లోకమును దిరిగి చెప్పఁగలవా?

కాళి—అనుజ్ఞయైనచో వినిపించెదను. వినుఁడు.

శ్లో. భిక్షో మాంసనిషేవణం కిముచితం? కిం తేనమద్యం వినా
మద్యంచాపితవప్రియం? ప్రియమహో వారాంగనాభిస్సహా
వారస్త్రీ రతయే కుతస్తవధనమ్? చౌర్యేణద్యూతేనవా
చౌర్యద్యూత పరిగ్రహోస్తి భవతాం? భ్రష్టస్య కావాగతిః.

భోజ—(ఆత్మ) ఆహా! ఈ చాతుర్యము మహానుభావుఁడైన కాళిదాసునకుఁ దప్ప నన్యులకు లేదు. (యతని బరీక్షించి) ఆహా! కాళిదాసుఁడే యితఁడు. (ప్రకాశము) మిత్రమా! కాళిదాసా! నన్ను క్షమింపుము. నీవు మహానుభావుఁడవు. నేను నిన్ను భ్రష్టాయని దూషించుటచే నన్ను దెప్పిపొడుచుట కీరీతి కల్పించితివా? (నమస్కరించి) నేను దొందరపడి తూలనాడి నందుల కన్యధాతలంపక నన్ను మన్నింపుము. నిన్నటి దినమున నిన్నుఁ బొమ్మని దూషించిన నన్ను క్షమించి నా వెంటరమ్ము. (అని తనమెడలోని ముత్యాలహార మొసంగును)

కాళి—రాజా! మహారసిక శిరోమణివగు నీపైఁ గోపమననేమి. నిన్ను విడిచి నేను జీవింతుననుకొంటివా, నీకోపము చల్లారినమీఁద నేనే రావలయునని యుంటిని. నాయీ కపటవేషమును మన్నింపుము. రేపటి దినంబునఁ గొలువు కూటంబునకు వచ్చెదను.

భోజ—మంచిది. (పరివారముతో ముందునకుఁ బోవును)

కాళి—ఇక్కడికి రాజువనిత్యమైనది. ఇంక బాణమయూరాదికవుల పని పట్టవలెను. వీరికి నాపై నసూయ దినదినాభివృద్ధి యగుచున్నట్లున్నది. నృపునితో నాపైఁ గొండెములు చెప్పి నన్నవమాన పఱపవలెనని వీ రాలోచించుచున్నట్లుగా నాకుఁ దెలియవచ్చినది. కొన్ని యనుభవమునకు వచ్చినవి. కాని వారి ప్రయత్నములు నిష్ఫలములయ్యెను. తేనికి నాపై నే విధముగా నైనఁ గోపమును బుట్టింపవలెనని వ్యభిచారదోషమును నాపై నారోపించిరి. కాని దానివల్లను వారికోర్కె నెఱవేఱలేదు. నేను బ్రాహ్మణుఁడనయ్యును మత్స్యమాంసముల భక్షించుచున్నాఁడనని రాజున కెఱింగించి ఋజువు చేసెదమని చెప్పినట్లు నాయాప్తుఁ డొకఁడు నా కెఱింగించెను. అదిగో వారీమార్గముననే వచ్చుచున్నట్లున్నది. కావున వారు చూచుచుండఁగనే యొక మత్స్యమునుగొని తీసికొని పోయెదను. వారేమిచేయుదురో చూచెదను. (అని యొక మత్స్యమునుగొని వారు చూచినమీఁదఁ జంకనిడికొనును.)

[బాణమయూరాది కవులు ప్రవేశింతురు]

మయూ—బాణకవీ! సూర్యప్రకాశము ముందు, నక్షత్రములు గాన్పింప నట్లు, కాళిదాసప్రాబల్యమున మన పాండిత్యము గణనకువచ్చు నవకాశమే కలుగుటలేదు. ఇక్కడనుండి పోవుదమన్న మనలఁ జేపట్టు రాజులెవ్వరును లేరు. ఈ కాళిదాసుఁడను వ్యాధి మనకుఁ దప్పు టెట్లు?

బాణ—ఏమిచేయుదము? ఎట్లయినను రాజునకును గాళిదాసునకును మనోవైకల్యమును బుట్టింపఁ బ్రయత్నించి విఫలమనోరథుల మైతిమి. ఇంక నేదైన నుపాయము వెదకవలయును.

మయూ—నిజము. (ముందునకుఁజూచి) ఓహో! ఆదెసఁ జూడుము. (మెల్లఁగా) కాళిదాసుఁడు మత్స్యమును గొని వచ్చుచున్నాఁడు.

బాణ—(చూచి) మనకు జాల మంచిసమయము చిక్కినది. కాళిదాసుఁడు మత్స్యమాంసముల భక్షించునని మనము రాజునకుఁ గొండెములు చెప్పియుంటిమి గదా. వాని నిప్పుడు ప్రత్యక్షముగఁ జూపుటకు మిగుల ననుకూలముగానున్నది. దీనిచే రాజునకు నిశ్చయముగా వీనిపై ననహ్యము గల్గితీఱును. (ముందునకుఁజూచి) కాళిదాసకవివర్యునకు నమస్కారము.

కాళి—శుభమగుఁగాక! ఇదేమి మీరంద ఱిట్లువచ్చుచున్నారు? (మత్స్యమును జంకలోఁ బెట్టుకొని సేలువ కప్పుకొనును)

బాణ—వాఁడు మిమ్ము సభలోఁ దూలనాడిన మాటలకెంతయు వగచుచు రాజుగారు మిమ్మొకసారి తత్క్షణము గొనితేవలసినదిగా మమ్ముంపినారు. గావున దయచేయఁగోరుచున్నాము.

కాళి—(ఆత్మ) వట్టిది. రాజిప్పుడేకదా పోయెను. నేనూహించినట్లే వీరు నన్ను భోజునిసమీపమునకుఁ దీసికొని వెళ్ళవలెనని ప్రయత్నించుచున్నట్లున్నది. కానిమ్ము నాకును మంచిసమయమే చిక్కినది. (ప్రకాశము) ఏమి రాజుకబురంపెనా? మంచిదట్లైన వచ్చెద. నడువుఁడు.

బాణ—(మయూరునిఁజూచి చెవిలో) మయూరకవీ! మొదట నీవు పోయి మహారాజునకీసంగతి వివరముగాఁ జెప్పుము. నేనిట్లే మత్స్యసహితముగా నీతని గొనివచ్చెదను.

మయూ—అట్లే కానిమ్ము (వెళ్ళును)

బాణ—(ఆత్మ) ఈతడు చంకలోనున్న మత్స్యమును దీసిపాఱవేయుట కవకాశము లేకుండ నితని వెంటనే యుండి భోజుని యొద్దకుఁ గొనిపోయెదను. (అందఱు పోవుదురు)

3 రంగము

[రాజు, బుద్ధిసాగరుఁడు, మయూరకవి, కూర్చుండియుందురు]

భోజ—మయూరకవీ! కాళిదాసుఁడు మత్స్యము గొనిపోవుచుం డఁగా నీవు చూచితివా ?

మయూ—రాజేంద్రా! తమతో నసత్యము లాడుదునా? మేమందఱ మును జూచితిమి. ఆతఁడు వచ్చినచో దమకే ప్రత్యక్షమగును.

[కాళిదాస బాణకవి ప్రభృతులు ప్రవేశింతురు]

భోజ—ఎల్లరకు నమస్కారము.

అందఱు—విజయీభవ!

భోజ—(కాళిదాసునిజూచి) కక్షేకింతవ ?

(నీ చంకలో నున్న దేమి ?)

కాళి—పుస్తకమ్

(పుస్తకము)

భోజ—కిముదకం ?

(కారుచున్న నీ రేమి ?)

కాళి—కావ్యార్థ సారోదకం

(కావ్యసారమనే నీరు)

భోజ—గంధః కిం ?

(వాసనయేమి ?)

కాళి—రఘురామ రావణ మహాసంగ్రామ రంగోద్భవః

(అందులో వివరించిన రామరావణ మహాసంగ్రామమందలి రక్తము మొదలగు వాని వాసన)

భోజ—కింప్చుచః ?

(తోఁకవలె నున్న దేమి ?)

కాళి—నవతాళపత్ర లిఖితం

(క్రొత్త తాటియాకులతో వ్రాసిన పుస్తకము)

భోజ—కింపుస్తకం హే కవే?

(ఓకవీ అదేమి పుస్తకము?)

కాళి—రాజర్షి భూసుర దైవతైశ్చపఠితం రామాయణం పుస్తకం.

(బ్రాహ్మణులును దేవతలును ప్రతిదినము పఠించునట్టి రామాయణ పుస్తకము]

భోజ—ఏది తీయుము. చూతము.

కాళి—(పైనఁగప్పిన సేలువను దీయఁగాఁ జంకలోనుండి రామాయణ పుస్తకము జారిపడును? భోజరాజును మిగిలినవా రందఱు కాళిదాసుని పాదములపైఁ బడుదురు.)

భోజ—పూజనీయుఁడవగు కాళిదాస కవిచంద్రమా! నా యపరాధ మును మన్నింపుము. నీమహిమ నెఱుంగక యీకవులమాటల నమ్మి నిన్నుఁ దిరిగి పరీక్షించి నే నవివేకినైతిని నీవు దైవాంశ సంభూతుఁడవు.

బాణమయూరాదికవులు—మహానుభావుఁడవైన యో కాళిదాసకవి సార్వభౌమా! నీ మహిమ నెఱుంగక మే మొనర్చిన యపరాధములనెల్ల క్షమింపుము.

భోజ—(ఆత్మ) ఈకవుల మాటలునమ్మి నేనవమాన మొందితిని. వీరు పరస్పరా సూయాపరులని స్పష్టమైనది. వీరెల్లరును స్వప్రయోజనముకై నన్నాశ్రయించిరే కాని నా యభ్యుద యమునకును కీర్తికిని వన్నెదెచ్చున ట్లగపడలేదు. నాయనంతరము వీరు కృతజ్ఞతతో నొక చరమ శ్లోకమేని చెప్పెదరని తోఁపదు. కాళిదాసుఁడు మహానుభావుఁడు భవి ష్యద్విషయముల నూహించి చెప్పఁగలఁడు. కావున వీనిచే

నాచరమ శ్లోకమును జెప్పించి మనసార విని యెద. (కాళి దాసుని జూచి) కవిచంద్రమా! నాచరమ శ్లోకమును నీనోటి నుండి వినవలయునని కుతూహలపడుచున్నాను. దాని దయ చేసి వచింపుము

కాళి—(ఆశ్చర్యము) రాజేంద్రా! రాజసేవ మిగులఁ గష్టము నీవు మహాపండితుఁడ వనియు రసికాగ్రణివనియు నీయాస్థానమునఁ జేరితిని. కాని నీవీకవుల కృత్రిమోపదేశమున ననేకవిధములఁ బరీక్షించి యవమానపఱప సాహసించితివి. బ్రాహ్మణుఁడ నైన నేను మత్స్యమాంసముల భక్షింతునని వీరు నీకుఁ జెప్పినది యటుండనిమ్ము నీవామాటలు నమ్ముట న్యాయమా? ఇది తెలిసికొనియే వీరియోగ్యతలు బయటఁ బెట్టుటకు నేఁ డుద్దేశ్యపూర్వకముగా, మత్స్యమును గొనివచ్చిన మాట నిజము. కాని మహాకాళిమహిమచే నేను వచించినట్లుగా నది రామాయణపుస్తక మైనది. కేవల పండితమాత్రుఁడై వీరి కంటె శక్తివంతుఁ డెవఁడేని యున్నచో వానిని వీరలూరక విడుతురా? వానికి నీవలన నెంతపరాభవమైనను, జేయించెడి వారు. నన్ను మీ యొద్దనుండి తప్పింపవలెనని వీరుచేసిన ప్రయత్నముల కెల్ల నీవు సాయమొనర్చితివి. ఇప్పుడు నీవు జీవించియుండఁగనే యమంగళము నెంచి నీపైఁ జరమ శ్లోక మును వచింపవలసినదని నాకాజ్ఞాపించుచున్నావు. మీ యాశ్రితుఁడ నగుటచే, మీయాజ్ఞాప్రకారము నడుచుకొన కున్నచో మీ కాగ్రహము గలుగవచ్చును. కాని మీరు జీవించియుండఁగనే మీపైఁ జరమశ్లోకమును జెప్పునంతటి విశ్వాసహీనుఁడనుకాను. కావున మీసేవనైన మానుకొని పోవుదునుగాని మీకోర్కె మనసులో నైన భావింపను. ఇదే నేవెడలిపోయెదను. (అని పోవును)

భోజ——మిత్రమా! కాళిదాసా! కోపముతో వలదు. పోవలదు. పోవలదు. (ముందుకు వచ్చి చూచి) అయ్యో! వెడలిపోయెనే.

బుద్ధి——రాజేంద్రా! కాళిదాసుడు మహాతపస్వి. సమస్త యంత్ర తంత్ర యోగసిద్ధుల నెఱింగినవాడు. అతడెచ్చటికిఁబోయినను సన్మానము జరుగును. అతని విషయమై మనము తగాఁ బరీక్షింపఁదగదు.

భోజ——నిజము! అతఁడు మహాశక్తియుతుడు. అసూయాపరులగు నీకవుల మాటలువిని నాయమూల్య రత్నమును బోఁగొట్టుకొంటిని. తిరిగి నాకది యెట్లుదొరకును.

బుద్ధి——రాజేంద్రా! అతని మనస్సునకుఁ గొంచెము నొప్పిగల్గినట్లున్నది. అయినను మీయందుఁ బరిపూర్ణ విశ్వాసము గలవాఁడు. కోపము శాంతించినమీఁద నాతని మీసముకుమునకుఁ గొని వచ్చెదను.

భోజ——అటులనే చేయుము. పోవుదము

కంచుకి——రాజేంద్రా! జయము నగుఁగాక. కవిరాక్షసుఁడను మహాసీయుండొకఁడు తమ యాజ్ఞకై వేచియున్నాఁడు.

భోజ——సవినయముగఁ గొనిరమ్ము.

కంచుకి——చిత్తము (అని కవిరాక్షసునితో వచ్చును)

భోజ——పూజ్యులకు నమస్కారము. ఈయాసనమలంకరింపుఁడు.

కవి——విజయీభవ! (కూర్చుండి)

చం. నలువ భవత్ప్రతాపము నొ ♦ నర్చిన మీఁదటఁ దన్నిరస్తమౌ
పలువరమాణువుల్ గొనిన ♦ భంబున వెల్గెడు చండభానునిన్
జలనిధిలోనడంగెడు కృ ♦ శానుని నింద్రుని చేతి వజ్రమున్
సలిపె సుమా విచిత్రముగ ♦ సత్కవి పండితమండిత ప్రభూ.

భోజ—కవీంద్రమా! మీపాండిత్యము, రసికత్వము, మిగుల నాశ్చర్యముగానున్నవి. (బుద్ధిసాగరునిజూచి) మంత్రీ! పూజ్యులగు వీరికిఁ బదివేలసువర్ణముల బహుమతిగానిమ్ము.

బుద్ధి—చిత్తము.

కవి—రాజా! నీపదివేల సువర్ణము లెవరికిగావలెను? నేనిచ్చు సమస్యను బూర్తిచేయువారికి, నే నేపదివేలసువర్ణములు నిచ్చెదను. సకలరాజాస్థానములఁ దిరిగితినిగాని నాసమస్యను, సరిగఁ బూరించువారు లేరైరి. కాని నీవు సరస్వత్యవతారమవనియు, నీయాస్థానమందుండువారు మహాకవులనియు పెద్దలనేకులు చెప్పవింటిని గాన, నీయాస్థానకవు లెవ రేనిపూరింతురేమో చూచెదఁగాక యని యిటవచ్చితి.

భోజ—కవీంద్రమా! సమస్యను దెలుపఁగోరుచున్నాను.

కవి—"కుసుమే కుసుమోత్పత్తిః శ్రూయతే నచదృశ్యతే" దీనిని నాయుద్దేశమునననుసరించి పూర్తిచేయవలెను. ఇది సరిగాఁ బూర్తిసేయువారికిఁ బదివేల సువర్ణములిచ్చి నేను వారికి శరణాగతుఁడనగుదును. లేనిచో వారు నాకు శరణాగతులై తామిదివఱకుఁ బొందిన బిరుదులన్నియు నాకుసమర్పింపవలెను.

బాణ—(ఆత్మ) ఆహా! మహాకఠినప్రతిజ్ఞయే. Gr 9043

భవ—బాణకవీ! యీసమస్య "పుష్పమునందుఁ బుష్పము పుట్టినది ఇదివఱకు వినలేదు కనలే" దను నర్థమును దెలుపుచున్నది. ఇందలి భావమేదియో స్ఫురించుటలేదు. తొందరపడి పూర్తిచేసితిమేని యతని భావముననుసరించియుండనిచో పరిహాసించును. కావున, నాల్గుదినముల వ్యవధి నడుగుదము.

బాణ—ఔను మంచియాలోచన చెప్పితివి. (రాజునుజూచి) రాజేంద్రా! నాల్గుదినములు వ్యవధి యొసంగినచోఁ గవిహృదయమును గ్రహించి దీనిని బూర్తిచేయుదును.

కవి—నాల్గురోజులా! (ఆత్మ) నాల్గుమాసములిచ్చినను బూరింపఁ గలరా! చూతము. నాయుపాసనాబలముచే, సరస్వతిని నిర్బంధించి, వీరికి వాగ్బంధన మొనర్చెదను. (ప్ర) అటులనే కానిండు నేఁటికై దవదినమున నేను ఒరిగివచ్చెదను. నాఁడు నాకుత్తరమును జెప్పవలెను.

భోజ—సరియే. (కవిరాక్షసుఁడు వెడలిపోవుచు) ఆహా! యిట్టి సమయములోఁ గాళిదాసుఁడు లేకపోయెనుగదా. ఆతఁడుండుచో నీకవిరాక్షసుని లక్ష్యముసేయునా? పెద్దలచేఁ బొగడ్తగనిన నాయాస్థానము నేఁటితోఁ బరువుపోఁ గొట్టుకొనవలసివచ్చెనే!

మ. కుకవుల్ గొండ అసూయచే బలుకువాక్యుల్ నమ్మిమన్మిత్రునిన్
సుకవిన్ బండితవర్యు మామక ♦ సభాశోభాయమానాఢ్యు న
త్యకలంకోజ్జ్వలునిన్ బరేంగితుని ♦ మాహాత్మ్యక సంపన్ను నే
నకటా! యెంతటి మందబుద్ధినయి యన్యాయంబుగా వీడితిన్.

ఛీ-ఛీ! కవులారా! మహానుభావుఁడైన కాళిదాసుని దూషితనంములకుఁ దగిన ఫలము వెంటనే కల్గినది. నిజముగా వ్యవధిలోపలఁ గవిహృదయమును గ్రహించి సమస్యను బూర్తిచేసి మామర్యాదను గాపాడుకొనెదరా?

భవ—రాజేంద్రా! మేమెల్లరము కవిమాత్రులము కాని కాళిదాసుఁడు మహాసియుఁడగు వరప్రసాది. పరేంగితముల నెఱిఁగి కవితఁజెప్పుట యాతనికిమాత్రమే సాధ్యము. కాని మేము ప్రయత్నించి చెప్పినఁ గవిరాక్షసుని మెప్పింపఁజాలమేమో యని శంకించుచున్నారము.

భోజ—అయ్యో! మీరలింతటి వారలేకదా! ఇప్పుడేమి సేయుదును!

బుద్ధి—రాజేంద్రా! యీసమస్యను, కవిహృదయమెఱిఁగి పూర్తి చేయువారికి గొప్పబహుమాన మీయఁబడునని చాటించి

నచోఁ గాళిదాసెక్కడనున్నను దానిని వినినతోడనే ఫూర్తి చేసితీఱును. అప్పుడ లేఁదున్న తావు నెఱింగి యతని బ్రార్థించి తీసికొనివత్తము.

భోజ—నిజము. అటులనే చేయుదము, దీనిని బూర్తిచేయువారికిఁ బది కోట్ల సువర్ణములీయఁబడునని చాటిం పఁజేయుము. తరువాతఁ జూతము.

బుద్ధి—చిత్తము. (నిష్క్రమింతురు)

---

4 రంగము

భోజరాజసభ

భోజ—బుద్ధిసాగరా! కాళిదాసుని గుఱికిఁజిక్కిన యాసాధ్వీమణి యెందున్నది?

బుద్ధి—తమ రాజ్ఞయిచ్చినవెంటనే, కాళిదాసునకుఁ దెలియకుండ రాజమార్గ్యమునకుఁ గొనివచ్చి తగుసపర్యలతో నందుంచితిని

భోజ—ఆసాధ్వీమణి యిష్టార్థమెద్దియో యింతవరకును విచారింత మనిన, నాపె యేమనుకొనునోయని యూరకుంటిని. ఆమెను బిలిపింపుము. విచారింతము.

బుద్ధి—చిత్తము. (అనిపోయి మధురవాణితోనచ్చును)

మధు—(వచ్చి దూరముగాఁ దలవంచి నిలుచుండును)

భోజ—ఓ పతివ్రతాశిరోమణీ! నీవీనగరమున కనాథవలెవచ్చిన విషయము మాకుఁదెలిసినది. కాని మిగిలిన విషయము లేమియు మాకుఁ దెలియవు. సంశయములేనిచో, నీయిష్టార్థము నెఱింగించివ దానిని సాధ్యమైనంతవఱకు నెఱవేర్చెద·

మధు—రాజేంద్రా! నాయందు దయగలదేని, నాయొద్దకు, వచ్చిన యీ నా ప్రాణకాంతునకు నాపై దయగలుగునటులఁ జేయ వలెను.

భోజ—మానినీమణీ! నీకాంతుఁ డీనగరమం దున్నవాఁడా?

మధు—తిమ పోషణలోనే యున్నట్లుగా విన్నాను.

భోజ—ఓహో! యాతఁ డెవ్వఁడో తెలుపఁగోరుచున్నాను.

మధు—రాజేంద్రా! కాళికావరప్రసాదియై మీయాస్థాన కవీంద్రుఁడుగా నున్న కవిసార్వభౌముఁడు.

భోజ—ఏమేమీ! కాళిదాసుఁడా?

మధు—నిజము, ఆ మహానుభావుఁడే.

భోజ—బాగున్నదే, (అన్య) ఇది నిజమైయుండునా? (ప్రకాశము) కాంతామణీ! ఆతఁడు నిన్ను వివాహమాడెనా?

మధు—రాజేంద్రా! నిండుసభలో నగ్నిసాక్షికముగ నాజనకుఁడు నన్నాతనికి ధారవోసెను.

భోజ—ఇది మిగుల నాశ్చర్యకరమైన విషయము. నారీశిరోమణీ నీవృత్తాంతమింకను వివరముగాఁ దెలిసికొనఁ గుతూహల పడుచున్నాము.

మధు—రాజేంద్రా! వివరమిప్పుడు దెలుపఁదగదు. రహస్యముగా నుంచి నాప్రార్థన నెఱవేర్తుమని, వాగ్దానమిచ్చినచో సర్వముఁ దెల్పెద.

భోజ—నీకు భయమువలదు. నీయభిమతము నెఱవేర్చెద. సర్వముఁ దెల్పుము.

మధు—నేను దేజోవతీనగరాధిపుఁ డగు విజయవర్మ మహారాజుగారి కుమార్తెరు. నా నిజనామము విద్యాధరి. మంత్రియగు కుముద ప్రియుఁడు తన పుత్త్రుని నేను బరిణయమాడలేదను మాత్సర్య మున నన్ను మోసపుచ్చి పామరుఁడగు గొల్లవాని నొకని మహావిద్వాంసుఁ డని చెప్పి నాకు వరునిగాఁ దెచ్చి పరిణయ మొనర్చెను. ఏకాంతమం దున్నప్పు డీవృత్తాంతమును నేను

గ్రహించి నాయుపాసనా దేవతయగు మహాకాళిని బ్రార్థింప నాపై యాతనినాల్కపై, సన్మృతబీజముల వ్రాసెను. అనంత రమాతని పూర్వవృత్తాంతము విచారింప, నాతఁడు మహావిద్వాంసుఁడనియు, గురుశాపమున గొల్లలలోఁ దిరుగుచుండె ననియు దెలిసికొంటిని, కాని గొల్లవైై పెండ్లియాడినయాపెను, శాపవిమోచనమునఁ దాను బ్రాహ్మణుఁ డగుటచేఁ బత్నిఁగాఁ బరిగ్రహింపఁజాలనని తిరస్కరించి వెడలివచ్చెను.

బుద్ధి—రాజేంద్రా! కాళిదాసుఁడెంతటిజితేంద్రియుఁడో తెలిసినదా?

భోజ—నిజము, నేనే మోసపోయితిని.

మధు—అప్పుడు నేను మావృత్తాంతమును రహస్యముగా నొకకాగితముపై వ్రాసి, నాతండ్రి కందునట్లుగాఁ బెట్టి, యాపరాభవమును సహింపఁజాలక, యొరులెఱుంగకుండ నొంటరిగావచ్చి మానరక్షణకై పురుషవేషమును దాల్చి నాప్రాణవల్లభుని వెదకుచు నిక్కడికి వచ్చితిని. విలాసవతిచే, నాతనివృత్తాంతము నెఱింగి యాతఁడాపె యింటికివచ్చు మార్గమును బన్నితిని.

బుద్ధి—లేకపోయిన, వేశ్యాగృహమున కామహానీయుఁడు పోవుట యన నెట్టిది?

మధు—కాని మహాకాళిమహిమచే నింతవఱకు, నానిజస్థితి యాతనికిఁ దెలియలేదు. తెలిసినచోఁ దిరిగి నన్నుఁ దిరస్కరించి పోవునేమోయని భయపడుచున్నదాన.

భోజ—(ఆశ్చర్యముతో) ఆహా! నిజము. ఇది యుగ్రాహ్యవస్తువైనచో మహానుభావుని మనస్సు చలింపకుండెడిది. కాని యాతని యర్ధశరీరమగుటచేతనే యాతని నారీతి నాకర్షించినది. అయ్యో! తెలియక యాతని నిందించి పాపినైతిని.

ఛీ! ఛీ! నేను నిజమును మొదట విచారింపక యవివేకి
నైతినిగదా! (ఆలోచించి) ఏమో యీకథయంతయు నమ్మ
టెట్లు? స్వకార్యనిర్వహణమునకై స్త్రీలెట్టి యద్భుతచరిత్రలనైనం
గల్పింపఁగలరు.

కంచు—రాజేంద్రా! జయమగుఁగాక! తేజోవతీనగరాధీశు వద్ద
నుండి చారుఁడొక కమ్మను గొనివచ్చినాఁడు.

భోజ—ఓహో! మంచిసమయమున వచ్చెను. (ప్రకాశము) సత్వర
మునఁ గొనిరమ్ము.

చారు—(ప్రవేశించి కమ్మనిచ్చును.)

బుద్ధి—(కమ్మనుజదివి) రాజా! తమకిప్పుడు కలిగిన సంశయము నివా
రణకాఁగలదు. కానఁ దామేయవలోకింపఁ గోరుచున్నాను.
(కమ్మనిచ్చును)

భోజ—(చదివికొని) ఆహా! ఈమె శాస్త్రపారంగతురాలఁట. మన
మిప్పుడు విన్నదానికి, నిందువ్రాయఁబడిన దానికిని వ్యత్యాస
మావంతయును లేదు. మఱియు (ఉత్తరమును బరికించి తల
పంకించి) బుద్ధిసాగరా! కుత్సితుఁడైన మంత్రియు వానికుమా
రుఁడు నేమైరో వింటివా? తమ దుర్మార్గమును రాజెఱింగి
శిక్షించునను తలంపున వారిద్దఱునాఁటిరాత్రియే పరరాజు
కొల్వున కేఁగిరఁట. వీరి వృత్తాంతము నంతయు నెఱింగి యిట్టి
విశ్వాసఘాతుకులెవ్వరికైన నిట్టులనే మోసగించెదరని వారల
నిద్దఱను గారాగారమునందుఁ ద్రోయించెనట.

బుద్ధి—బళే! పరులజెఱుపఁ దలంచినవాఁడు తాఁజెడకమానునా!

భోజ—ఆదంపతులను వెదకి తెచ్చినవారికిఁ దన యర్ధరాజ్యము
నిచ్చెదనని విజయవర్మరాజు వ్రాసినాఁడు. మనము వెదకి
తెచ్చి యాయర్ధరాజ్యము నీదంపతులకే యొసంగుదుము.
అయినఁ గాళిదాసుఁడు దొరకవలెనుగదా.

బుద్ధి—అతఁడేకశిలానగరమున కేగినట్లిప్పుడే చారులవలనఁ దెలియ వచ్చినది.

భోజ—మంచిది. ఇంక నాతని నెట్లైనను గొనిరావచ్చును. కాన ముందు విజయవర్మ నృపాలునకు దంపతు లిరువురు సుఖముగా నున్నారని కమ్మవ్రాసిపంపుము. మిగిలిన విషయములు సావకాశముగఁ దెలియఁజేయవచ్చును.

బుద్ధి—చిత్తము (అని చీటివ్రాసిపంపును)

భోజ—

మ. తరుణీరత్నమ! శ్లాఘనీయమగు నీ ♦ ధైర్యంబమోఘంబు నీ
స్థిరచిత్తంబును బుద్ధిసూక్ష్మతయు బా♦తివ్రత్య మాహాత్మ్యముల్
బరికింపఁగ గడు విస్మయంబు శుభముల్♦ప్రాప్తించు నీకింక నీ
వరునిన్ గూర్చెద శాంతచిత్తవగుమా ♦ ప్రాజ్ఞైక విద్యాధరీ.

మఱియు

తే. గీ. కీళ్ళురొకసారి యొరపిడి ♦ రాళ్ళపగిది
ప్రజల చిత్తప్రభావంబు ♦ బయలుపరచు
వహ్ని మలమలకాలిన ♦ పసిడికెందు
కాంతులంతకంతకు హెచ్చు ♦ గల్గునటుల.

నీపడిన కష్టములే నీసుగుణపుంజముల బయలుపరచెను. నీవు నిశ్చింతగా నంతఃపురమునందుండుము.

మధు—చిత్తము. (అని వెళ్లును)

కంచు—రాజేంద్రా! జయమగుఁగాక. విలాసవతియను వేశ్య తమ దర్శనమునకై వచ్చినది.

భోజ—(ఆత్మ) వేశ్యయా! ఏమికారణమై యుండును? (ప్రకాశము) తీసికొనిరమ్ము.

విలా—[ప్రవేశించి తనలో] ఈసమస్యను గాళిదాసునిచేఁ బూర్తి చేయించి తెచ్చితిని. కాని మధురవాణి యీనగరముననే యున్నదని చెప్పిన, నాతఁడింటియుండి నాగుట్టుబయటఁ బెట్టు నను తలంపున నాపె యేకశిలానగరమునకుఁ బోయెనని యబద్ధముచెప్ప గాళిదాసుఁడు నిరాశుఁడై యేకశిలానగర మునకు వెళ్లిపోయెను. కావున నిర్భీతి నీసమస్యను భోజునకు వినిపించి బహుమతి వడయఁగలను. (ముందునకు వచ్చి) దేవా! నమస్కారము.

భోజ—ఏమది ?

విలా—తాము ప్రకటించిన సమస్యను బూర్తిచేసితిని.

భోజ—ఏమీ ? నీవుసమస్యను బూర్తిచేసితివా ? ఏదీ చూతము

విలా—(వ్రాసిన కాగితమునిచ్చి) చిత్తగింపుఁడు.

భోజ—(చదివి) శ్లో. కుసుమే కుసుమోత్పత్తిః

శ్రూయతే నచదృశ్యతే

బాలే! తవ ముఖాంభోజే

చక్షురిందీవర ద్వయం.

ఆహా! యెంత గూఢభావము. బాలా! నీముఖమనియెడి తామరపువ్వునందుఁ గన్నుదోయి యనియెడి కలువపూవుల జత యుత్పన్నమైనది యనిగదా దీనిభావము. ఈపె యెంత విద్యావతియైనను బాణుఁడు భవభూతి మొదలగు వారలు పూర్తిచేయఁజాలని యీసమస్య నింత చమత్కారముగాఁ బూర్తిసేయునా ? ఇదియే కవిభావమై యుండును. కాని యిందు బాలేయని సంబోధించియుంకుటచేఁ బురుషుఁ డెవఁడో దీనిని రచించియున్నటులున్నది, (ఆలోచించి) ఒకవేళఁ గాళి దాసుఁడీపె యింటనుండి దీనిని బూర్తిచేసి పంపెనా? ఏమైనను

గానిమ్ము. సమస్యమాత్రము పూర్తియైనది. ఇది కవిరాజు సునకుఁజూపి యనంతరము కాళిదాసుని వెతకెదను.

కవి—[ప్రవేశించి] రాజేంద్రా! సమస్యపూర్తియైనదా?

భోజ—కవివరా! యిదిగో నూరాజధానిలోని యీవేశ్య పూర్తి చేసినది. (అని కాగితము నిచ్చును)

కవి—(కోపముతో) ఏమేమి! యీవేశ్య యూ పూర్తిచేసినది. ఛీ! నేను నమ్మఁజాలను. దీనికే యింత శక్తిగలదా? (కాగితమునుజూచి చదివి)

శ్లో. కుసుమే కుసుమోత్పత్తిః
 శ్రూయతే నచదృశ్యతే
 బాలే తవ ముఖాంభోజే
 చక్షురిందీ వరద్వయం.

ఇదియే నాభావము. ఈసమస్యను బరేంగితమెఱిఁగి యింత లలితపదకవిత్వమునఁ బూర్తిచేయుశక్తి దేహవిక్రయమొనర్చి జీవించు నీ నీచకులాంగనకుండునా? (ఆత్మ) కాళిదాసుఁడు దీనియింటికి వెళ్ళుటచే రాజుచే నిందింపఁబడి వెళ్ళిపోయిన ట్లుగా వింటిని. (ప్రకాశము) కావున నిది నిక్కముగా మహానుభావుఁడగు కాళిదాసునిదైయుండవలయును. ఇది యన్యృత మాడుచున్నది. కావున దీనిని బరీక్షచేయవలెను.

విలా—సరిసరి. కాళిదాసుడెవఁడు? ఆతనిముఖమే నేనెఱుఁగనే.

కవి—ఓసిదాసి.యసత్యములాడవలదు. నీవేసము నేనెఱుంగుదును. (రాజునుజూచి) రాజేంద్రా! ఆ కాళిదాసుఁడీపెగృహమునసే యుండును. పరీక్షింపుఁడు.

విలా—చూచుకొనవచ్చును. ఊరు విడిపోచియున కాళిదాసుఁడు నాయింట నెట్లుండును?

భోజ—కవీంద్రా! కాళిదాసమహాకవి యేకశిలానగరమున కేగినట్లు వర్తమానమువచ్చినది.

కవి—ఈసమస్యను బూర్తిచేసి యీపెకిచ్చి యేలవెళ్లగూడదు? అదిగాక కాళిదాసకవి యెవడో యెఱుంగనని చెప్పియిప్పుడూరి నుండి వెళ్లిన కాళిదాసుండు నాయింట నెట్లుండునని చెప్పుచున్నది? ముందు దీనిని బరీక్షింపవలెను.

భోజ—ఇప్పుడేమి చేయుదును? (యోజించి) ఒకవిధముగా నిదియు మంచిదే. ఇప్పుడు నేనేకశిలానగరమునకు మారువేసమున వెళ్ళి కాళిదాసునిగాంచి, యాతనిచే నాచరమశ్లోకమును జెప్పించుటకు దగిన సమయము దొరకినది-(మంత్రినిజూచి ప్రకాశముగా) బుద్ధిసాగరా! నీవు తత్క్షణమీవేశ్యయిల్లు పరీక్షచేసి యందుఁ గాళిదాసుండునేమో తెలిసికొనిరమ్ము. అంతవఱకీవేశ్యను మనకట్టడిలో నుండునట్లేర్పాటుచేసి నిజము తెలిసినమీఁద నీపెకుఁ దగినమర్యాద చేయుదము.

బుద్ధిసా—చిత్తము. (వేశ్యతో నిష్క్రమించును)

భోజ—పూజ్యుడా! మనమును బోవుదమురమ్ము.

(నిష్క్రమింతురు)



మహాకవి కాళిదాస



సప్తమాంకము



1 రంగము

(ఏకశిలానగర ప్రాంతము)

[యోగివేషమున భోజరాజు ప్రవేశించును]

యోగి—

మ. జనముల్ గుర్తును బట్టకుండుటకునై సన్యాసిరూపంబునన్
జని యీయేకశిలాపురిం దిరుగఁగా జ్ఞానైకధుర్యుండు న
న్ననుమానించునొ? యేమొ? నీమహిమచే నాకాళిదాసుండు న
న్ననుమానింపక యుండుఁగాత జగదంబా! సర్వవిద్యాంబరో.

ప్రతిదినమును సంధ్యాకాలములయందుఁ గాళిదాసుఁడు కాళికాదేవి దర్శనమునకై వెళ్లుచుండుట నిశ్చయము కదా. ఇదే సంధ్యాసమయమైనది. కావున నీయెడఁ గనబడుచున్న కాళికాలయమున కాతఁడు రావచ్చును. అచ్చటనే యాతనిఁ గలిసికొని మాటాడెదను. (అని ముందునకుఁ బోవును)

కాళి—(ప్రవేశించి తనలో) భోజభూపాలుఁడు నావలనఁ జరమశ్లోకమును జెప్పింపఁబూనుటచే నమంగళమును జెప్పఁగూడదని నేనాతని విడిచి రావలసివచ్చెను. ఇట్టి రసికశిరోమణియగు

ప్రభుని నేనెందును జూడలేదు. చరమశ్లోక విచార మూతఁడు విడువకుంటచేఁ గోపమును నటించి యాతని విడచి యీయేకశిలానగరమునకు వచ్చితిని. ఆతని పాండిత్యము రసికతయును, స్మరించుకొనినచో నాతని దర్శనభాగ్య మెప్పు డబ్బునాయని యాతురపడుచుందును. ప్రాణతుల్యుఁడగు నాతని విడిచినదినములు యుగములుగానున్నవి. కానిమ్ము! తిరిగి ధారానగరమునకుఁబోయి చరమశ్లోకమును జెప్పెదను. ఏమిసేయుదును? (ముందునకుఁజూచి) ఓహో! యెవరో పరి వ్రాజకుఁడరుదెంచుచున్నాఁడు. (ముందునకువచ్చి) పూజ్యు లకు నమస్కారము.

పరివ్రాజకుఁడు—కల్యాణమస్తు!

కాళి—స్వామీ! తా మెవరు? ఎందుండివచ్చుచున్నారు?

పరి—(ఆత్మ) ఆహా! ఈతఁడే మహానీయుఁడగు కాళిదాసుఁడు. ఇప్ప టికిఁగదా యీతనిదర్శనము తిరిగి దొరకినది. (ప్రకాశముగా) అయ్యా!

శా. కాశీక్షేత్రమునున్ గయాపురిఁ బ్రయాగన్ శ్రీహరిద్వారమున్
శ్రీశైలంబును వేంకటాచల మహా శ్రీరంగ ముఖ్యంబులౌ
నాశాక్రాంత సుపుణ్యభూములను గన్నాగ నివ్వాలోకించుచున్
దేశంబందలి ముఖ్యపట్టణముల వీక్షింపఁగా వచ్చితిన్.

ఔత్తరేయ పట్టణరాజములనన్నియుఁ జూచుచు నిన్నటిదినం బున నే ధారాపురంబునువిలోకించి నేఁడీపట్టణరాజముం జేరితిని.

కాళి—యతీంద్రా! చాలసంతోషము. కాని ధారానగరమున భోజభూపాలుఁడు కుశలుఁడై యున్నవాఁడా?

పరి—అయ్యా! యింకెక్కడభోజరాజు! ఆతని ప్రాణాప్తుఁడును, మహానుభావుఁడునగు కాళిదాస కవీంద్రుఁ డాతనివిడిచి

గోపించి నగరమును విడిచిపోయెనఁట. అదిమొదలు చింతా క్రాంతుఁడై యుండగా రాజాస్థానమునకుఁ గవిరాక్షసుఁడను నాతఁడొకఁడువచ్చి సమస్యనొకదాని నియ్యఁగా దానిని బూర్తిసేయఁగలవారాసంస్థానమునందులేమిఁ దనకవమానము గలిగెనని కాళిదాసుని స్మరించుచు మనోవ్యధచే భోజభూపాలుఁడసువుల విడచెను.

కాళి—ఏమేమి! భోజభూపాలుఁడు మృతినొందెనా? హావిధీ! నాయర్థ ప్రాణమేపోయెనే. హా భోజరాజా! మహానుభావా! నావియోగముచేఁ బ్రాణములు వాసితివా? నాపై నీకెంత ప్రేమగలదు. ఛీ! కాళిదాసా! నీవెంత దురదృష్టవంతుఁడవు. నీప్రాణసమానుఁడగు భోజుని దర్శనము నీకు నాఁటితోనే తీఱెనదా? హా! ప్రియమిత్రా! హా రసికశిరోమణీ!

శ్లో. అద్యధారా నిరాధారా నిరాలంబా సరస్వతీ
పండితాఖండితా స్సర్వే భోజరాజే దివంగతే.

(పరివ్రాజక వేషముననున్న భోజరాజు పడిపోవును)

కాళి—(ఆశ్చర్యమున) అయ్యో యిదేమి? ఇతఁడెందువలన మృతుఁడయ్యెను! (చక్కఁగాఁజూచి) హా! విధీ! యీతఁడే మహానుభావుఁడైన భోజరాజు. అయ్యో! రసికశిరోమణీ! కలియుగ కర్ణ! నీప్రాణమిత్రుఁడనగు నావలనఁ జచ్చితివా? నేను జెప్పఁగూడని యమంగళ చరమశ్లోకము నీరీతి మోసముచేసి కృత్రిమవేషమున వచ్చి నాచేతనే చెప్పించి యిట్లు మృతుఁడవైతివా. కాళియనుగ్రహముచే నేనాడినమాటలకింతశక్తి కల్గునన్నచో నేనీశ్లోకమును జెప్పియుండను. అయ్యో! ఇప్పుడేమి

సేయుదును? (ధ్యానించి) తల్లీ! మహా కాళీ! నీయనుగ్రహము నిజముగ నామీఁద నున్నచో, నేనాచరమశ్లోకము నే వ్యత్యస్తము చేసి సుఖకరముగఁ బరిణమించునట్లు చెప్పెదను. అప్పుడు భోజరాజు తిరిగి జీవించునట్లుచేసి నావాక్యమును బాలింపుము.

శ్లో. అద్యధారా సదాధారా సదాలంబా సరస్వతీ
పండితా మండితా స్సర్వే భోజరాజే భువంగతే.

భోజ—నారాయణ! నారాయణ! (అని లేచి కూర్చుండును)

కాళి—(భోజరాజును కౌఁగలించి) ప్రాణమిత్రమా! చివరకు నన్నే మోసగించి నీచరమశ్లోకమును నావలననే చెప్పించి యనర్థమును దెచ్చిపెట్టితివిగదా.

భోజ—మిత్రమా! కాళిదాసా! నన్ను క్షమింపుము. ఆశ్లోకము విననలయుననెడి కుతూహలముకలిగి చివరకు నిను విడనాడవలసివచ్చినది. నీవులేనిదినాకొకక్షణమేనియు సుఖములేదు.

చం. మెలఁకువతోడనున్నపుడు ♦ మేదినిపై నడయాడు నప్పుడున్
నిలచిన వేళలందు సుఖ ♦ నిద్రనుజెందెడి కాలమందు ని
స్తులమగు భాగ్యభోగ్యముల ♦ సౌఖ్యమునాఁడు నదేల సర్వదా
నిలుచుచుగాక నామనము ♦ నీయెడ నోకవిరాజపుంగవా.

నీవు లేని నాయాస్థానము చంద్రుఁడులేని రాత్రివలెనున్నది. నిన్నుఁజూడవలెననెడి కోరికచే నీరీతిఁ గృత్రిమవేషమున వచ్చితిని. నా సర్వాపరాధములను మన్నింపుము. ధారానగరమునకుఁ బోవుదము రమ్ము.

కాళి—భోజరాజా! నిన్నువీడి నేను క్షణమొకయుగముగఁ గడుపుచు నిన్నే స్మరించుచుంటిని. నీవిపయమై యమంగళకర

శ్లోకమును జెప్పఁజాలక నీకంటికిం గనఁబడకుండ నుండ నా
చేతనే తిరిగి యీ శ్లోకమును జెప్పించి మృతుఁడవై తివిగదా?

భోజ—మిత్రమా! మృతుఁడనై నేనెట్లు తిరిగి బ్రతికితిని ?

కాళి—మహాకాళి యనుగ్రహముచేత. అంబికను ధ్యానించి యాచ
రమశ్లోకమునే వ్యత్యాసమొనర్చి

శ్లో. అద్యధారా సదాధారా సదాలంబా సరస్వతీ
పండితా మండితా స్సర్వే భోజరాజే భువంగతే.

అని చెప్పితిని. అప్పుడు నీవు తిరిగి బ్రతికితివి.

భోజ—ఆహా! జీవనమరణములు నీయధీనముంచున్నవిగదా. మహా
నుభావుఁడవు. "త్వమేవాహం నసంశయః" యని మున్ను
నీతో సరస్వతీదేవి చెప్పిన వాక్యములు సత్యములని దృష్టాంత
మునకు వచ్చినవి. నిన్నుదాఁటి నేనవివేకినైతిని. మిత్రమా!

శా. మాకందంబులు లేఁజిగుళ్ళఁ దినుచున్ ♦ మాధుర్యగానంబుతో
లోకానందముఁగూర్చివిస్తుల యశో ♦ లోలత్వముం జెందఁగా
నీకోఁగాని తదన్యవృక్షములపై ♦ నీవున్నఁ దచ్ఛోభితా
స్తోకానందము సత్కవీంద్రపికమా! ♦ చూపట్టునే చెప్పుమా.

కాళి—

ఉ. ఓకవిరాజ రాజ! రసి ♦ కోత్తమ! భోజనృపాలసత్తమా!
లేకితనంబునన్ గుణము ♦ లేక తదన్యుల సద్గుణంబులన్
గాకొనరింపఁజూచు ద్విజ ♦ కాండమునన్ గడునీచమైన ప
ల్గాకులు లేకయున్న సహ ♦ కారముఁ బాయునె! కోకిలంబిలన్,

భోజ—నాకుఁ బ్రాణదానమొసంగిన నీకు నేనొక పారితోషికమర్పిం
పవలెనని కుతూహలపడుచున్నాను గావున నీవు ధారానగర
మునకునచ్చి దానిగ్రహింపవలెను. రమ్ము.

కాళి—అటులనే కావచ్చును.

(పోవుదురు)

తెర పడును.

---

2 రంగము

ధారానగరము — భోజాస్థానము

[భోజ, కాళిదాస, బుద్ధిసాగర కవిరాక్షసులు
కూర్చుండియుందురు]

కవి—రాజా! పూజ్యుఁడగు కాళిదాస కవిచంద్రునకు నా సమస్య
నెఱింగింపుము.

భోజ—అవును. కాళిదాసా! "కుసుమే కుసుమోత్పత్తిః శ్రూయతే
నచదృశ్యతే"

కాళి—"బాలే తవముఖాంభోజే, చక్షురిందీవర ద్వయు" మ్మని
యీసమస్య నిదివఱకే విలాసవతికిఁబూర్తిచేసియిచ్చియుంటి నే.

కవి—రాజేంద్రా! యిప్పుడైనను నీసంశయము నివారణ మైనదా?
యిప్పుడు నేను గాళిదాస కవిచంద్రునికి శరణాగతుడనైతిని.
(అని నమస్కరించి) ఈవేశ్య సభామధ్యమునఁ దానీసమస్య
పూర్తిచేసితినని చెప్పినందులకు దానికిఁదగినశాస్తిచేయవలెను.

భోజ—(బుద్ధిసాగరుని జేరేపించి) మంత్రీ! కాళిదాసకవీంద్రుడు నాచే బారితోషికము స్వీకరించుట కంగీకరించెను. కాన మన శరణుజొచ్చిన మధురవాణి నితనికర్పించుట కిదియే మంచిసమయము. ఆమెనుగొనిరమ్ము. (బుద్ధిసాగరుఁడు వెడలి మధురవాణితోవచ్చును)

భోజ—

చం. రసికశిఖావతంస కవి ♦ రాజనకే యనురూపమంచు నీ
కుసుమ సుగాత్రిని౯ సుగుణ ♦ కోవిదను౯ విదుషీమణిన్ మహా
రసికశిరోమణిన్ మిగుల ♦ శ్రద్ధను బ్రోచియు నీకొసంగు యీ
పసదనమున్ గ్రహింపుమ వి ♦ వాహమున౯ భువనైకపూజితా॥

కాళిదా—(ఆత్మ)

మ. భళిరే! యెంతటి చిత్రసంఘ సమకూ ♦ ర్పన్ జాలితీవౌర! యే
లలనారత్నముపై మనంబెవనికి ♦ న్లగ్నంబుగానౌనొ త
జ్జలజాక్షిన్ బహుమానమీయఁగను వి ♦ శ్వంబుం దెవండేనియున్
వలదంచున్ వచియింపగాఁగలడె భూ ♦ పాలైకచూడామణీ!

రాజేంద్రా! యీపె నాటిరాత్రి మనముచూచినబాలగాదా?

భోజ—అవును, ఈపె వృత్తాంతము వివరముగాఁ దెలియుదుగాని సత్కులజాతయైన యీపె పాండిత్య కౌశలమునుజూచి నీకనురూపమగు వస్తువని తలంచి యంతఃపురంబునఁ గాపాడుచుంటిని. కావున నాయిష్టార్థమును నీవు నెఱవేర్పవలెను.

కాళి—రాజా! నీమాటకు మాఱుచెప్పుదునా?

భోజ—మధురవాణీ! అదిగో నీప్రాణకాంతుఁడు. నమస్కరింపుము.

మధు—(ముందునకువచ్చి పాదముల నమస్కరించును) ఆర్యపుత్రా! మీయర్ధాంగిని బరిగ్రహింపుఁడు.

కాళి——మనోహారిణీ! భోజభూపాలుని చేఁగూడఁ బ్రసాదింపబడుటచే నిదే నిన్నుఁ బరిగ్రహించుచున్నాఁడ లెమ్ము (అని లేవ నెత్తును)

మధు——ప్రాణేశ్వరా! తనుపంతము నామహాకాళి మహిమయు నీ భోజభూపాలుని యనుగ్రహమును జయించుటచే నేను ధన్యురాలను.

కాళి——ప్రాణేశ్వరీ! నీమాట లేమియు నాకర్థమగుట లేదు.

మధు——(తనలో) మహాకాళి వరప్రభావమున నన్నాతఁడు గుర్తింపక పరిగ్రహించెను. ఇఁక మెల్లగ నావృత్తాంతము నెఱుంగఁ జేసెదను. (ప్రకాశముగా) క్షమించి నావృత్తాంతమాలకింపుడు.

సీ. కమనీయమగు మీదు ♦ కపట విప్రాకృతిఁ
గాంచి వరించిన ♦ గరితయెవతె?
సముద్రప్రియుఁడు పన్ను ♦ కుట్ర లెఱుంగక
మీపాండితి యటంచు ♦ మెచ్చెనెవతె?
కలరూపెఱింగి యా ♦ కాళీమహిమ మిమ్ము
విద్యాసనాథుఁ గావించె నెవతె?
విద్యాసనాథులై ♦ వెడలెడు మీచేతఁ
గడుఁగ్రూరత విడువఁ ♦ బడియె నెవతె?

గీ. యట్టి హతభాగ్యురాలు మ ♦ హాభవాని
పరమకృప నేఁటికి మధుర ♦ వాణి యగుచుఁ
ద్వత్పరిష్వంగ సౌఖ్య మో ♦ దమునఁ దేలు
రాజకుమారియౌ విద్యాధ ♦ రీ కుమారి.

కాళి——ఆహా! మోసపోతిని! విద్యాధరీ! మోసముచే నన్నుఁ జేపట్ట నెంచితివా?

మధు——(భయముతో) నాథా! మహాకాళియాజ్ఞయే కాని యిందు మోసమింతయును లేదు.

కాళి—ఛీ! యిట్టి పాపకార్యమును జేయ మహాకాళి నీకనుజ్ఞ యి చ్చునా? నేను నమ్మఁజాలను. (కాళికి నమస్కరించి) తల్లీ! నామహాపరాధమును క్షమింపుము.

మధు—అయ్యో! నాపతి నన్ను విడచునాయేమి! యిప్పుడేమిగతి! ఆ మహాతల్లియే నన్నుఁ గాపాడవలయును. (భర్తదిక్కై) నాథా! యిప్పుడు మీరొనర్చిన మహాపరాధమేమి?

కాళి—పూజింపవలసినదాని గొంగలించు టపరాధముకాదా?

మధు—నిండుసభలో నాడినమాట దప్పుటపరాధముకాదా?

కాళి—మధురవాణీ! నీవాదములతో నాకునిమిత్తము లేదు. మోస మొనర్చువారెప్పుడును బరిత్యాజ్యులేకదా!

భోజ—కాళిదాసా! ఏమంటివి. ఈమె మోసమొనర్చెననియా!

సీ. కపటవేసమున యీ ♦ గరితను బెండ్లాడు
సగణిజూడగను మో ♦ సంబుగాదె?
పెండ్లియాడితివి పో ♦ పేర్మి సంసారంబు
సలుపమిజూడ మో ♦ సంబుగాదె?
పోనిమ్ము! మిత్రవా ♦ గ్దానమ్ము చెల్లింప
నైపమిఁజూడ మో ♦ సంబుగాదె?
అదియు బోనిమ్ము నీ ♦ యర్థాంగికిడిన బా
సయు తప్పుటరయ మో ♦ సంబుగాదె?

గీ. ఇన్ని మోసంపు దోసంబు ♦ లెన్నవీవు
సదమలర్థాంగి స్వల్ప దో ♦ షంబునొండు
గణనసేయుట భావ్యంబు ♦ గాదలంతె!
కవిజనోల్లాస! శ్రీమహా ♦ కాళిదాస.

కాళి—(ఆలోచనతో) ఎట్టివిషమావస్థ తటస్థించినది! ఎట్లొనర్చుట కును నాయంతరాత్మ వెనుకాడుచున్నది. ఇప్పుడు జగజ్జనని యగు మహాకాళియే నాకుఁగర్తవ్యమును దెల్పవలెను. తల్లీ!

శ్లో. బాలామృతాంశునిభఫాలా మనాగరుణచేలా నితంబఫలకే
కోలాహలక్షపిత కాలామరాకుశల కీలాలశోషణరతా
స్థూలాకుచే జలదనీలాకచే కలితలీలాకదంబవిపినే
శూలాయుధ ప్రణతిశీలా విధాతుహృది శైలాధిరాజతనయా.

శ్లో. వందాయతాక్షి పరసంధాయినీ విమలకుందావదాతరదనా
బృందారబృందమణి బృందారవిందమకరందాభిషిక్తచరణా
మందానిలాకలిత మందారదామభిరమందాభిరామ మకుటా
మందాకినీ జవనభిందానవాచమరవిందాననా దిశతు మే.

తల్లీ! నాయపరాధములు మన్నించి కింకర్తవ్యతామూఢుడనై యున్న నాకు నీదివ్యదర్శనమొసంగి కర్తవ్యము బోధపఱచి నన్నుఁ గృతార్థుని జేయుము.

[కాళి ప్రత్యక్షమగును, అందఱు నమస్కరింతురు]

కాళికా—వత్సా! కాళిదాస! నీవు వెనుక గొల్లఁడవుగానున్న సంగతి నీకు జ్ఞాపకమున్నదా!

కాళి—జననీ! లేదు!

కాళికా—మంచిది! వినుము. నాసంకల్పముచేతనే నీవీపెను త్యజించి మఱచిపోయితివి. ఈపె పవిత్రురాలు. మహాపతివ్రత. నీయనుగ్రహమునకు బాత్రురాలు. నాఁడు గొల్లఁడు విద్యాధరిని వరించినాఁడుగాని నేఁడు కాళిదాసుని మధురవాణి వరించినది. అందుచే దోషమెంతమాత్రమును లేదు. కావున నీసుదతీమణిని బత్నిఁగాఁ బరిగ్రహించి చిరకాలము యశోరాజ్యరమను బరిపాలింపుము.

కాళి—తల్లీ! నీయాజ్ఞను శిరసావహించుచున్నాను. నీదివ్యకృపారసంబు నాపైఁజూపినందుల కనేకవందనములు.

కాళికా—కాళిదాసా ! సంతోషము. శాలా విద్యాధరీ ! నీవుమహా పతివ్రతవు. కాళిదాసుఁడు సత్యసంధుఁడు. జితేంద్రియుఁడు. మీకీర్తి లోకవిఖ్యాతమగుటకై నేనీవిచిత్రమెల్ల గావించితిని. కాని నీవు మహావిద్వాంసుల నవమానపఱచుటచే నీకీ కష్టములు సంప్రాప్తమైనవి. కావున నిగర్వచూడామణివై మనుము. నీవుకోరఁదగిన దేమైనఁ గలదా ?

విద్యా—తల్లీ ! క్షమించి నీపరిపూర్ణ కృపాకటాక్షము మాత్రము నాపై నుంచుము.

కాళికా—నీయభీష్టము నెఱవేఱుఁగాక. ఓభోజభూపాలా ! నీవు సరస్వత్యవతారమవు. ఈకాళిదాసుఁడే నేను. ఈమహాకవి సార్వభౌమునిచే నీకీర్తి దిగంతముల వ్యాపించును గాన వీనిని దక్షిణభుజంబుగా నెంచుకొని రాజ్యపరిపాలన మొనర్పుము.

భోజ—(నమస్కరించుచు) జననీ ! ఈమహానీయునిమూలమున నీ దర్శనభాగ్యమబ్బినది. ధన్యాత్ముఁడనైతిని.

సీ. కాళీ ! సుశీలాల ♦ కాళీ మహాకాళి !
పాలిత నరసుర ♦ పాళివగుచు
మాతః తుహినశైల ♦ జాతా! జగత్త్రియ
పూతా ! ప్రవిమల వి ♦ ఖ్యాతవగుచు
శ్యామా! జితాఖిల ♦ కామా! సురక్షిత
కామ! సాహిత్యాభి ♦ రామవగుచు
శాంతా! శివప్రియ ♦ కాంతా! దయాకర
స్వాంతా! దురిత నిచ ♦ యాంతవగుచు

గీ. త్వద్వ్రమల దివ్యదర్శన ♦ భాగ్య మొసఁగి
ధన్యునొనరించితివినన్ను ♦ దయదలిర్చి
పరమకళ్యాణి! నిఖిల ప్ర ♦ పంచమునకు
హాయిగూర్పుము లోక క ♦ ల్యాణివగుచు.

కాళికా — భోజరాజా! నీయభీప్సితము సిద్ధించుఁగాత కాళిదాసా! ఇంక నీయభీష్టమేదేనియున్నఁ గోరుకొనుము.

కాళి — తల్లీ! లోకానుగ్రహమునుగాక నాకింకఁగావలసినదేమి? (తనలో) అయినను నిట్లుకోరెదఁగాక (ప్రకాశము) జననీ!

భరతవాక్యము

తే. గీ. ధర్మమార్గంబుఁదప్పక ♦ ధరణిధవులు
నీర్ష్యయింతయు లేక క ♦ వీంద్రచయము
నఘమొకింతగాక భక్తితో ♦ నఖిలజనులు
క్షితిఁజరింత్రుగావుతఁ జిరం ♦ జీవులగుచు.

కాళికా — మహాకవీ! నీయభీష్టము ఫలించుఁగాక! (అదృశ్యయగును) (తెరపడును)

శ్రీ. శ్రీ. శ్రీ.

ఇది సప్తమాంకము
సంపూర్ణము.



క్లా సు మే ట్సు

ఈ రమ్యాలోకనీయమైన నాటకంలో పెద్ద చదువులు చదివిన కాలేజీ ప్రిన్సిపాల్సు లెక్చరర్సు చేయు వింతచర్యలు, కాలేజీ ట్రస్టీల అధికార దుండగాలు, కాలేజీ ప్యూను ఫిమేలు మెయిడ్ సర్వంట్ల సరససల్లాపాలు, కాలేజీ మేలు ఫిమేలు స్టూడెంట్సుల ప్రేమకలాపాలులోనుగాగల సంస్కరణ తత్వమంతా మధురరూపకంగా చిత్రింపబడినది వెల రు 1—8—0

గ ర్భ వ తి

పుష్పవతియై యింట్లో గూర్చొని తలిదండ్రులు గుదిర్చిన వరుని పెండ్లిచేసికొనక రహస్యముగా దా నొకనిని ప్రేమించి దానివలన గర్భము దాల్చి యతనిని దక్క వేరొక్కని నొల్లనని ప్రతినగొన్న చంద్రలేఖ యను సుందరాంగి కష్టకథ సాంఘికరూపకముగా హాస్యసంభాషణలతో నిర్మింపబడినది. వెల రు 1—8—0

వె న్నె ల

నాగరకతావేశమున మగతనము నీసడించి ఆలితనము విడచి విచ్చల విడిగా తిరిగి మచ్చల దెచ్చుకొను నారీలోకమునకు నీతిదీప్తిని వెదజల్లు వెన్నెల! ముసలితనమున మూడవ పెండ్లాముగ ముక్కుపచ్చలారని ముగుదలను పెండ్లాడి, పిశాచావేశమున అరట్లుపెట్ట వారు కట్టు త్రాళ్ళు తెంచుకొని కళ్ళయెదుటనే గుట్టుమట్టుగ వ్యభిచరింప రట్టుజేసిన మొట్ట మొదటికే మోసమువచ్చునని బెట్టుగా సంసారము నెట్టుకొనుచు లోలోపల క్రమింగి కృశించు వృద్ధరాకాసుల కరచేతిలో స్వర్గమును చూపు వెన్నెల!
వెల రు 1—8—0

శ్రీ ల క్ష్మి అను రా జ హ ం స

విద్యావతులై పెళ్ళిక్కర్లేదని భీష్మించుకొని కామా న్నరికట్టలేక కానిపనులు చేసే కాంతలను మంచిత్రోవకు మళ్ళిస్తుంది తన భార్య రెండవ సావిత్రే అని విశ్వసించి సుఖవిలాస సముద్ర డోలికలలో నూగులాడి పది రోజులు పుట్టింటికిపోతే పరాయిస్త్రీని పంచకుజేర్చి పతివ్రతాలలామయైన పత్ని పాదాలకడకు వస్తే నెట్టివేసి పాపియై నిరుపేదయై భిక్షుకుడై పరితాపాగ్నిలో క్రమ్గిపోయే పురుషాధములకు జీవం పోస్తుంది. వెల రు 1—8—0

ఆంధ్రనాటకములు

	రు	అ
బళ్ళారి ధర్మవరం గోపాలాచార్యులు గారి		
రామదాసు	1	8
బళ్ళారి కె. బాలసరస్వతి, బి. ఏ. బి. ఎల్. గారి		
భక్తతుకారామ్	1	8
గురజాడ అప్పారావు గారి		
కన్యాశుల్కము	2	0
బళ్ళారి పండిత కె. సుబ్రహ్మణ్యం గారి		
కృష్ణలీల	1	8
లవకుశ	1	8
భక్తకుచేల	1	8
మేవాడు శౌర్యాగ్ని (చరిత్రాత్మక నాటకము)	1	8
విభీషణ పట్టాభిషేకము అను (లంకాదహనము)	1	8
ద్రౌపదీ వస్త్రాపహరణము	1	8
మిహిర (పద్మిని)	1	8
సామ్రాజ్యపట్టాభిషేకము	1	8
విషాదవిక్రమ (ఒథెలో అను నాటకమునకు అనువాదం)	1	8
అరటపల్లె హనుమంతరావు గారి		
మహాకవి కాళిదాసు	2	0
ముత్తనేని వెంకట చెన్నకేశవులు గారి		
తులసీదేవి (సతీతులసి)	1	8
చిలకమర్తి లక్ష్మీనరసింహము గారి		
గయోపాఖ్యానము	1	12
ప్రసన్నయాదవము	1	8
పారిజాతాపహరణము	1	8
చతురచంద్రహాసము	1	8
తిలోత్తమ	1	8

	రు	అ
చందాల కేశవదాసుగారి		
కనకతార	1	8
మల్లాది అచ్యుతరామశాస్త్రి గారి		
సక్కుబాయి (అసలు స్టేజి నాటకము)	1	8
శ్రీరాముల సచ్చిదానందశాస్త్రి గారి		
సావిత్రి	1	8
కీ. శే. కాళ్ళకూరి నారాయణరావు గారి		
వరవిక్రయము	1	8
పద్మవ్యూహము	1	8
చిత్రాభ్యుదయము (సారంగధర)	1	8
బలిజేపల్లి లక్ష్మీకాంతం కవిగారి		
సత్యహరిశ్చంద్రీయము	2	0
కవిరాజ కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారి		
బొబ్బిలియుద్ధము	1	8
విష్ణుభట్ల సుబ్రహ్మణ్యం గారి		
సారంగధర	1	8
కాజ రాధాకృష్ణశాస్త్రి గారి		
జన్మభూమి	1	4
అమరజ్యోతి	1	8
మాధవశర్మ	1	8
ఝాన్సీరాణి	1	8
కొప్పరపు సుబ్బారావు గారి		
రోషనార	1	8
యాగ్రవిల్లి సూర్యప్రకాశరావు గారి		
మోడరన్ బి. ఏ.,	1	8
పినిశెట్టి శ్రీరామమూర్తిగారి		
కులంలేనిపిల్ల	1	8
గూడూరి కోటేశ్వరరావు గారి		
కాంతామతి	1	0

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి